RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 274, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 08 - జనవరి - 2026 , వెల రూ.5/-







వెండికీ హాల్‌మార్కింగ్.. యోచనలో కేంద్రం




# హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చాలనే లక్ష్యాలతో హిల్ట్ పాలసీ

## రూ.10 వేల కోట్ల సమీకరణ హిల్ట్ లక్ష్యం

- "ఈ విధానం రూపకల్పనలో వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం కీలకపాత్ర
- పరిశ్రమలు తరలించడానికి యాజమాన్యాలు స్వచ్ఛందంగా ముందుకొచ్చేలా ఉండాలని నిబంధన పెట్టాం
- ప్రోత్సాహకాలు ఇవ్వకపోతే పరిశ్రమల వారు ఎందుకు తరలిస్తారు?
- బాలానగర్, కాటేదాన్, కూకట్‌పల్లి గత 50 ఏళ్లలో ఎలా అయ్యాయో చూస్తున్నాం.



హైదరాబాద్: ఆదాయ వనరుల సమీకరణలో భాగంగా రూ.10 వేల కోట్లు రాబట్టాలని, హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చాలనే లక్ష్యాలతో హిల్ట్ పాలసీని రూపొందించినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. మంగళవారం శాసనసభలో దీనిపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. "ఈ విధానం రూపకల్పనలో వనరుల సమీకరణ మంత్రివర్గ మిగతా..2లో




## రాజధాని రైతులకు రుణమాఫీ: మంత్రి నారాయణ

- రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూమిని త్వరగా అభివృద్ధి చేస్తాం
- మూడేళ్లలో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా ప్రాంగణం పూర్తిచేయాలి
- ఈనెల 6వ తేదీ వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తాం
- రూ.1.50లక్షల వరకు దీన్ని వర్తింపజేస్తాం
- రైతుల కౌలు పెంచేందుకు సీఎం ప్రాథమికంగా అంగీకరించారు

## ఏపీలో టాటా పవర్ భారీ పెట్టుబడి..

రూ. 6,675 కోట్లతో నెల్లూరులో సోలార్ యూనిట్

10 గిగావాట్ల ఇంగాట్, వేఫర్ తయారీ కేంద్రం ఏర్పాటు

సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల మండలి ఆమోదం



ప్రత్యక్షంగా 1,000 మందికి ఉద్యోగ అవకాశాలు

ఇది ఏపీపై విశ్వాసానికి నిదర్శనమన్న మంత్రి నారా లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి తరలివచ్చింది. ప్రముఖ టాటా గ్రూప్‌కు చెందిన టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్, రాష్ట్రంలో భారీ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. నెల్లూరులో రూ. 6,675 కోట్ల పెట్టుబడితో 10 గిగావాట్ల సామర్థ్యం గల ఇంగాట్, మిగతా..2లో




## ఎమ్మెల్సీ కవిత రాజీనామా ఆమోదం

బీఆర్ఎస్‌తో తెగిన బంధం

- కవిత రాజీనామాకు మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి ఆమోదముద్ర
- పార్టీ నుంచి సస్పెన్షన్, వరుస పరిణామాల నేపథ్యంలో నిర్ణయం

## ఖమ్మంలో బీఆర్ఎస్‌కు మరో షాక్..

రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు



- ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ఐదుగురు కార్పొరేటర్లు
- తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి

# ఆర్ అండ్ ఆర్ పనులపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

- పోలవరం పనులపై సీఎం చంద్రబాబు సమీక్ష.. నిర్వాసితులపై పూర్తి ఫోకస్ పెట్టాలని ఆదేశం

మిగిలిన పనులు గడువులోగా పూర్తి చేయాలి

- నిర్వాసితుల పునరావాసంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని సూచన
- మే మొదటి వారంలో మళ్లీ పనులను పరిశీలిస్తానని వెల్లడి




అమరావతి: సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై దృష్టి సారించారు. బుధవారం ఆయన ప్రాజెక్టు సైట్ వద్ద జలవనరుల శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులో మిగిలిన పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులో ఇప్పటికే 87 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పనులపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని ఆదేశించారు. దీనికోసం ప్రత్యేకంగా ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా పోలవరం ఎడమ కాలువ పనులను వేగవంతం చేయాలని సీఎం తెలిపారు. కుడి కాలువ ద్వారా కొల్లేరు ప్రాంతానికి కూడా నీరందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కీలక సూచన చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారధి, నాదెండ్ల మనోహర్, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వచ్చే మే నెల మొదటి వారంలో తాను మళ్లీ పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని స్వయంగా తనిఖీ చేస్తానని చంద్రబాబు వెల్లడించారు.

## క్వార్టర్స్‌లో నెగ్గాం.. సెమీస్, ఫైనల్లోనూ మనదే గెలుపు

- ఎగవేతలు, కూల్చివేతలతో కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది
- పాలిచ్చే గేదెను వదులుకొని.. తన్నే దున్నపోతును గెలిపించారు




ఖమ్మం: ఎగవేతలు, కూల్చివేతలతో కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని.. అందుకే ఆ పార్టీని తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఖమ్మంలో నిర్వహించిన నూతన సర్పంచ్‌ల అభినందన సభలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. క్వార్టర్ ఫైనల్‌లో(సర్పంచ్ ఎన్నికలను ఉద్దేశించి..) మిగతా..2లో

# తప్పుల్లేని కొత్త పాస్ పుస్తకాలే లక్ష్యం

- రైతులకు భరోసా:
- సీఎం చంద్రబాబు ఆదేశాలు
- గ్రామసభల్లో వివరాలు నిర్ధారించిన తర్వాతే పుస్తకాల ముద్రణ
- ట్యాంపరింగ్‌కు తావులేకుండా అత్యున్నత సాంకేతికతతో రూపకల్పన
- జనవరి 2 నుంచి ఇప్పటివరకు 6.07 లక్షల పాస్ పుస్తకాల పంపిణీ
- రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో రైతు భూమికి 'మీ భూమి-మీ హక్కు' గ్యారెంటీ



అమరావతి: రాష్ట్రంలోని రైతుల్లో భూ రికార్డులపై నమ్మకం, భరోసా కల్పించేలా కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియ సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం రెవెన్యూ శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్ది, పారదర్శకంగా భూ యజమానులకు హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మిగతా..2లో




## చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోండి

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనిజువెలా దేశంపై తన ఆధిపత్యాన్ని చూపించాలని పట్టుదలతో ఉన్నారు. వెనిజువెలాలో ఇటీవల ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా దళాలు బంధించి తీసుకువెళ్లాయి. ఆ తర్వాత డెల్సీ రోడ్రిగెజ్ తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. అయితే ట్రంప్ మాత్రం వెనిజువెలాను తానే నియంత్రిస్తున్నానని ప్రకటిస్తు న్నారు. మిగతా..2లో

# ఏపీలో టాటా పవర్ భారీ పెట్టుబడి..

మొదటి పేజీ తరువాయి

వేఫర్ తయారీ కేంద్రాన్ని నెలకొల్పనుంది. దేశంలోనే ఇది అతిపెద్ద ఇంగాట్, వేఫర్ తయారీ కేంద్రం కానుండటం విశేషం. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించింది. ఇఫ్కో కిసాన్ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో ఈ ఫ్యాక్టరీని నిర్మించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 200 ఎకరాల భూమిని కేటాయించింది. తొలిదశలో 120 ఎకరాలు, భవిష్యత్ విస్తరణ కోసం మరో 80 ఎకరాలు ఉపయోగించనున్నారు. సోలార్ సెల్స్, మాడ్యూల్స్, సెమీకండక్టర్ల తయారీలో ఇంగాట్లు, వేఫర్లు అత్యంత కీలకమైనవి. ఈ ప్రాజెక్టు ద్వారా దేశీయంగా వీటి ఉత్పత్తి పెరిగి, దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుంది. ఈ ఫ్యాక్టరీ ద్వారా ప్రత్యక్షంగా సుమారు 1,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఫ్యాక్టరీకి అవసరమైన విద్యుత్‌ను అందించేందుకు 200 మెగావాట్ల గ్రీన్ పవర్ ప్లాంట్‌ను కూడా టీపీఆర్ఈఎల్ ఏర్పాటు చేయనుంది. ఈ భారీ పెట్టుబడిపై రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్‌లో టాటా గ్రూప్ మరో చారిత్రక పెట్టుబడి పెట్టడం గర్వంగా ఉంది. మా ప్రభుత్వ పాలనా స్థిరత్వం, మౌలిక వసతులు, స్వచ్ఛ ఇంధన తయారీకి ఇస్తున్న ప్రాధాన్యతపై ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనం. ఈ ప్రాజెక్టు ద్వారా నాణ్యమైన ఉద్యోగాలు లభిస్తాయి" అని ఆయన అన్నారు. రాష్ట్రంలో సిద్ధంగా ఉన్న పారిశ్రామిక భూములు, బలమైన మౌలిక వసతులు, పోర్టు కనెక్టివిటీ వంటి అంశాలు ఈ పెట్టుబడిని ఆకర్షించడంలో కీలకపాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టుతో నెల్లూరు ప్రాంతం సోలార్ తయారీ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుంది.

# క్వార్టర్స్‌లో నెగ్గాం.. సెమీస్, ఫైనల్లోనూ మనదే గెలుపు

మొదటి పేజీ తరువాయి

క్వార్టర్ ఫైనల్‌లో(సర్పంచ్ ఎన్నికలు ఉద్దేశించి..) మంచి ఫలితాలు వచ్చాయి. సెమీ ఫైనల్ లో మంచి ఫలితాలు వస్తాయి. చివరికి ఫైనల్ లో విజయం మనదే. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. యూరియా బస్తాలు దొరకడం లేదని రైతన్నలు చెబుతున్నారు. పాలిచ్చే గేదెను వదులుకుని.. తన్నే దున్నపోతు ను గెలిపించారని నేను చాలాసార్లు చెప్పా. అయిపోయింది ఏదో అయిపోయింది.. వచ్చేది బీఆర్ఎస్ అని రైతులు నాతో చెప్పారు. రైతులు ఎంత క్లారిటీగా ఉన్నారో అర్థమైంది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో యూరియా కష్టాల్లేవ్. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే లైన్‌లో చెప్పులు కనిపిస్తున్నాయి. షాపుల్లో లేని యూరియా యాప్‌లో ఎలా వస్తుంది?.. కాంగ్రెస్ పాలనలో ఎగవేతలు, కూల్చివేతలు, లక్ష కోట్ల బడ్జెట్ అన్నారు.. ఏమైంది?. కౌలు రైతులకు ఇస్తామన్న డబ్బులు ఇచ్చారా?. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చారా?. రెండేళ్లలో ఏం అభివృద్ధి జరిగింది?.. కూల్చివేతలు, ఎగవేతలే కనిపిస్తున్నాయి. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వం.. ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని కేసీఆర్ పని చేశారు. ఇప్పుడు ఇదే జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. కనీసం రైతులకు యూరియా ఇప్పించలేని పరిస్థితిలో ఉన్నారు. కమీషన్ల కోసమే ఆ ముగ్గురు పని చేసేది. 30 శాతం ట్యాక్స్ నడిపిస్తున్నారు వాళ్లు. ఆరు గ్యారెంటీలు భద్రంగా పెట్టెకొండని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం లో చెప్పారు. ఇప్పుడు రెండేళ్లు అయిన గ్యారెంటీలు అమలు కాలేదు. దీనికి భట్టి ఏమి సమాధానం చెబుతారు?.. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ఓటమికి రంగం సిద్ధమైంది. సర్పంచ్ ఎన్నికల్లో 40 శాతం పదవులు గెలుచుకున్నాం. ఇక్కడే రెండేళ్లలోనే ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత వచ్చిందో తెలుస్తోంది. ఇక్కడ జరగనున్న కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి తప్పదు. ఖమ్మం నుంచి 7 నుంచి 8 స్థానాలు గెలుస్తాం అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోండి

మొదటి పేజీ తరువాయి

ప్రకటిస్తు న్నారు. ఇప్పుడు ఆ దేశానికి చెందిన చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే కొన్ని షరతులు పాటించాలని అమెరికా డిమాండ్ చేస్తోందని ఏబీసీ న్యూస్ నివేదిక వెల్లడించింది. దీని ప్రకారం వెనిజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. అంతేకాదు, చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలి, ముఖ్యంగా హెవీ క్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాలి. మరోవైపు, వెనిజువెలా దేశం చైనాతో చాలా సన్నిహిత సంబంధాలు కలిగి ఉంది. చైనా ఆ దేశం నుంచి అత్యధిక చమురు కొనుగోలు చేస్తుంది. ఇప్పుడు అమెరికా తన షరతులను ఎలా రుద్దుతుందనేది కీలకం. యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఒక ప్రైవేట్ మీటింగ్‌లో ఎంపీలతో మాట్లాడుతూ, వెనిజువెలా చమురు ట్యాంకర్లు పూర్తిగా నిండిపోయాయని, అందుకే వారు తమ డిమాండ్లకు లొంగక తప్పదని చెప్పారు. బ్లూంబర్గ్ రిపోర్ట్ ప్రకారం, డిసెంబర్ చివరి నుంచి వెనిజువెలా చమురు బావులను మూసేస్తోంది. ఎందుకంటే అమెరికా ఆంక్షల వల్ల స్టోరేజ్ స్పేస్ లేకుండా పోయింది. మరిన్ని బావులు మూసేస్తే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మరింత కుదేలవుతుంది, తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగెజ్ అధికారం కూడా ప్రమాదంలో పడుతుంది.

అమెరికా అంచనాల ప్రకారం, వెనిజువెలా రాజధాని కారకాస్‌కు కేవలం కొన్ని వారాల్లోనే ఆర్థికంగా నిర్వీర్యమైపోయే పరిస్థితి వస్తుంది. చమురు విక్రయాలు లేకుండా దేశం తట్టుకోలేదని చెబుతున్నారు. సెనేట్ ఆర్మ్డ్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ రోజర్ విక్ ఏబీసీ న్యూస్‌తో మాట్లాడుతూ, అమెరికా ప్రభుత్వం వెనిజువెలా చమురును తమ నియంత్రణలోకి తీసుకోవాలని భావిస్తోందని, ఆ ట్యాంకర్లు హవానా వంటి చోట్లకు వెళ్లకుండా చూసుకుంటామని అన్నారు. ఓపెన్ మార్కెట్‌లోకి వెళ్లకుండా ఉంటే మరిన్ని ట్యాంకర్లు నింపే అవకాశం లేదని... ఎందుకంటే అన్నీ పూర్తిగా నిండిపోయాయని ఆయన వివరించారు.

అంతేకాకుండా, ట్రంప్ మరో ఆశ్చర్యకరమైన ప్రకటన చేశారు. వెనిజువెలా తాత్కాలిక అధికారులు 30 మిలియన్ నుంచి 50 మిలియన్ బ్యారెల్స్ చమురును అమెరికాకు అప్పగించనున్నారని, దాన్ని మార్కెట్ ధరకు విక్రయించి వచ్చిన డబ్బును తాను నియంత్రిస్తానని చెప్పారు. ఆ నిధులు వెనిజువెలా ప్రజలు మరియు అమెరికా ప్రజల ప్రయోజనాలకు వినియోగిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామాలు వెనిజువెలా భవిష్యత్తును మరింత అనిశ్చితంగా మార్చాయి. అమెరికా ఆధిపత్యం వల్ల ఆ దేశం ఆర్థికంగా ఎలాంటి పరిణామాలు ఎదుర్కొంటుందో చూడాలి. ఇటువంటి ఒత్తిళ్లు ఇతర దేశాలతో సంబంధాలను ఎలా ప్రభావితం చేస్తాయనేది కూడా చర్చనీయాంశం.

# తప్పుల్లేని కొత్త పాస్ పుస్తకాలే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పాస్ పుస్తకాల ముద్రణలో ఎటువంటి పొరపాట్లకు తావుండకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గ్రామసభలు నిర్వహించి, రైతుల నుంచి భూ వివరాలను సరిచూసుకున్న తర్వాతే తుది ముద్రణ చేపట్టాలని సూచించారు. కొత్త పుస్తకాలు ఎవరూ ట్యాంపర్ చేయలేకుండా, నకిలీలు సృష్టించే అవకాశం లేకుండా అత్యంత భద్రతా ప్రమాణాలతో రూపొందించినట్లు అధికారులు తెలిపారు. భూ రికార్డుల్లో ఎలాంటి మార్పులు చేయాలన్నా యజమాని అనుమతి తప్పనిసరి అని సీఎం స్పష్టం చేశారు. భవిష్యత్తులో రెవెన్యూ శాఖ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, రైతులు తమకు కావాల్సిన పాస్ పుస్తకాలను ఆన్‌లైన్‌లోనే పొందేలా టెక్నాలజీని వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి వివరించారు. పాస్ పుస్తకాలపై రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో పాటు 'మీ భూమి-మీ హక్కు', 'జై భారత్ - జై తెలుగుతల్లి' అనే నినాదాలను ముద్రించాలని సూచించారు. ఇది కేవలం పుస్తకం మాత్రమే కాదని, రైతు భూమికి ప్రభుత్వం ఇచ్చే భరోసా అని ఆయన అభివర్ణించారు. ఈ నెల 2వ తేదీన ప్రారంభమైన పంపిణీ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 6.07 లక్షల పాస్ పుస్తకాలను రైతులకు నేరుగా అందజేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎక్కడో కూర్చొని... ఉచిత సలహాలు ఇస్తుంటారు

## జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు

ఇంటర్నెట్‌డెస్క్: పాకిస్థాన్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పశ్చిమ దేశాలు కపటత్వం ప్రదర్శించడంపై విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు . తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయని.. కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. లక్సెంబర్గ్‌లోని భారత కమ్యూనిటీ సభ్యులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సాయం చేయాలనుకునే వారితో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంటుందని జైశంకర్ (రాజీఱంఅష్ట్రఙఅఎఱతీ) పేర్కొన్నారు. అదే.. పాకిస్థాన్‌లా ప్రవర్తిస్తే మాత్రం వాటికి అలాగే సమాధానం చెబుతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలు దేనిని ఏమేరకు ప్రభావితం చేస్తాయో చెప్పడం కష్టమన్నారు. ఆలోచన లేకుండా ఎక్కడో దూరంగా కూర్చొన్నవారు.. ఉచిత సలహాలు ఇస్తున్నారని, అవి కొన్నిసార్లు స్వార్థంగా, నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు తమ స్వార్థం కోసం మాత్రమే పని చేస్తున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ (రాజూవతీఖ్‌ఆశీఅ రాఱఅఎశీశీతీ) సమయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై పలు దేశాలు భారత్‌కు సలహాలు ఇచ్చాయన్నారు. కానీ అవేవీ పట్టించుకోకుండా దేశ భద్రత కోసం భారత్ ముందుకుసాగిందన్నారు.

## రూ.46 వేల కోట్ల బంగారం..

# స్విట్జర్లాండ్‌కు తరలించిన మదురో..!

ఇంటర్నెట్‌డెస్క్: అమెరికా నిర్బంధంలో ఉన్న వెనెజువెలా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురో గురించి కీలక విషయం బయటకు వచ్చింది. ఆయన తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు... పెద్ద మొత్తంలో బంగారాన్ని స్విట్జర్లాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది (మీఃఐబతీశీ రాష్ట్రఅజూజూవఎ +శీశ్రీఎ ఎశీ రాఖఱఓవతీశ్రీఖఅఎ). వాటి విలువ మొత్తం 5.20 బిలియన్ డాలర్లు(భారత కరెన్సీలో దాదాపు రూ.46వేల కోట్లు) ఉంటుందని అంచనా. ఈ మేరకు కస్టమ్స్ డేటా ఆధారంగా ఆంగ్ల మీడియాలో కథనాలు వెల్లడిస్తున్నాయి. వాటి ప్రకారం.. ఆర్థిక సంక్షోభం సమయంలో దాన్ని నిలబెట్టేందుకు ప్రభుత్వం బంగారం విక్రయాలు చేస్తున్న సమయంలోనే.. ఈ తరలింపు జరిగినట్లు స్విట్జర్లాండ్‌కు చెందిన ఓ బ్రాడ్‌కాస్ట్ సంస్థ పేర్కొంది. 2013 నుంచి 2016 వరకు వెనెజువెలా సెంట్రల్ బ్యాంకు నుంచి దాదాపు 113 మెట్రిక్ టన్నుల విలువైన బంగారాన్ని తరలించినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఆ తర్వాత ఈయూ ఆంక్షల నేపథ్యంలో 2017- 2025 వరకు ఆ దేశం నుంచి స్విట్జర్లాండ్‌కు ఎలాంటి బంగారం ఎగుమతులు జరగలేదని కస్టమ్స్ డేటా ద్వారా వెల్లడైంది. మదురో (చీఱషశీశ్రీఖం మీఃఐబతీశీ)ను నిర్బంధించి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి అభియోగాలను అమెరికా ఆయనపై మోపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మదురోతో సహా ఆయన సహచరులకు సంబంధించి దేశంలో ఉన్న వారి ఆస్తులను స్తంభింపజేయాలని స్విట్జర్లాండ్ ఆదేశాలు జారీ చేసింది. అయితే, వాటి మొత్తం విలువ ఎంత ఉంటుందనే సమాచారం లేదు. ఈ ఆస్తులకు, ఆ దేశ సెంట్రల్ బ్యాంక్ నుంచి బదిలీ అయిన బంగారానికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అనే దానిపై కూడా స్పష్టత లేదు. శుద్ధి, సర్టిఫికేషన్ వంటి వాటి కోసం వెనెజువెలా ఈ బంగారాన్ని తరలించి ఉండొచ్చని తెలుస్తోంది. స్టోన్‌ఎక్స్(అమెరికన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ) మార్కెట్ విశ్లేషకురాలు రోనా ఓకానెల్ మాట్లాడుతూ.. మదురో తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు వెనెజువెలా సెంట్రల్ బ్యాంకు నుంచి పెద్దఎత్తున అత్యవసర విక్రయాలు జరిగాయన్నారు. వాటిల్లో ఎక్కువ భాగం స్విట్జర్లాండ్‌కే వెళ్లాయని తెలిపారు. దేశానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలను బంగారం రూపంలో చెల్లింపులు చేసి ఉండవచ్చని.. లేదా ఆసియా, ఇతర దేశాలకు చిన్న బార్‌ల రూపంలో విక్రయాలు జరిపి ఉండవచ్చని పేర్కొన్నారు.

# తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి

పోలవరం: గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. "సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నా. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదు. భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. ఆర్టీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారు?. ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా? ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుంది. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు.సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయి.

వైకాపా వల్లే పోలవరం ఆలస్యం..

గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే డయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం. రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం" అని సీఎం అన్నారు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా

# మార్చాలనే లక్ష్యాలతో హిల్ట్ పాలసీ

హైదరాబాద్: ఆదాయ వనరుల సమీకరణలో భాగంగా రూ.10 వేల కోట్లు రాబట్టాలని, హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చాలనే లక్ష్యాలతో హిల్ట్ పాలసీని రూపొందించినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. మంగళవారం శాసనసభలో దీనిపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. "ఈ విధానం రూపకల్పనలో వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం కీలకపాత్ర పోషించింది. ఇది తెలంగాణకు మంచిదని భావిస్తున్నామని, పరిశ్రమలు తరలించడానికి యాజమాన్యాలు స్వచ్ఛందంగా ముందుకొచ్చేలా ఉండాలని నిబంధన పెట్టాం. అన్నిపార్టీల సభ్యులు దీనిని తప్పనిసరి అనే నిబంధన పెట్టాలని చెపితే పరిశీలిస్తాం. ప్రోత్సాహకాలు ఇవ్వకపోతే పరిశ్రమల వారు ఎందుకు తరలిస్తారు? బాలానగర్, కాటేదాన్, కూకట్‌పల్లి గత 50 ఏళ్లలో ఎలా అయ్యాయో చూస్తున్నాం. కాలుష్యం ఎలా జీవితాలపై ప్రభావం చూపుతుందో తెలిసిందే. అందుకే కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి పంపడం తప్ప మార్గం లేదు.

వ్యతిరేకిస్తున్నారా? మద్దతిస్తున్నారా?

మేం పాతబస్తీలోనే పెరిగాం. నా వ్యవసాయ భూములు నగరం పరిధిలో ఉన్నాయి. ఈ పాలసీని మీరు వ్యతిరేకిస్తున్నారా, మద్దతిస్తున్నారా అనేది చెప్పాలి. మా చిన్న తమ్ముడికి మియాపూర్‌కు నాలుగైదు కిలోమీటర్ల దూరంలో కాలుష్యం లేని తయారీ యూనిట్ ఉంది. నేను ఇటీవల అక్కడికి వెళ్లి కాసేపు ఉన్నా. ఒక బోరు వేస్తే ముదురు ఎరుపు రంగులో నీరు వస్తోంది. సాయంత్రంపూట అక్కడ ఊపిరి పీల్చలేం. పరిశ్రమల తరలింపుపై గత ప్రభుత్వం తెచ్చిన గ్రిడ్ పాలసీ విఫలమైంది. 30% రాయితీ ఇస్తామని చెప్పినా పరిశ్రమలవారు ముందుకు రాలేదు. హిల్ట్ పాలసీలో ఇప్పటివరకు ఒక్క దరఖాస్తుకు కూడా మేం అనుమతి ఇవ్వలేదు. ఇక రూ.లక్షల కోట్ల అవినీతి జరగడానికి ఆస్కారమెక్కడుంది? ఇది పారదర్శక పాలసీ. ఆన్‌లైన్‌లో ఎవరైనా దరఖాస్తు చేయవచ్చు" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు.

330 ఎకరాలకు భారాస అనుమతి ఎలా ఇచ్చింది?

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... "రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంతోపాటు ప్రజల జీవన విధానంలో మార్పు రావాలని, నగరంలో కాలుష్యం ఉండకూడదని హిల్ట్ పాలసీ తెచ్చాం. అవి లీజుకు ఇచ్చిన భూములు కాదు. పరిశ్రమలను తరలించేందుకు ప్రోత్సాహకాలు ఇస్తేనే ముందుకు వస్తారు. నాడు ఒక పరిశ్రమను ఏర్పాటు చేసినప్పుడు 330 ఎకరాలు ఇచ్చారు. దీనికోసం అప్పట్లో ప్రభుత్వం కొంత సేకరించి మరీ ఇచ్చింది. ఇప్పుడు దాని విలువ రూ.వేల కోట్లు ఉంది. ఆ భూములను అమ్ముకోవడానికి భారాస పాలనలో నిరభ్యంతరపత్రం ఏవిధంగా ఇచ్చారు? దానిపై చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నా. ఇప్పటి వరకు అందులో 180 ఎకరాలకు అనుమతిచ్చారు. ఇంకా 150 ఎకరాలు నిషేధిత జాబితాలో ఉంది. అటువంటి పనులు ఈ ప్రభుత్వం చేయదు" అని చెప్పారు.

# రాజధాని రైతులకు రుణమాఫీ: మంత్రి నారాయణ

అమరావతి: రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూమిని త్వరగా అభివృద్ధి చేస్తామని ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా ప్రాంగణం పూర్తిచేయాలని సీఎం చెప్పారన్నారు. తుళ్లూరు మండలం వడ్డమానులో రెండో విడత భూ సమీకరణ ప్రక్రియను ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాజధాని ప్రాంత రైతులకు రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే శ్రావణకుమార్ కోరారన్నారు. ఇప్పుడే సీఎం చంద్రబాబుతో మాట్లాడానని.. దానికి ఆయన అంగీకరించారని చెప్పారు. ఈనెల 6వ తేదీ వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని మంత్రి ప్రకటించారు. రూ.1.50లక్షల వరకు దీన్ని వర్తింపజేస్తామని తెలిపారు. రైతుల కౌలు పెంచేందుకు సీఎం ప్రాథమికంగా అంగీకరించారని మంత్రి చెప్పారు. రాజధాని నిర్మాణానికి అడ్డుపడిన జగన్‌కు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పారని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. ఆయన చేసిన అన్యాయంపై రైతులు నిరసన తెలిపారని చెప్పారు. రాజధానిలో రెండో విడత భూసమీకరణ సందర్భంగా వడ్డమానులో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్థికపరమైన అంశాల్లో కేంద్రాన్ని ఒప్పించి సీఎం చంద్రబాబు నిధులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అన్ని విధాలుగా ఆయన కృషి చేస్తున్నారని చెప్పారు. రాజధాని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం అడ్డుకుందని.. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

# కర్ణాటక సీఎం సరికొత్త రికార్డు

## అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య

బెంగళూరు: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కర్ణాటక చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా కొనసాగిన నేతగా రికార్డు సృష్టించనున్నారు. గతంలో దేవరాజ అరసు (కాంగ్రెస్) ఏడు సంవత్సరాల 239 రోజుల రికార్డును సిద్ధరామయ్య బుధవారంతో అధిగమించనున్నారు. దేవరాజ అరసు ముఖ్యమంత్రిగా విరామం లేకుండా కొనసాగగా, సిద్ధరామయ్య 2013-18 వరకు, 2023 నుంచి ఇప్పటివరకు కొనసాగుతున్నారు. అరసు, సిద్ధరామయ్య తర్వాత నిజలింగప్ప (కాంగ్రెస్) మాత్రమే ఏడేళ్లకు పైగా సీఎంగా పని చేశారు. తాజా రికార్డుతో పాటు ఆర్థిక మంత్రిగా 16 బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన నేతగా కూడా సిద్ధరామయ్య రికార్డు సృష్టించారు. రానున్న మార్చిలోనూ తానే బడ్జెట్ ప్రవేశపెడతానని, 2028 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య ప్రకటించటం గమనార్హం. ముఖ్యమంత్రిగా ఉన్నా ఆర్థికశాఖ కూడా సిద్ధరామయ్య వద్దే ఉంది. సీఎంగా ఆయన రికార్డు నేపథ్యంలో అభిమానులు రాష్ట్రవ్యాప్తంగా నాటుకోడి, రాగిముద్ద, బిర్యానీలు పంచి, సంబరాలు చేసుకున్నారు.

# వీధి కుక్కల కేసు విచారణలో సుప్రీం కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: వీధి కుక్కలు ఎప్పుడు కరుస్తాయనే విషయం ఎవరూ ఊహించలేరని, వాటి మూడ్ ను అర్థం చేసుకోలేరని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ వాహనాలకు అడ్డుపడి ప్రమాదాలకు కారణమవుతున్నాయని గుర్తుచేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీలో వీధి కుక్కలను షెల్టర్ హోంలకు తరలించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలపై దాఖలైన పిటిషన్ ను ధర్మాసనం ఈ రోజు విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. వీధుల్లో తిరిగే కుక్క కరుస్తుందని భావించినపుడు స్థానికులు అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. అధికారులు ఆ శునకాన్ని తీసుకువెళ్లి స్టెరిలైజ్ చేసి వదిలిపెడతారని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. స్టెరిలైజ్ చేశాక మనుషులను కరవకుండా వాటికి కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పడం మర్చిపోయినట్టున్నారని వ్యాఖ్యానించింది. మనుషులను కరవడం మాత్రమే కాదు.. వీధుల్లో కుక్కలు పరిగెత్తడం వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ధర్మాసనం గుర్తు చేసింది. ప్రమాదం జరిగాక చికిత్స తీసుకోవడం కన్నా ముందే జాగ్రత్త పడడం మంచిదని ధర్మాసనం అభిప్రాయపడింది. వీధుల్లో, స్కూళ్లు, విద్యాసంస్థల చుట్టుపక్కల కుక్కలు సంచరించాల్సిన అవసరం ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. వీధుల్లో సంచరించే ప్రతీ కుక్క మనుషులను కరవకపోవచ్చు కానీ రోడ్లపై అవి అడ్డదిడ్డంగా పరుగులు పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం మాత్రం ఉందని ధర్మాసనం పేర్కొంది.

# వెండికీ హాల్‌మార్కింగ్.. యోచనలో కేంద్రం

ఢిల్లీ: బంగారాన్ని మించి వెండి పగ్గాలు లేకుండా పరుగులు పెడుతోంది. ఇలాంటి సమయంలో వినియోగదారులు మోసాల బారినపడకుండా దానికి కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలని కేంద్రం యోచిస్తోంది. ఈ మేరకు భారతీయ ప్రమాణాల మండలి (బీఐఎస్) డైరెక్టర్ జనరల్ సంజయ్ గార్గ్ వెల్లడించారు. ప్రస్తుతం వెండికి బంగారం )లా హాల్‌మార్కింగ్ తప్పనిసరి కాదు. "వెండికి కూడా తప్పనిసరిగా హాల్‌మార్కింగ్ ఉండాలని పరిశ్రమ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. అందుకు తగ్గట్టుగా నిబంధనలు తీసుకురావడానికి ముందు అవసరమైన వనరుల గురించి అంచనా వేస్తున్నాం" అని గార్గ్ వెల్లడించారు. ప్రస్తుతం స్వచ్ఛందంగా జరుగుతోన్న హాల్‌మార్కింగ్ వ్యవస్థలో భాగంగా వెండి వస్తువులపై హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ కనిపిస్తోంది. దానిద్వారా వినియోగదారులు చెల్లించిన నగదుకు తగిన స్వచ్ఛత ఆయా ఆభరణాలు, వస్తువుల్లో ఉందా అనేది నిర్ధరించుకునేందు వీలు కలుగుతోంది. ఈ మార్కింగ్ ఉన్న వెండి వస్తువుల సంఖ్య 2024లో 31 లక్షలుగా ఉండగా.. 2025లో 51 లక్షలకు చేరిందని గార్గ్ తెలిపారు. అయితే, వెండిని కరిగించి, చిన్నపాటి ఆభరణాలు తక్కువ విలువలో చేస్తుంటారని.. వీటికి హాల్‌మార్కింగ్ ధ్రువీకరణ పత్రాలు అందించడం కొంత సవాలేనని బీఐఎస్ అధికారులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. వెండి ఆభరణాలకు హాల్‌మార్కింగ్‌ను 800, 835, 925, 958, 970, 990, 999 స్వచ్ఛతా ప్రమాణాలతో ఇస్తారు.

# మహిళలపై అసభ్య పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా

అమరావతి: సోషల్ మీడియా వేదికగా కుట్రపూరితంగా విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై ఉక్కుపాదం మోపుతామని, అటువంటి వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ప్రభుత్వ నిర్ణయాలపై వచ్చే సద్విమర్శలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తామని, అయితే వాక్ స్వాతంత్ర్యం (ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్) పేరుతో వ్యవస్థీకృతంగా చేసే దుష్ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో 'సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణ' అనే అంశంపై ఏర్పాటైన మంత్రుల బృందం సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "వ్యక్తిత్వ హననానికి పాల్పడటం, మహిళలను కించపరిచేలా అసభ్యకర పోస్టులు పెట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డీప్ ఫేక్ కంటెంట్‌ను అరికట్టాలి. మహిళలపై అవమానకరమైన పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. ప్రజాభిప్రాయాన్ని అడ్డుకోవడం మా ఉద్దేశం కాదు. కానీ, కొందరు విదేశాల్లో ఉంటూ ఇక్కడి సామాజిక సామరస్యానికి భంగం కలిగించేలా పోస్టులు పెడుతున్నారు. వారిని గుర్తించి చర్యలు తీసుకునేందుకు వీలుగా బలమైన చట్టపరమైన వ్యవస్థను (లీగల్ ఫ్రేమ్‌వర్క్) రూపొందించాలి" అని అధికారులను ఆదేశించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి భార్యపై అనుచిత పోస్టులు పెట్టిన వ్యక్తి తమ పార్టీకి చెందిన వాడైనా జైలుకు పంపించామని ఈ సందర్భంగా లోకేశ్ గుర్తుచేశారు. సోషల్ మీడియా నియంత్రణ కోసం ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అమలవుతున్న చట్టాలను అధ్యయనం చేయాలని లోకేశ్ సూచించారు. ఆస్ట్రేలియా, యూరోపియన్ యూనియన్, యూకే వంటి దేశాల్లో స్వతంత్ర నియంత్రణ సంస్థలు పనిచేస్తూ భారీ జరిమానాలు విధిస్తున్నాయని ఆయన ప్రస్తావించారు. గతంలో న్యాయవ్యవస్థను లక్ష్యంగా చేసుకుని కూడా అసభ్య పోస్టులు పెట్టారని, ఇలాంటి ధోరణులకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు సంబంధించి కేసుల నమోదు, చార్జిషీటు దాఖలులో జాప్యం జరుగుతోందని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నెల రోజుల్లోగా చార్జిషీటు దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని, విద్వేషపూరిత పోస్టులు పెట్టే వారి సోషల్ మీడియా ఖాతాలను తక్షణమే సస్పెండ్ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రిటైర్డ్ న్యాయమూర్తులు, న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని పటిష్టమైన చట్టాన్ని రూపొందిస్తామని, రాష్ట్రస్థాయిలో సమన్వయ సెల్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో పాటు హోం, న్యాయ, ఐటీ, సమాచార శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత రాజీనామా ఆమోదం

హైదరాబాద్: నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజీనామాను శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆమోదించారు. ఈ మేరకు మండలి కార్యదర్శి వి. నర్సింహాచార్యులు మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. 2021లో రెండోసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన కవిత, పార్టీ అగ్రనేతలతో విభేదాల నేపథ్యంలో కొంతకాలంగా బీఆర్ఎస్‌కు దూరంగా ఉంటున్నారు. పార్టీలోని కీలక నేతలు హరీశ్‌రావు, సంతోష్‌రావులను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడంతో గత సెప్టెంబరులో బీఆర్ఎస్ ఆమెపై సస్పెన్షన్ వేటు వేసింది. ఆ వెంటనే కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. సోమవారం స్వయంగా మండలికి వచ్చిన ఆమె తన రాజీనామాను ఆమోదించాలని ఛైర్మన్‌ను కోరడంతో ఈ ప్రక్రియ పూర్తయింది. దీంతో బీఆర్ఎస్‌తో ఆమెకు ఉన్న సుదీర్ఘ అనుబంధం అధికారికంగా ముగిసినట్లయింది. రాజకీయ పరిణామాల తర్వాత కవిత తన దృష్టిని తిరిగి 'తెలంగాణ జాగృతి' వైపు మళ్లించారు. సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా మంగళవారం జాగృతి కార్యవర్గంతో ఆమె విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. బడ్జెట్, ఉపాధి, వైద్యం, మహిళా సాధికారత, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం వంటి విభిన్న రంగాలపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కమిటీలను నియమించారు. ఈ అధ్యయన నివేదికలను పరిశీలించేందుకు ఎల్.రూప్‌సింగ్ అధ్యక్షతన ఒక స్టీరింగ్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు ఈనెల 17వ తేదీన తమ నివేదికలను అందజేయాలని, ఆ తర్వాతే భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని కవిత వెల్లడించారు.

# ఖమ్మంలో బీఆర్ఎస్‌కు మరో షాక్..

ఖమ్మం: ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఆ పార్టీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విదితమే. మరో ముగ్గురు కార్పొరేటర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్పొరేటర్లు ధనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇదివరకే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు సీహెచ్ లక్ష్మీ, జి. చంద్రకళ, డి. సరస్వతి, అమృతమ్మ, ఎం.శ్రావణి కూడా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# అగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం

ఢిల్లీ: ఆగ్నేయ బంగాళాఖాతంలో శ్రీలంక సమీపంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడిందని, ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ బుధవారం నాటికి నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. అనంతరం 48 గంటల్లో తమిళనాడు తీరం వైపు కదిలే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఆ తర్వాత ఇది తీవ్ర వాయుగుండంగా బలపడుతుందని తెలిపింది. అయితే దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఉండబోదని వాతావరణ నిపుణులు స్పష్టం చేశారు. తమిళనాడులో మాత్రం విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో పొడి వాతావరణం కొనసాగుతుందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. శనివారం దక్షిణ కోస్తా, రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా, మిగిలిన ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత కొంత తగ్గే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## రష్యా నుంచి భారత్‌కు.. రూ.15 లక్షల కోట్ల

# చమురు దిగుమతి: ఐరోపా సంస్థ

ఇంటర్నెట్‌డెస్క్: ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన దగ్గరి నుంచి డిస్కౌంట్ ధరకు లభిస్తోన్న రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తోన్న సంగతి తెలిసిందే (=బంంఖుఅ రాఅశ్రీ). అప్పటినుంచి 144 బిలియన్ యూరోల (రూ.15 లక్షల కోట్ల విలువైన) క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంది. దిగుమతి చేసుకున్న మొత్తం శిలాజ ఇంధనాల విలువ 162.5 బిలియన్ యూరోలుగా ఉంది. ఈ మేరకు ఐరోపా సంస్థ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్‌ఎయిర్ (జ=జూూ) వెల్లడించింది. అలాగే ఫిబ్రవరి, 2022 (యుద్ధం మొదలైన ఏడాది) నుంచి ప్రపంచ దేశాలకు చమురు అమ్మడం ద్వారా రష్యా ఒక ట్రిలియన్ యూరోల ఆదాయాన్ని పొందిందని అంచనా వేసింది. రష్యా రాయితీ ధరలకు చమురును విక్రయించడం ప్రారంభించడంతో చైనా తర్వాత మన దేశం అతిపెద్ద దిగుమతిదారుగా మారింది. ఫలితంగా మొత్తం మన చమురు దిగుమతుల్లో రష్యా వాటా 1% నుంచి 40 శాతానికి చేరింది. ఇక చైనా 210.3 బిలియన్ యూరోల చమురును కొనుగోలు చేసిందని సీఆర్ఈఏ వెల్లడించింది. గ్యాస్, బొగ్గు దిగుమతులతో కలిపి ఆ మొత్తం 293.7 బిలియన్ యూరోలుగా ఉందని తెలిపింది. ఈ దిగుమతులపై అమెరికా (ఖూూ), దాని మిత్ర దేశాలు గగ్గోలు పెడుతోన్న సంగతి తెలిసిందే. ఈ కొనుగోళ్ల ద్వారా ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు భారత్ ఆర్థికంగా సహకరిస్తుందని మిత్ర దేశాలు ఆరోపించాయి. పుతిన్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఆయిల్ ఉత్పత్తిదారులైన లుకోయిల్, రాస్‌నెఫ్ట్‌పై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. భారత్‌పై నిందలు మోపిన ఐరోపా యూనియన్ దేశాలు.. ఈ నాలుగేళ్లలో రష్యా శిలాజ ఇంధనాల దిగుమతులపై 218.1 బిలియన్ యూరోలు వెచ్చించడం గమనార్హం.

# సమృద్ధిగా అందుబాటులో యూరియా నిల్వలు

## ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అందుబాటులో 10,345 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్**

**- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో యాసంగి సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 10 వేల 345 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు. ఇందులో 83 పిఏసిఎస్ కేంద్రాల్లో 1169.10 మెట్రిక్ టన్నులు, 100 ప్రయివేటు షాపుల్లో 525.70 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. ఇప్పటి వరకు రైతులకు 28 వేల 128 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సీతారామ డీస్ట్రిబ్యూటరీ భూ సేకరణ

# ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సీతారామ డీస్ట్రిబ్యూటరీ కెనాల్ భూ సేకరణ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం అదనపు కలెక్టర్ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులకు భూసేకరణపై, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. సీతారామ ప్యాకేజీ 2 సంబంధించి 12ఎల్-ఆర్ఎం1 మైనర్ కాల్వ ద్వారా కల్లూరు, పెనుబల్లి మండలాల్లో 12 వేల 454 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందుతుందని, దీనికి సంబంధించి అవసరమైన భూముల సేకరణ కోసం పెనుబల్లి మండలంలో ఎస్.డి.ఆర్. ప్రక్రియ ఫిబ్రవరి 3, 2026 నాటికి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా ఎంజాయ్ మెంట్ సర్వే పురోగతి వివరాలను ఆరా తీసిన అదనపు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. సీతారామ ప్రాజెక్టు డీస్ట్రిబ్యూటరీ కాల్వలకు సంబంధించి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేసి 45 రోజులు గడువు ముగిసిన తర్వాత భూముల సేకరణ ప్రక్రియలో భాగంగా గ్రామ సభ నిర్వహించి చట్టం ప్రకారం అవార్డు జారీ, తదుపరి చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, సర్వేయర్లు, సంబంధిత మండల తహసిల్దార్ లు, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 9న జాబ్ మేళా నిర్వహణ

## జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్

**అపోలో ఫార్మసీ, హైదరాబాద్ లో 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి జాబ్ మేళా నిర్వహణ**

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అపోలో ఫార్మసీ, హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 9న శుక్రవారం ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లో పని చేసే విధంగా అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్ట్ గా పని చేయుటకు 19-30 సంవత్సరాల వయస్సు గల డి ఫార్మసీ / బి ఫార్మసీ / ఎం ఫార్మసీ (పి.సి.ఐ.) అర్హత గల యువతీ, యువకులు అర్హులని, ఫార్మసిస్ట్ అసిస్టెంట్, అప్రెంటిస్షిప్ పోస్టులకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ అర్హత ఉండి మెడికల్ స్టార్ లో పనిచేసిన అనుభవం ఉన్న గల 19-30 సంవత్సరాల వయస్సు గల యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం దాదాపు 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

# ఆధ్వర్యంలో నేడే మెగా రక్తదాన శిబిరం



జనవరి 07 అనంతపురం :జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని మెయిన్ బజార్ లో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి ఎదురుగా గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉంటుందని, ఈ రక్తదాన శిబిరంలో 18 సంవత్సరాలు పైబడిన ఆరోగ్యవంతులైన యువతీ, యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మండలంలో ఆరు సంవత్సరాలుగా తమ సేవలు కొనసాగిస్తూ ఏడవ సంవత్సరంలోకి అడుగెడుతున్న సందర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని తాడిపత్రి సేవా బ్లడ్ బ్యాంక్ వారు సేకరిస్తారని తెలియజేశారు. ఈ రక్తాన్ని గర్భిణీ స్త్రీలకు, యాక్సిడెంట్ కేసులకు, అనారోగ్యం వల్ల రక్తం తగ్గిపోయిన వారికి, తల సేమియా బాధితులకు అందిస్తారని తెలిపారు. సేవా బ్లడ్ బ్యాంక్ తాడిపత్రి వారు తల సేమియా బాధితులకు ఫ్రీ ఆఫ్ కాస్ట్ కింద ఉచితంగా రక్తం అందిస్తున్నారని, అలాగే వీ కేర్ హాస్పిటల్ తాడపత్రి వారు ఉచితంగా రక్తాన్ని ఎక్కిస్తున్నారని సేవా బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు తెలిపారు. కావున మండలంలోని తలసేమియా బాధితులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కావున గురువారం నిర్వహించే రక్తదాన శిబిరంలో రక్తదాతలు విరివిగా పాల్గొని రక్త దానం చేయాలని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు...సమాజ అభివృద్ధిలో పత్రికల పాత్ర కీలకం.

## కోరుకొండ మండల విద్యాశాఖ అధికారులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె,,) :తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండల విద్యాశాఖ అధికారులు కుశలవ దొర మరియు సుజాతలకు కోరుకొండ మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ జాకోబ్ రాజు, మంగాదేవి, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ చిన్ని మెసెంజర్ ఏసు తదితరులు పాల్గొన్నారు. విద్యాశాఖ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని ప్రభుత్వ విద్యాలయాలు ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా మండలంలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



# నేటి శుభోదయం క్యాలెండర్ ను ఆవిష్కరించిన వివిధ పార్టీ నాయకులు, అధికారులు

వాస్తవాలను అందించడంలో "నేటి శుభోదయం" పత్రిక ముందంజ .

పలువురు ప్రశంసలు.




ఏన్కూర్, నేటి శుభోదయం::నూతన సంవత్సరం సందర్భంగా నేటి శుభోదయం దినపత్రిక క్యాలెండర్ను వివిధ పార్టీ నాయకులు, ఏన్కూర్ ఎస్సై సంధ్య మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ.... వార్తా ప్రపంచంలో రారాజుగా వెలుగొందు తున్న నేటి శుభోదయం పత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. నేటి శుభోదయం పత్రిక మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకొని వాస్తవ రూపంలో వార్తలను అందిస్తున్న ఏకైక పత్రికగా కొద్ది కాలంలోనే పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుందని పలువురు ప్రశంసించారు. సమాజ భివృద్ధిలో విలేకరుల పాత్ర అమోఘమని, విలేకరుల వృత్తి ఎంతో కష్ట మైనదని, పత్రికలో పనిచేస్తున్న విలేకరి వృత్తి కత్తి మీద సాము లాంటిదని పలువురు నాయకులు వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలను ప్రజా సమస్యలతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న నేటి శుభోదయం పత్రిక మరింత ఎదిగి రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఏన్కూరు మండల లోని పని చేస్తున్న నేటి శుభోదయం విలేఖరి ఎమ్మెస్ గోపాలరావు కు అభినందనలు తెలిపారు. నేటి శుభోదయం పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించటం ఎంతో ఆనందంగా ఉందని పలువురు నాయకులు ఏన్కూర్ ఎస్సై సంధ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు ఎస్సై సంధ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మేడ ధర్మారావు, వీరు నాయక్, తాళ్లూరి నవీన్, సీతారాములు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జనార్ధన్, మొగిలి నాగరాజు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ కొండయ్య, బీసీ హాస్టల్ వార్డెన్ ప్రశాంత్, పోలీస్ సిబ్బంది, నేటి శుభోదయం రిపోటర్ ఎమ్మెస్ గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.







# రాష్ట్రంలో మరోసారి సంచలనం సృష్టించిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు..!!

ఒక్కరోజు 109 మంది లబ్ధిదారులకు రూ. 83, 04,036 - లక్షల రూపాయల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే 'బత్తుల'..

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి ధన్యవాదాలు .. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కోరుకొండ మండలం గాదరాడ శాసనసభ్యుల స్వగృహం వద్ద మంగళవారం అందజేశారు.. రాజానగరం నియోజకవర్గంలోని 109 మంది లబ్ధిదారులకు రూ. 83, 04,036 - లక్షల రూపాయల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు ఒక రోజే అందించి మరోసారి సంచలన సృష్టించారు. ఈరోజు రకంగానే



లబ్ధిదారుల వివరాలు :

కోరుకొండ మండలం.. బొల్లెద్దుపాలెం గ్రామానికి చెందిన పుప్పాల నాగ సాయి శ్రీను సూర్య వరప్రసాద్కి రూ. 22,000 - లు, బుచ్చెంపేట గ్రామానికి చెందిన నక్రవుల మంగకి రూ. 45786 - లు, గాదరాడ గ్రామానికి చెందిన గరగ సతీష్ కి రూ. 31759 - లు, పెముల వెంకటరావుకి రూ. 41084 - లు, కోడి వీర వెంకట్ విజయ్ కి రూ. 17150 - లు, వల్లేపల్లి నూకరాజుకి రూ. 32041- లు, వనుం ప్రేమితా సుభాశ్రీకి రూ. 42000 - లు, శుంకర సత్యవేణికి రూ. 19595 - లు, గండి పోలిసుకి రూ. 32376 - లు, జంబుపట్నం గ్రామానికి చెందిన పెన్నాడ వెంకటేశ్వర రావుకి రూ. 25000- లు, కనుపూరు గ్రామానికి చెందిన మట్ట వెంకట రమణకి రూ. 31843 - లు, కరిణి కుమారికి రూ. 30028 - లు, కోరుకొండ త్రిమూర్తులుకి రూ. 27655 - లు, గొల్లవిల్లి వెంకటలక్ష్మికి రూ. 23920 - లు, బొబ్బర దేవికి రూ. 23920 - లు, కాపవరం గ్రామానికి చెందిన గుగ్గిలం వంశీకి రూ. 60024 - లు, దోసపతి వెంకట లక్ష్మికి రూ. 36484 - లు, కోరుకొండ గ్రామానికి చెందిన వరద రామలక్ష్మికి రూ. 25166 - లు, తాటికొండ అమ్మాజీకి రూ. 20000 - లు, కోటి గ్రామానికి చెందిన తన్నీరు గంగాధర్కి రూ. 26218 - లు, మునగాల గ్రామానికి చెందిన బొర్రా డోలా మహేంద్రకి రూ. 30933 - లు, నరసాపురం గ్రామానికి చెందిన మండల నాగేశ్వర రావుకి రూ. 41084 - లు, మండల ఎంగులయ్యకి రూ. 21084 - లు, రాయపాటి నాగేశ్వర రావుకి రూ. 25166 - లు, గల్లా దుర్గాదేవికి రూ. 35569 - లు, అంచూరి ధర్మరాజుకి రూ. 30787 - లు, అడ్డాల ప్రేక్ష శ్రీకి రూ. 23084 - లు, నిడిగట్ల గ్రామానికి చెందిన నోక్కి వీర గనికి రూ. 31278 - లు, యసల కృష్ణకి రూ. 34584 - లు, శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన అన్నందేవుల మంగకి రూ. 21084 - లు, యల్లపు సత్తిబాబుకి రూ. 25166 - లు, గుర్రాల నాగ దుర్గకి రూ. 23920 - లు, బుద్ధ బ్రహ్మాజీకి రూ. 28441 - లు, బొడ్డేటి వీర విష్ణువుకి రూ. 22000 - ల చెక్కులను అందజేసారు.

- రాజానగరం మండలం :

చక్రద్వారబందం గ్రామానికి చెందిన సోడసాని నాగలక్ష్మికి రూ. 41870 - లు, నిడదవోలు సూరిబాబుకి రూ. 15393 - లు దివాన్ చెరువు గ్రామానికి చెందిన యరక జయ మాధురి శ్రీకి రూ. 27394 - లు ఫరిజల్లిపేట గ్రామానికి చెందిన పూడి సూర్య దీప్తికి రూ. 60000 - లు, బత్తిన మంగకి రూ. 30920 - లు, కలవచర్ల గ్రామానికి చెందిన ఉరితి శ్రీనుకి రూ. 20000 - లు, అడ్డాలకి రూ. 23920 - లు, కానవరం గ్రామానికి చెందిన బొబ్బిలి విష్ణు చక్రంకి రూ. 22060 - లు, రొక్కల మరియమ్మకి రూ. 43460 - లు, కొండగుంటూరు గ్రామానికి చెందిన గిరిజాల పద్మావతికి రూ. 212526 - లు, జగత చంద్రరావుకి రూ. 25166 - లు, పెమ్మనబోయిన రామకృష్ణకి రూ. 31196 - లు, పెంటగట్ల ఉమా దేవికి రూ. 25920 - లు, కొండగుంటూరు పాకలు గ్రామానికి చెందిన సాదే చిన్న నాగూరుకి రూ. 125846- లు, కొత్త తుంగపాడు గ్రామానికి చెందిన వక్కపాటి మంగ గారికి రూ. 25655 - లు, మల్లంపూడి గ్రామానికి చెందిన సంగుల మంగకి రూ. 30028 - లు, పడాల మణికి రూ. 25655 - లు, అనదాసు సత్యవతి కి రూ. 23920 - లు, సంగుల మంగకి రూ. 23920 - లు, నామవరం గ్రామానికి చెందిన మండపల్లి మేరికి రూ. 23920 - లు, సంపత్ నగరం గ్రామానికి చెందిన గంద్రోతుల భవానీకి రూ. 23920 - లు, శ్రీకృష్ణపట్నం గ్రామానికి చెందిన దేశాల సూరిబాబుకి రూ. 108090 - లు, అన్నందేవుల మంగకి రూ. 21084 - లు, తోకాడ గ్రామానికి చెందిన ద్వారంపూడి మోహన్ ఆదిత్య విఘ్నేష్ కి రూ. 25000- లు, పంతం సూర్యనారాయణకి రూ. 14500 - లు, సిద్దాల మంగకి రూ. 23400 - లు, ఇల్లా శాంతికి రూ. 17200 - లు, కొత్తపల్లి సత్యనారాయణమ్మకి రూ. 36084 - లు, తిరుమల తోటలు గ్రామానికి చెందిన యాతం లక్ష్మికి రూ. 23920- లు, వెలుగుబంధ గ్రామానికి చెందిన సోము రమాదేవికి రూ. 64946 - లు, నాతిపం శ్రావణికి రూ. 71000 - లు, పల్లా బేబీకి రూ. 23920 - లు, కూటి సత్తిబాబుకి రూ. 31084 - లు, సుంకర నాగమణికి రూ. 30000 - లు, రఘునాదపురం గ్రామానికి చెందిన గోనబోయిన వీర లక్ష్మికి రూ. 44903 - లు,



**తూర్పుగోనగూడెం గ్రామానికి చెందిన చోల్లంగి లక్ష్మీ దుర్గకి రూ. 15100 -ల చెక్కులను అందజేసారు.**

- సీతానగరం మండలం :

చినకొండేపూడి గ్రామానికి చెందిన గుండుబోగుల యేసుబాబు గారికి రూ. 23992 - లు ఇనుగంటివారిపేట గ్రామానికి చెందిన ప్రతిపతి గోవిందరాజు గారికి రూ. 30786 - లు, షేక్ సనా సిద్ధికాకి రూ. 25000- లు, కాటవరం గ్రామానికి చెందిన మేకల పోసమ్ కి రూ. 30000 - లు, మునికూడలి గ్రామానికి చెందిన అనంతనేని సుష్మా చౌదరికి రూ. 25655 - లు, మల్లిమొగ్గల మనికంఠకి రూ.22524 - లు, నాగంపల్లి గ్రామానికి చెందిన కందికట్ల రత్నరాజుకి రూ. 30787/- లు, పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన మండ వీర్రాజుకి రూ. 22000 -లు, చింతలపూడి గీత శ్రీదేవికి రూ. 17000 -లు, రఘుదేవపురం గ్రామానికి చెందిన కంబాల దుర్గ గారికి రూ. 25400 - లు, ముంగార చంద్రయ్య కి రూ. 30000 - లు, రాపాక గ్రామానికి చెందిన ఎన్ శశిధర్ కి రూ. 26218 - లు, గారపాటి గంగారావుకి రూ. 45300 - లు, చుండ్రు అనంత లక్ష్మికి రూ. 65000 - లు, చుండ్రు రామకృష్ణకి రూ. 25655 - లు, కొడుగుల వరుణ్కి రూ. 23400 - లు, సీతానగరం గ్రామానికి చెందిన పింద్రాల మంగ కి రూ. 37302 - లు, బొల్లం రామారావుకి రూ. 29480 - లు, గుల్లి పసలమ్మకి రూ. 35800- లు, సింగవరం గ్రామానికి చెందిన నాగోతు సాయి గణేష్కి రూ. 20000 - లు, ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన కొమ్మన వీరబాబుకి రూ. 27672 - ల చెక్కులను అందజేశారు... కాగా ఈ విషయం తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా చర్చనీయసామైంది.. సీఎంఆర్ఎఫ్ అంటే నెలకు రెండు నెలలకు ఒకరికి మాత్రమే వచ్చే అవకాశం ఉండేదని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేగా బలరామకృష్ణ సారధ్యంలో రికార్డు స్థాయిలో మంజూరు కావడం హర్షణీయమని, కూటమి శ్రేణులతో పాటు పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## శ్రీరక్ష హాస్పిటల్ క్యాలెండర్ ను
# ఆవిష్కరించిన రామచంద్ర రావు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో స్వదేశీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా స్వదేశీ క్యాలెండర్2026 ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం హైదరాబాద్లో ఘనంగా నిర్వహించబడింది. బిజేపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వదేశీ వెబ్సైట్ను కూడా ఆవిష్కరించారు. ఈ వెబ్సైట్ ద్వారా స్థానిక రైతులు, చేతి వృత్తులవారు, చిన్న వ్యాపారులు తమ స్థానిక ఉత్పత్తులను ఆన్లైన్లో విక్రయించే అవకాశం కల్పించబడిందని నిర్వాహకులు తెలిపారు. "స్థానికంగా కొనుగోలు భారతాన్ని బలపరచు" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జివి), అధ్యక్షులు ఖమ్మం స్వదేశీ, మాట్లాడుతూ "స్వదేశీ అనేది కేవలం నినాదం కాదు, అది ఆర్థిక స్వావలంబనకు మార్గం. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా రైతులు, యువత, చిన్న వ్యాపారుల జీవనోపాధి మెరుగుపడుతుంది. ఇది దేశాన్ని బలపరుస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోతుకూరి నారాయణరావు, కార్యదర్శి ఖమ్మం స్వదేశీ సుభాష్ బీజేపీ ప్రతినిధి రాకేష్ దత్త, విద్యార్థి నాయకులు, హనుమంతరావు, పవన్, విద్యార్థి నాయకులు పాల్గొని స్వదేశీ ఉద్యమ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను వినియోగించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 07 నేటి శుభోదయ :రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ హై స్కూల్ పెర్కిట్ నందు రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం గురించి పిల్లలకు చెప్పడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం రోడ్డు భద్రతపై అవగాహన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తదనంతరం రోడ్డు భద్రత పై క్విజ్ పోటీలో నిర్వహించారు ఈ పోటీలో గెలిచిన విద్యార్థులకు ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాహుల్,సిబ్బంది,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా మారిన ప్రభుత్వ వెల్నెస్ సెంటర్
### డాక్టర్లు లేక జూనియర్ డాక్టర్లతోనే అరకొరా వైద్యం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 07 నేటి శుభోదయ: ప్రభుత్వ ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగులు,జర్నలిస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి జిల్లా కేంద్రంలో వెల్నెస్ సెంటర్ లను ఏర్పాటు చేసి అందులో ఎంబిబిఎస్ వైద్యులను ప్రభుత్వం నియమించి ఓపి వైద్య సేవలను అందించడానికి వెల్నెస్ సెంటర్ కేంద్రం ప్రభుత్వ,రిటైర్డ్,జర్నలిస్టుల కోసం ఈ సెంటర్ ను ఏర్పాటు చేయగా ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వెల్నెస్ సెంటర్లో పూర్తిస్థాయి వైద్యులు లేకపోవడంతో రిటైర్డ్ ఉద్యోగులు,జర్నలిస్టులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాగా పూర్తిస్థాయి డాక్టర్లు లేకపోవడంతో చేసేదేమీ లేక వెల్నెస్ సెంటర్ ఇన్చార్జ్ అధికారిని పీజీ చదివే మెడికల్ విద్యార్థులతో వంతుల వారీగా రోజుకో మెడికల్ పీజీ స్టూడెంట్ ను రప్పించి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు,జర్నలిస్టులకు ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓపి సేవలు అందిస్తున్నారు. వాస్తవానికి ముగ్గురు ఎంబిబిఎస్ వైద్యులు






ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఒక్క ఎంబిబిఎస్ వైద్యుడు కూడా సదరు వెల్నెస్ సెంటర్లో అందుబాటులో లేకపోవడం గమనార్హం. మధ్యాహ్నం నుండి వైద్యం కోసం చూయించుకోవడానికి వచ్చే రోగులకు వెల్నెస్ సెంటర్లో డాక్టర్లు లేకపోవడంతో తిరిగి వెళ్ళిపోతున్నారు. ఇక మధ్యాహ్నం నుంచి కాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. అందులో పని చేసే ఉద్యోగులు సైతం ఫోన్లో కాలక్షేపాలు చేస్తూ విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వెల్నెస్ సెంటర్లో పూర్తిస్థాయిలో విధులు నిర్వహించే డాక్టర్ లని నియమించాలని రిటైర్డ్ ఉద్యోగులు,జర్నలిస్టులు కోరుతున్నారు.

# జర్నలిస్టులకు పూర్తి భరోసా ఇవ్వనున్న హెల్త్ కార్డులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 07 నేటి శుభోదయ :జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం వెల్నెస్ ఆసుపత్రి యజమాన్యులు పూర్తి భరోసా ఇస్తూ హెల్త్ కార్డు లను జారీ చేస్తామనడం చాలా ఆనందంగా ఉందని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్,కార్యదర్శి డాక్టర్ వాగ్మారే సుభాష్ లు అన్నారు. మంగళవారం నగరంలోని వెల్నెస్ ఆస్పత్రి యాజమాన్యం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నూతనంగా ఎన్నికైన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ.... ఆధునిక హంగులతో,అన్ని రకాల నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి వెల్నెస్ ఆస్పత్రి యజమాన్యులు ముందుకు రావడం జర్నలిస్ట్ మిత్రులందరికీ మంచి శుభ పరిణామంగా భావిస్తున్నాము అని అన్నారు. ఈ వెల్నెస్ ఆస్పత్రిలో ఉచిత వైద్య సేవలు అందే విధంగా ఒక ప్రత్యేకమైన హెల్త్ కార్డు రూపంలో ముందుకు రావడం అభినందనీయమని వారన్నారు. వెల్నెస్ ఆస్పత్రి యజమాన్యం ఈ కార్డు ఒక ఆన్లైన్ ప్రక్రియ రూపంలో జర్నలిస్టులకే కాకుండా జర్నలిస్టు తల్లిదండ్రులకు,కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి చికిత్స పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ఉచిత హెల్త్ కార్డు ద్వారా లక్షల ఖర్చు అయ్యే శస్త్ర చికిత్సలతో పాటు వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేందుకు ఈ కార్డు ఎంతో తోడ్పడుతుందన్నారు. జర్నలిస్టు మిత్రులు ఈ కార్డు ద్వారా వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని ఆస్పత్రి యజమాన్యులకు సహాయ సహకారాలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఏ ఒక్క జర్నలిస్టు మిత్రుడు కూడా హెల్త్ కార్డు పట్ల ఆందోళన చెందకుండా



పూర్తి భరోసా కల్పించేందుకు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులతోపాటు కార్యవర్గ సభ్యులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని భరోసా ఇస్తున్నామన్నారు. అనంతరం జర్నలిస్ట్ మిత్రుల కోసం వెల్నెస్ ఆసుపత్రి యజమాన్యులు ఉచిత హెల్త్ కార్డు లను అందజేస్తున్నందుకు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులతో పాటు జర్నలిస్ట్ పక్షాన వెల్నెస్ ఆస్పత్రి డైరెక్టర్లు అసద్ ఖాన్,సుమన్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజ్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజు,ఉపాధ్యక్షులు,జాయింట్ సెక్రటరీలు ఆంజనేయులు,సతీష్ గౌడ్,జెట్టి గోవిందరాజు,సందీప్ దేశ్ముఖ్,నరేందర్ స్వామి,ఈసీ సభ్యులు సితారే కృష్ణ,పొద్దుటూరు ప్రీతం రెడ్డి,సీనియర్ జర్నలిస్టులు పాపా ఖాన్,నయీమ్ కమర్,మహమ్మద్ గౌస్,వెల్నెస్ ఆస్పత్రి మేనేజర్ వినోద్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు --2026
### 18 సంవత్సరాలు లోపు వారు డ్రైవింగ్ చేయరాదు



మంథని, జనవరి-07, నేటిశుభోదయ: జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు జనవరి 2026 లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదాల నివారణకై బుధవారం మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరియు ఎగ్లాస్పూర్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రమాదాల నివారణపై ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థిని విద్యార్థులకు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించడం జరిగింది. 18 సంవత్సరాల లోపు వారు డ్రైవింగ్ చేయవద్దని, రాష్ డ్రైవింగ్ చేయవద్దని హెల్మెట్ ధరించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని సీట్ బెల్ట్ ధరించాలని అవగాహన కల్పించడం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే వీడియోలు తీయకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకు వెళ్తే బ్రతికే అవకాశం ఉంటుంది. తెలంగాణలో ప్రతిరోజు 20 ప్రమాదాలు జరిగి చనిపోతున్నారు. చాలామంది ప్రమాదాల ద్వారా అంగవైకల్యం అలుగుతుందని అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి విద్యార్థుల చేత సమిష్టిగా అందరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిఖిల్ రెడ్డి , పిఇటి రవి , కళాశాల ప్రిన్సిపల్ హెడ్మాస్టర్లు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 60 దుప్పట్లు చిల్డ్రన్ హోమ్ పిల్లలకు పంపిణీ...
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని / పెద్దపల్లి, జనవరి-07, నేటిశుభోదయ:60 దుప్పట్లు చిల్డ్రన్ హోమ్ పిల్లలకు పంపిణీ చేసేందుకు సెర్ఫ్ ఉద్యోగులు అందించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను చాంబర్ లో సెర్ఫ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిసి దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, నూతన సంవత్సర సందర్భంగా జిల్లాలోని చిల్డ్రన్ హోమ్ లో ఉన్న 60 మంది అనాధ పిల్లలకు గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సెల్ఫ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు దుప్పట్లో కొనుగోలు చేసి అందించడం చాలా అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సెల్ఫ్ ఐకెపి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం రమేష్, హరిబాబు, కృష్ణ , సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకి అందుబాటులో యూరియా
### మండల వ్యవసాయ అధికారి అనూష



ముత్తారం:నేటి శుభోదయ-07 :ముత్తారం మండలంలో రైతులకు యాసంగి సాగు అవసరాలకు యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి అనూష ఒక ప్రకటనలో తెలిపారు. ప్యాక్స్,ఆగ్రోస్ రుతు సేవ కేంద్రం,ప్రైవేటు డీలర్ల వద్ద 4000 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని,అవసరమైన రైతులు యాప్ ద్వారా నమోదు చేసుకుని దగ్గరలో ఉన్న కేంద్రాలలో యూరియా తీసుకోవాలని,యూరియా బుక్ చేసుకోలేని రైతులు సంబధిత వ్యవసాయ విస్తరణ అధికారులను లేదా యాప్ అవగాహన ఉన్న రైతుల ద్వారా తెలుసుకుని యూరియా బుక్ చేసుకోవాలని అనూష తెలిపారు.

## నేటిశుభోదయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన
# మాజీ ఎంపీపీ.సీఎల్ శ్రీనివాస్ యాదవ్
### ప్రజా సమస్యలు నిరంతరం ప్రభుత్వానికి తెలియజేస్తున్న నేటిశుభోదయ దినపత్రిక
### ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర అమోఘమైనది
### పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి



జనవరి 7 తలకొండపల్లి:నేటిశుభోదయం: నేటిశుభోదయ దినపత్రిక క్యాలెండర్ను తలకొండపల్లి మాజీ ఎంపీపీ. సీఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం నిజాయితీతో వార్తలును వెలికి తీసి ప్రజల కష్టసుఖాలలో పాల్పంచుకొని ముందుకు పోవాలని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో నేటిశుభోదయ దినపత్రిక వార్తా కథనాలు నిరంతరం ప్రజలకు, ప్రభుత్వానికి వారధిల్లా పనిచేస్తూ తెలియజేస్తుందని మరింత ఉత్సాహంగా పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పత్రిక యజమాన్యానికి, రిపోర్టర్లకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో..నేటిశుభోదయ రిపోర్టర్ విజయ్ కుమార్,జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యుడు రెహమాన్,మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య,బిఆర్ఎస్ నాయకులు వానరసి వెంకటేష్,మోహన్లాల్,రాజు గుప్తా,యాదయ్య,తిరప య్య,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటిశుభోదయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన
## ఆవిష్కరించిన తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్
### ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర అమోఘమైనది
### పత్రికలు ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధి



జనవరి 7 తలకొండపల్లి:నేటిశుభోదయం: నేటిశుభోదయ దినపత్రిక క్యాలెండర్ను తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ఆయన తలకొండపల్లి లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం నిజాయితీతో వార్తలును వెలికి తీసి ప్రజల కష్టసుఖాలలో పాల్పంచుకొని ముందుకు పోవాలని శేఖర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా పత్రికేజమాన్యానికి రిపోర్టర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. రిపోర్టర్ విజయ్ కుమార్,మాజీ సర్పంచ్ లలిత జోతయ్య,వార్డు సభ్యులు ఇటమోని వెంకటేష్,కుమార్,సజ్జు పాషా ,వెంకటచారి, శేఖర్, శ్రీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరం లో మాజీ ఎంపీ నామ పర్యటన
### కూరాకుల , దిరిశాల, గొల్లపూడి కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ



ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం నగరం లో పర్యటించారు. అందులో భాగంగా పలువురి ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ముందుగా నగరంలోని శ్రీనగర్ కాలనీ నందు దిరిశాల వెంకటేశ్వరరావు (డివి) మాతృమూర్తి మంగమ్మ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం సోదరుడు కురాకుల పుల్లయ్య ఇటీవల మరణించగా వి వెంకటాయపాలెం లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దానయ్య, ఆత్మ డైరెక్టర్ బానోత్ కీమా, మాజీ ఉప సర్పంచ్ లు లాల్ సింగ్, శంకర్, నాయకులు కోటేశ్వరరావు, ఆనంద్ రావు, సత్యం, బాబు, కిరణ్, రమేష్, శంకర్, శ్రీకాంత్, శివ, సూరి పాల్గొన్నారు. అక్కడ నుండి గోపాలపురం చేరుకొని ఇటీవల మరణించిన గొల్లపూడి నరసింహారావు నివాసానికి వెళ్లి వారి కుమారుడు రాంప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో వైరా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, మధిర మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, గొడ్డేటి మాధవరావు, పారా నాగేశ్వరరావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, కోలేటి నవీన్, తోడేటి లింగయ్య, కొటారి రాఘవరావు, మహిళా నాయకులు చింతలచెర్వు లక్ష్మీ, చిత్తూరు ఇందుమతి, గొల్లపూడి సతీష్,వేగినాటి ప్రసాద్, భూక్యా అశోక్, మోహన్, నరసింహ, ఉపేందర్, వెంకట్, యువజన నాయకులు రేగళ్ళ కృష్ణ ప్రసాద్, చీకటి రాంబాబు, అబ్బూరి రామన్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ వేదాద్రి బ్రహ్మోత్సవాలకు అన్నదానానికి
# వానరాశి వెంకటేష్ 3,లక్షలు వివరాలం
### -వెల్జాల్ గ్రామ సర్పంచ్ కుమారుడు,వానరాశి వెంకటేష్



జనవరి 6 తలకొండపల్లి:నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వేదాద్రి గుట్టపై వలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈనెల 9,10,11,తేదీలలో మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం దాత వానరాశి వెంకటేష్ 3,లక్షల రూపాయల చెక్కును వేదాద్రి ఆలయం ధర్మకర్త జి,శ్రీనివాసమూర్తికి అందజేసి స్వామి పై తన భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజు గుప్తా,రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# వెల్జాల్, అంబేద్కర్ చౌరస్తాలో బస్టాండు నిర్మించాలి
### బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు
### గ్రామ యువకుడు తిరుమణి రవి గౌడ్



జనవరి 7 తలకొండపల్లి: నేటిశుభోదయ :టలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో అంబేద్కర్ బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నరని గ్రామ యువకుడు తిరుమణి రవి గౌడ్ తెలిపారు. రవిగౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల కోసం జనం రోడ్లపైన,దుకాణాల వద్ద గంటలతరబడి వేచిచూస్తూ కాలంగడపాల్సి న దుస్థితి ఏర్పడుతోంది. కాగా ఆర్టీసీకి ఆదాయం ఉన్న మార్గాలలో ప్రయాణికులకు సౌక ర్యాలు కల్పించడంలో ఆర్టీసీ అధికారులు విఫల మయ్యారని పలువురు విమర్శిస్తున్నారు. ముఖ్యం గా హైదరాబాద్- మిడ్జిల్ మార్గంలో ఆర్టీసీకి వస్తున్న కలెక్షనల మార్గంలో ఆదాయం వస్తున్నాయి. ఈ మార్గంలో పలు చోట్ల ఆర్టీసీ బస్టాండ్లు లేక నిలుచొన్న చోటే బస్టాండ్ అని చెప్పుకోవాల్సి వస్తోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే అంబేద్కర్ చౌరస్తాలో ప్రయాణికులకు బస్టాండ్ నిర్మించాలని కోరారు. గతంలో ఇక్కడ బస్టాండ్ ఉన్న, రోడ్డు వెడల్పు కారణంతో పాత బస్టాండ్ ని తొలగించారు. నూతన బస్టాండ్ నిర్మించాలని గత ప్రభుత్వ నాయకులు నిర్మించలేకపోయారు. ప్రజల ఇబ్బందిని గుర్తించి ఇక్కడ బస్టాండ్ నిర్మించాలని కోరారు.

## ఉన్నం అచ్చమ్మకు ఘన నివాళి అర్పించిన మాజీ ఎంపీ నామ



ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య మాతృమూర్తి అచ్చమ్మ మంగళవారం రాత్రి మృతి చెందారు. ఇట్టి విషయం తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం ఉదయం ముజ్జుగూడెం గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి అచ్చమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య కుటుంబ సభ్యులను నామ పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మరికంటి ధనలక్ష్మి, మోరంపూడి ప్రసాద్ రావు, నాగు బండి శ్రీనివాసరావు, కోటి సైదిరెడ్డి, మరికంటి రేణుబాబు, షేక్ హుస్సేన్, శీలం వెంకటలక్ష్మి,అనగాని నర్సింహారావు, వెన్నబోయిన శ్రీను, శీలం వెంకట నర్సయ్య, బొడ్డు వసంత, రాజేశ్వరాపురం సర్పంచ్ దండా రంగయ్య, జటంగి వెంకటేశ్వర్లు, భువనగిరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్ పిఏ జిల్లా కన్వీనర్ గా యలమద్ది



ఖమ్మం, నేటి శుభోదయ : ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ పెన్షనర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కన్వీనర్ గా యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) , కో కన్వీనర్ గా పిల్లలమర్రి కొండలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పిఆర్టియు భవన్ ఖమ్మంలో భారీగా హాజరైన పెన్షనర్ల సమక్షంలో వారు ఏకాభిప్రాయంతో ఎన్నికయ్యారు . పి ఆర్ టి యు సంఘానికి అనుబంధంగా ఏర్పడిన పిఆర్పిఏ ఖమ్మం జిల్లా ప్రథమ కన్వీనర్ గా యలమద్ది వెంకటేశ్వర్లు ఎన్నిక కావడం ఆయన పని తీరుకు నిదర్శనమని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోత్కూరు మధు , కే ,వెంకట నరసయ్య పేర్కొన్నారు. జిల్లా పిఆర్టియు సంఘ అధ్యక్షునిగా పనిచేసిన యలమద్ది వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ చేసిన అనంతరం తిరిగి పెన్షనర్లకు సేవలందించేందుకు జిల్లా కన్వీనర్ గా ఎంపిక కావడం పట్ల కార్యక్రమానికి భారీగా హాజరైన పెన్షనర్లు హర్ష వ్యక్తం చేశారు . యలమద్ది వెంకటేశ్వర్లు (వై వి ) మాట్లాడుతూ పెన్షన్ల సమస్య పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని యలమద్ది తెలిపారు.



# డ్వాక్రా మహిళలకు శిక్షణ తరగతులు..



నేటిశుభోదయం-గోకవరం. :మండల కేంద్రమైన గోకవరం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాలలో స్వయం సహాయక సంఘాలు (డ్వాక్రా )సంఘాలు లలో ఉన్న మహిళా రైతులు తో 97రైతు ఉత్పత్తిదారుల సంఘాలను తయారు చేయడం జరిగిందని ఏపీఎం జయంతి రాజు తెలిపారు. వీరికి ట్రైనింగ్ ఇచ్చి పొదుపులు కట్టుకొని నడిపించుకునేలాగా చేయడం జరుగుతుందని,డ్వాక్రా సంఘాలు వలె నెల పొదుపు కడుతూ ఉంటారన్నారు. ఆరు నెలలు పొదుపు కట్టిన తర్వాత వారికి రివాల్వింగ్ ఫండ్ రూపంలో లోను ఇవ్వడంజరుగుతుందని,అవి తిరిగి చెల్లిస్తూ ఉంటూ పొదుపులో నిరంతరము ఆపకుండా కడుతూ ఉంటారన్నారు. తర్వాత వీరికి వివిధ డిపార్టుమెంటులనుండి రకరకాల సబ్సిడీలు రూపంలో గాని స్కీములు భవిష్యత్తులో రావడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుతం ఇటువంటి గ్రూపులకు రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఎలా నడిపించుకోవాలి వాటి విధివిధానాలు పుస్తక నిర్వహణ మొదలగు వాటి గురించి మండలంలో జిల్లా నుండి వచ్చిన డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ హేమంత్ కుమార్ ట్రైనింగు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ట్రైనింగ్ గ్రామంలో ఉన్న వివోఏలకు కూడా రైతు ఉత్పత్తిదారులకు విధివిధానాలపై ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని ప్రస్తుతం మండలంలో ఉన్న 97 రైతు ఉత్పత్తిదారుల సంఘాల యొక్క అధ్యక్షురాలకు ట్రైనింగు ఇవ్వడం జరిగింది అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల నుండి మండలంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు అవుతుందని.డి.సి.ఓ ద్వారా రిజిస్టర్ చేయబడుతుందని,ఫై.సి.ఓ ఇచ్చిన బైలా ద్వారానడుస్తుందని.ఇందులో 15 మంది బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు గా ఏర్పడతారన్నారు. వీరు ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థ పనిచేస్తూ ఉంటుందని.వీటి యొక్క పర్యవేక్షణ జిల్లా నుండి పి.డి,డి.ఆర్.డి.ఎ వారు రాష్ట్రం లో సెర్ప్ సి.ఈ. ఓ మండలంలో ఉన్న డి.ఆర్.డి.ఎ సిబ్బంది

## పెన్షనర్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా అంబటి



చింతకాని, నేటి శుభోదయ ::: ప్రోగ్రెసివ్ రిక్రూటెడ్ పెన్షన్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ఎంపికయ్యారు. స్వతహాగా రాజకీయ నేపథ్యమున్న కుటుంబం నుంచి వచ్చిన అంబటి సామాజికసేవాకార్యక్రమాలలో ముందుండే వారు.ఉపాధ్యాయ సమస్యల పై,రిటైర్డ్ ఉపాధ్యాయుల సమస్యల పై పోరాటాలు చేశారు. సంఘం ఆధ్వర్యంలో రాజధానిలో నిర్వహించే ధర్నాలతో పాటు జిల్లా కేంద్రాలలో జరిగే ధర్నాల్లో కూడా చురుకుగా పాల్గొనడంతో రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నామినేట్ చేసింది. తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మధు,ప్రధాన కార్యదర్శి వెంకట నరసయ్య ,జిల్లా అధ్యక్షులు వై వి కె కృతజ్ఞతలు తెలియజేశారు. రిటైర్ అయినటువంటి పెన్షనర్ సమస్యల మీద తాను దృష్టి పెట్టి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని అంబటి తెలిపారు.

## ఓల్డ్ సఫిల్‌గూడాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభం చేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.....



నేరే డ్ మెట్, జనవరి 7:వినాయక నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్‌గూడలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ యూసుఫ్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలన్న లక్ష్యంతో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పార్టీ కార్యకర్తలకు ఈ కార్యాలయం కేంద్రబిందువుగా మారి ప్రజా సేవలకు వేదికగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, జీవన్ సతీష్ కుమార్, ఎస్.ఆర్. ప్రసాద్, పిట్టల నాగరాజు, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, సత్యమూర్తి, సంతోష్, రాందాస్ మధురాజ్, బాల్‌రాజ్ యాదవ్, ఆగమయ్య, ఆశా, రోజా రమణి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ నిధులతో రోడ్ల అభివృద్ధికి శ్రీకారం.....

**యాప్రా కాలనీలో రూ.33 లక్షల పనులను ప్రారంభించిన కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి.....**



నేరేడ్‌మెట్, జనవరి 7: డివిజన్ సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం నేరేడ్‌మెట్ డివిజన్‌కు(కిసర సర్కిల్ యాప్రల్ డివిజన్) చెందిన కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి యాప్రా డివిజన్ పరిధిలోని ఎప్రిల్ స్వర్ణ ఆంధ్రా ఫేజ్ కాలనీలో 33 లక్షల వ్యయం తో చేపట్టిన రోడ్ల అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను అధికారికంగా ప్రారంభించారు.డివిజన్‌లు వేరైనా, కాలనీవాసులకు ఇచ్చిన హామీకి కట్టుబడి తన నిధుల నుంచే ఈ పనులకు బడ్జెట్ కేటాయించడం విశేషంగా నిలిచింది. కాలనీలో దెబ్బతిన్న రోడ్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులకు ముందుకొచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.రోడ్ల పనుల ప్రారంభం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ సరిహద్దులు అడ్డంకి కాకూడదన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కాలనీ ప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక నగర్‌లో పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచితవైద్యశిబిరం.....



నేరేడ్మెట్, జనవరి07: ప్రజా నాయకుడు, ఆపదలో నేనున్నానంటూ ముందుకు వచ్చి రాష్ట్ర ప్రజానీకానికి అండగా నిలుస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకల సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్,మౌలాలి సర్కిల్లో జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,మహిళా నాయకురాలు ,కార్యకర్తలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు అనుంగ శిష్యులు పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినాయక నగర్ డివిజన్ పరిధిలోని సంతోష్ మాత చౌరస్తాలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, కిడ్నీ పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు సహా పూర్తి శరీర ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. సుమారు 250 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం విశేషం. ఆరోగ్య సేవలు గ్రామస్థాయిలో అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఉండి సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలానికి చెందిన సర్పంచులకు ఘన సన్మానం



చింతకాని, నేటి శుభోదయ ::: ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన మండలానికి చెందిన తిమ్మినేనిపాలెం,తిర్లాపురం, బొప్పారం గ్రామాల సర్పంచులను బి ఆర్ యస్ పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. మంచిపరిపాలనతో ప్రజల మన్ననలు పొందాలని, ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చిందని ఆ అవకాశాన్ని వినియోగించుకుని ప్రజారంజక పాలించాలి గ్రామాలను అభివృద్ధి పాటుపడాలని ఆయన సర్పంచులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు మంకెన రమేష్,వెంకటరామయ్య,ఆయా గ్రామాల సర్పంచులు కొమ్ము ప్రభు, చాపలమడుగు వీరబాబు,షేక్ రహమతుల్లా,తిర్లాపురం ఉపసర్పంచ్ గోగుల ధనలక్ష్మి గ్రామ శాఖ అధ్యక్షులు మదార్,గోగుల నరసింహారావు,బండి రామారావు,పోటు నాగేశ్వరరావు,నాదెండ్ల వెంకటేష్, షేక్ జావేద్, శిలార్,వెంకటేశ్వర్లు,తెల్లబోయిన గోపి,ప్రభుధానం,రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల భూఆక్రమణలకు చెక్...

## రాఘవేంద్ర సొసైటీ పేరిట ఫేక్ డాక్యుమెంట్లతో ప్లాట్ల రిజిస్ట్రేషన్లు





చేవేళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి జనవరి 07 :మోయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారం గ్రామంలో భూ కబ్జాదారుల అక్రమాలకు ఎట్టకేలకు అడ్డుకట్ట పడింది. చట్టబద్ధ యజమానులు డి. సురేష్ రెడ్డి, శ్రీనివాస రాజులు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న అన్యాయానికి న్యాయస్థానాల ద్వారా ఊరట లభించింది. వివరాల్లోకి వెళ్తే.. మొయినాబాద్ మున్సిపాలిటీ పెద్దమంగళారం రెవెన్యూలోని సర్వే నెంబర్లు 210,211,212 లలో 16 ఎకరాల భూమిని రాఘవేంద్ర కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (ప్రెసిడెంట్ జయరామి రెడ్డి) , 1987,88,89లో కొనుగోలు చేసింది. 1998లో హైదరాబాద్కు చెందిన సురేశ్ రెడ్డి, శ్రీనివాస్ రాజులకు అగ్రిమెంట్ ఆఫ్ సేల్ చేసింది. కొంత అమౌంట్ ఇచ్చిన వాళ్లు మిగితా దాని కోసం గడువు పెట్టారు. అయితే ఎంతకు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో సురేష్ రెడ్డి, శ్రీనివాస్ రాజు 2005లో కోర్టుకు వెళ్లారు. విచారణ చేపట్టిన కోర్టు 2007లో అగ్రిమెంట్ హోల్డర్లకు అనుకూలంగా డిక్రీ ఇచ్చింది. మిగితా డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు 2011లో రిజిస్ట్రేషన్ కూడా అయిపోయింది.




ఫేక్ సొసైటీ క్రియేట్ చేసిన నిందితులు

అయితే వీళ్లు విదేశాల్లో ఉండడంతో హరికిరణ్, హర్షవర్ధన్ అనే వ్యక్తులు రాఘవేంద్ర కో ఆపరేటివ్ సొసైటీగా ఫేక్ సంస్థను క్రియేట్ చేసి సంతోష్ నాయక్ అనే మధ్యవర్తి ద్వారా గిరిజనులకు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి 12 ప్లాట్లు విక్రయించారు. దీంతో వాళ్లు ఇండ్లు, రేకుల షెడ్లు నిర్మించుకున్నారు. 111 జీవో కావడంతో మున్సిపల్ అధికారులు పలుమార్లు నోటీసులు పంపినా వాళ్లు స్పందించలేదు. ఈ నేపథ్యంలో అసలు ఓనర్లు హైకోర్టును ఆశ్రయించగా, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మున్సిపల్, హెచ్ ఎండీఏ అధికారులు సర్వే నిర్వహించి 111 జీఓ భూమిలో అక్రమంగా నిర్మించిన 12 ప్లాట్లు, షెడ్లు ఉన్నట్టు నిర్ధారించారు. కోర్టు ఆదేశాల మేరకు డిసెంబర్ 30, 2025న పోలీసు బందోబస్తుతో అక్రమ నిర్మాణాలను పూర్తిగా కూల్చివేశారు. ప్లాట్లకు చుట్టూ ఉన్న ప్రహరీలు తొలగించారు. కాగా, ఈ ప్లాట్లు, ఇండ్లపై మధ్యవర్తులే లోన్ తీసుకున్నట్లు తెలిసింది. ఆ తర్వాత మళ్లీ ఈ సంవత్సరం హైకోర్టులో ప్రభుత్వం, ఆర్డీవో, తహసీల్దార్, సురేశ్రెడ్డి, శ్రీనివాస్ రాజును పార్టీలుగా చేస్తూ పిటిషన్ కూడా వేయడం గమనార్హం.




నిందితులపై 6 కేసులు

భూ కబ్జాలు, బెదిరింపులు, దాడుల ఆరోపణలతో రాఘవేంద్ర సొసైటీ అధ్యక్షుడు, కార్యదర్శి సహా ఇతరులపై మోయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. కేసు నెం. 367/2019 447, 427, 506 (భూ ఆక్రమణ, బెదిరింపులు), కేసు నెం. 560/2021 ఖ్రాజ 447, 427 (అక్రమ ప్రవేశం, నష్టం), కేసు నెం. 73/2024 ఖ్రాజ 447, 427, 504, 506 తీ/ష 34, కేసు నెం. 552/2024 దీచీూ సెక్షన్ల కింద దాడి, బెదిరింపుల కేసు, కేసు నెం. 52/2025 దీచీూతో పాటు ూాజ/ూ (అట్రాసిటీ) చట్టం కింద కేసు, కేసు నెం. 788/2025 దీచీూ సెక్షన్ల కింద మరో కేసు నమోదైంది.

వారి దగ్గర పత్రాలుంటే తీసుకురమ్మంటున్నాం: న్యాయవాది రాజేష్




ఇండ్ల నిర్మాణ సమయంలోనే అధికారులు నోటీసులు పంపించినా గిరిజనులు స్పందించలేదని భూ యజమానుల తరఫు న్యాయవాది రాజేష్ తెలిపారు. వాళ్ల దగ్గర ఏమన్నా పత్రాలు ఉంటే తమ వద్దకు రావాలని కోరారు. అవకాశం ఉంటే వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఈ ఇష్యూ తో ఏ పార్టీ నాయకులకు సంబంధం లేదని, అనవసరంగా ప్రభుత్వ పెద్దలను ఇందులోకి లాగుతున్నారని మండిపడ్డారు. కొందరు కిరాయి మనుషులు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

## మంత్రి పార్థసారథి హామీతో దీక్ష విరమించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు




నూజివీడు పట్టణంలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో గడిచిన 15 రోజులుగా ధర్మ పోరాట దీక్ష చేపట్టిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు మంత్రి పార్థసారథి హామీతో బుధవారం రాత్రి దీక్షను విరమించారు. రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఫోనులో అసిస్టెంట్ ప్రొఫెసర్లతో మాట్లాడారు. ఇప్పటికే ఆర్జీయూకేటి ఛాన్సలర్ మధుమూర్తి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లతో సంప్రదించినట్లు మంత్రి చెప్పారు. ప్రభుత్వం అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యల పట్ల సానుకూలంగా ఉన్న నేపథ్యంలో దీక్షను విరమించాలని మంత్రి పార్థసారథి సూచించారు. సమస్యలు పరిష్కరించేందుకు మంత్రి పార్థసారథి హామీ ఇవ్వడంతో, అసిస్టెంట్ ప్రొఫెసర్లు దీక్షను విరమించినట్లు ప్రకటించారు.

## ఈనెల 9 వ తేదీన వాహనాల బహిరంగ వేలం పాట



నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసుల కింద పట్టుబడిన వాహనాలను ఈనెల తొమ్మిదవ తేదీ ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం పాట వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఏ మస్తానయ్య తెలిపారు. నూజివీడులో ఆయన బుధవారం సాయంత్రం మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చని వివరించారు.

## మంథని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఘన సన్మానం



మంథని, జనవరి-07 నేటి శుభోదయ:కరీంనగర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు కార్యక్రమం లో పాల్గొని ద్వితీయ స్థానం పొంది విజేతలు గా నిలిచిన మంథని గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు విక్రాంత్, మనిచరణ్, శుశ్రుతి ల ను జన విజ్ఞాన వేదిక పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.పాటశాల ప్రధానోపా ధ్యాయురాలు సుమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో చెకుముకి పెద్దపల్లి జిల్లా నిర్వహణ కమిటీ కన్వీనర్ లక్ష్మణ్, కమిటీ జిల్లా బాద్యులు డానియల్, కాను గంటి శ్రీనివాస్ పాల్గొని, మాట్లాడుతూ విద్యార్థి దశలో శాస్రియ దృక్పథం ఏర్పారుచుకొని అవగాహనా తో కూడిన అభ్యాసం చెకుముకి పరీక్షలు నెరవేరుస్తాయి అని అన్నారు.అలాగే రాష్ట్ర స్థాయి లో విజేత లు గా నిలిచి స్కూల్ కి, జిల్లా కు మంచి పేరు తీసుకురావడం అభినందనీయం అన్నారు. కార్యక్రమం లో గైడ్ టీచర్స్ శ్రీకాంత్, శంకర్, లతో పాటు ఉపాధ్యాయులు భరత్ రెడ్డి, శ్రీనివాస్, కుమార్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు ఇన్స్పెక్టర్ శ్రీహరి




సత్తుపల్లి, నేటి శుభోదయ ::: కోడి పందేలు నిర్వహించిన, ఇసుక అక్రమ రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, పేకాట జరగకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా గతంలో సత్తుపల్లిలో కోడి పందేలు, జూదం నిర్వహించిన వారిని, అదేవిదంగా ఇసుక క్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారికీ కౌన్సిలింగ్ నిర్వహించి తహసిల్దార్ ఎదుట 17 మందిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని చైనా మాంజాను విక్రయించే దుకాణాలు, గోదాంలు, మార్కెట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తా మన్నారు. చైనా మాంజాను ఉపయోగించి గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక పక్షులు, పశువులు, ప్రజలు, ముఖ్యంగా బైక్లపై ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవు తున్నారన్నారు. చైనా మాంజాను విక్రయించడం, కొనుగోలు చేయడం పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం నేరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే జైలు శిక్షతో పాటు రూ.10 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు.

## సమిష్టి కృషితో సమస్యలను పరిష్కరించుకుందాం



గుడ్లవల్లేరు, జనవరి 7( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రభుత్వం, అధికారుల, ప్రజల, అందరి సమిష్టి కృషితో గుడివాడ నియోజకవర్గం లోని సమస్యలు పరిష్కరించుకుందామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం పర్యటించారు. ముందుగా మండల జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్లో కూరాడ పరిసర గ్రామస్తులు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాముకు అందజేశారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పలు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. అర్జీలు అందించిన ప్రతి ఒక్కరీ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా ప్రజలతో ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని వివిధ శాఖల అధికారులతో రైతాంగ సమస్యలు, అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలిపారు. అనంతరం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు.వ్యాగన్లు పెట్టించి పక్క జిల్లాల్లో దాన్యం కొనుగోలు చేయించి గిట్టుబాటు ధర కల్పించిన ఎమ్మెల్యే రాముకు సమావేశంలో పాల్గొన్న పలువురు రైతులు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజా దర్బార్లో అందించిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామన్నారు.ప్రభుత్వ పాలసీ పర సమస్యలు, ఆర్థికపర సమస్యల పరిష్కారం కొంత ఆలస్యం అవుతుందని కానీ పరిష్కరించడం మాత్రం పక్కా అని ఆయన అన్నారు. తుఫాను వచ్చినప్పుడు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటినుంచే ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఇప్పటికే కూటమి పద్దెనిమిది నెలల పాలనలో మండలంలోనీ ఇరిగేషన్ కాలువలు, డ్రైన్లలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ప్రస్తుత సీజన్లో ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని రాబోవు సీజన్లో డ్రైయర్లను ఏర్పాటు చేస్తామన్నారు.కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో గుడ్లవల్లేరు మండలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను పూర్తి చేసామన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి మండలంలో జరుగుతుందని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమాల్లో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సాయన పుష్పవతి,గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి కుమార్, కూటమి నాయకులు వల్లభనేని రంగబాబు,వేనిగళ్ళ నాగేశ్వరరావు ,వల్లూరిపల్లి వెంకటేశ్వరరావు,పామర్తి సత్తిబాబు,పెన్నేరు రమేష్ బాబు,పోలవరపు వెంకట్రావు, కాగిత నరేంద్ర,బొర్ర నాగేశ్వరావు, తోట మల్లి, మల్ల రామారావు, సాయి,శివ ....ఎంపీడీఓ ఇమ్రాన్, ఎమ్మార్వో లోకరాజు , ఖవ తీషం రూపేష్, ఎంఈఓ లు గోపాలరావు, జగన్మోహన్రావు, నాగేశ్వరరావు, స్ఫూర్తి, ఎలక్ట్రికల్ ఏఈ శ్యామల , ఏ. ఇ. ఇరిగేషన్ నిర్మల జ్యోతి, కూరాడ గ్రామ నాయకులు కళ్యాణపు నవాబు,శీరం రమేష్ ,మాదాసు ప్రసాద్,పులి ప్రసాద్,బాసా రాంబాబు,బొర్రా నాగేశ్వరరావు,చిలంకుర్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు భద్రతపై అవగాహన




నూజివీడు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాన్ని నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బలెందు శేఖర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను వాహన చోదకులు తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు చేసిన నృత్యం పలువురిని ఆకట్టుకుంది. నిబంధనలు పాటించకుండా రహదారులపై వాహనాలను నడిపితే జరిగే అనర్ధాలను కళ్ళకు కట్టినట్లు నృత్యం ద్వారా చిన్నారులు చూపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ లు అన్నపూర్ణ, కృష్ణవేణి, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పలు ప్రజాసంఘాల నాయకులు, పలువురు సామాజిక వేత్తలు పాల్గొన్నారు.

## కాల్వవోడ్డు మున్నేరు వంతెన పై కార్లు, ఆటోల రాకపోకలకు అనుమతి : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సంక్రాతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఖమ్మం పరిసర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు వెళ్ళే ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నేటి నుండి జనవరి 20 వరకు నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు పాత వంతెన పై కార్లు, ఆటోల రాకపోకలకు తాత్కాలికంగా అనుమ తిస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఖమ్మంలో కేవలం బైపాస్ బ్రిడ్జ్ మీద ఎక్కువ ట్రాఫిక్ వెళ్లడం వలన సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో కాలవొడ్డు మున్నేరు పాత బ్రిడ్జ్ పైన నుండి ఆటోలు, కార్లు కూడా అనుమతించడం జరుగుతుందని, కావున ప్రజలందరూ గమనించగలరని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ అప్రోచ్ రోడ్ కొరకు రెండు వైపులా తవ్వి ఉన్నందున ప్రజలు ఇరుకు మార్గంలో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణించాలని సూచించారు.

## నేటిశుభోదయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన

# సర్పంచ్,బూజురి పుష్పమ్మ, ఆంజన్ రెడ్డి

### ప్రజా సమస్యలు నిరంతరం ప్రభుత్వానికి తెలియజేస్తున్న నేటిశుభోదయ దినపత్రిక

### ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర అమోఘమైనది

### పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి



జనవరి 7 తలకొండపల్లి:నేటిశుభోదయం: నేటిశుభోదయ దినపత్రిక క్యాలెండర్ను వెంకటాపూర్ సర్పంచ్ బూజురి పుష్పమ్మ, ఆంజన్ రెడ్డి గ్రామపంచాయితీ ఆవరణలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం నిజాయితీతో వార్తలను వెలికి తీసి ప్రజల కష్టసుఖాలలో పాల్గొంటూ ప్రభుత్వానికి ముందుకు పోవాలని ఆంజన్ రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో నేటిశుభోదయ దినపత్రిక వార్తా కథనాలు నిరంతరం ప్రజలకు, ప్రభుత్వానికి వారధిల్లా పనిచేస్తూ తెలియజేస్తుందని మరింత ఉత్సాహంగా పనిచేయాలని తెలిపారు.ఈ సందర్భంగా పత్రిక యజమాన్యానికి, రిపోర్టర్లకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో..నేటిశుభోదయ రిపోర్టర్ విజయ్ కుమార్, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, వార్డ్ సభ్యులు మొగిలిశెట్టి మహేష్, గొర్ల మల్లేష్, రాములు, శివ, భోజిరెడ్డి, రాములు, చెన్నయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే సీఎం ఆశయం



పులివెందు, జనవరి 7,(నేటి శుభోదయ) :రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని, పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లి లో బుధవారం రాజముద్ర పాసు పుస్తకాలను పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రీ సర్వేతో శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు రెవిన్యూ అధికారి శ్రీనివాసులు. తహసీల్దార్ జయసింహ, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ, సింగల్ విండో అధ్యక్షుడు లెక్కల ధనుంజయ నాయుడు, మాజీ జెడ్పీటీసి మురళీధర్, సీనియర్ అసిస్టెంట్ ముబారక్ బాషా, గ్రామ కమిటీ అధ్యక్షుడు విద్యాసాగర్, టీడీపి నాయకులు. కుమార్ రెడ్డి, గోపి నాయుడు, బండ్ల రమేష్, ధనంజయ నాయుడు, శంకర, దేవేంద్ర, మనోహర్ శెట్టి, సుబ్రహ్మణ్యం నాయుడు, లోకేష్, నాగరాజ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, వీఆర్వో ఎర్రయ్య, రైతులు పాల్గొన్నారు.

## బాగా చదువుకోండి భవిష్యత్తు బంగారు అవుతుంది



పులిచెర్ల, జనవరి 7,(నేటి శుభోదయ) :బాగా చదువుకోండి భవిష్యత్తు బంగారు అవుతుంది అంటూ ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి గురుకుల పాఠశాల విద్యార్థినిలకు సూచనలు చేశారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను బుధవారం ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల నుంచి అభ్యసన బోధన విషయాల గురించి తెలుసుకున్నారు మౌలిక వసతులు ఎలా ఉన్నాయి. విద్యార్థులను అడిగారు టాయిలెట్స్ తక్కువగా ఉన్నాయి నిర్మిస్తే మంచిదని. తెలుపగా, టాయిలెట్స్ త్వరలో నిర్మిస్తామని మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. పాఠశాల స్టాక్ రూమును తనిఖీ చేశారు. పాఠశాల అంతా కలయ తిరిగి పరిశుభ్రత గురించి పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడే సమయంలో ఎనిమిదో తరగతి విద్యార్థులు ఈరోజు మా తరగతి విద్యార్థిని మౌని మేఘన పుట్టినరోజు అని చెప్పడంతో ఎంపీపీ ఆ విద్యార్థికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని ఎంతో అభిమానంతో ఫైవ్ స్టార్ చాక్లెట్ ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డికి, ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్యకు ఇవ్వడం జరిగింది. అందరూ హ్యాపీ బర్త్డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధా రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మినీ గోకులం షెడ్స్ ప్రాజెకు తనిఖీ



నేటి శుభోదయ - వెలుగోడు: మండలం నంద్యాల జిల్లా లోని మాధవరం, వేల్పనూరు గ్రామాలలో ఉపాధి హామీ పథకం నిర్మించిన మినీ గోకులం షెడ్స్ ను ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ తనిఖీ చేశారు. వెలుగోడు మండలం రివ్యూ మీటింగ్ స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు నిర్వహించారు. సమావేశం లో ఉపాధి పనుల ప్రగతి, ఉపాధి పొందుతున్న కూలీల ఆదాయ మార్గాలు , వనినిదాలు మొదలగు వివరాలు సమీక్షించారు. పెండింగ్ పనులను మార్చి లోగా పూర్తి చేయాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్ లను కూలీల వివరాలు, కంపోస్ట్ పిట్స్, మినీ గోకులం షెడ్స్ గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ మధుసూదన రెడ్డి , ఎపిఒ నాగజ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.

## రాంపూర్ లో గొర్రెలకు నటల నివారణ మందుల

# పంపిణీ సర్పంచ్ వట్టెల నిర్మల,శ్రీశైలం యాదవ్

-మేకల,గొర్ల కాపర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

- రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్



జనవరి 7తలకొండపల్లి :నేటిశుభోదయ :తలకొండపల్లి మండలంలో కులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మేకల,గొర్ల కాపరులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ బుధవారం ప్రారంభించారు.గ్రామంలో మేకలు,గొర్ల పెంపకందారులకు నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..కులవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న మేకల,గొర్ల కాపరులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదవ్లకు గొర్రెలను సబ్సిడీ కింద ఇచ్చి కులవృత్తిని ప్రోత్సాహం అందించిందని ప్రస్తుతం ప్రభుత్వం కూడా కుల వృత్తులను ప్రోత్సాహం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కటికెల యాదయ్య,నాయకులు యాదవ సంఘం పెద్దలు వట్టెల అంజయ్య,కటికెల చెన్నయ్య,వట్టెల మల్లయ్య,వట్టెల సురేష్,మదూ,శేఖర్ శ్యామ్,అరవింద్,ధీరేష్,శ్రీకాంత్ మరియు యువకులు,గోర్ల,మేకల పెంపకదారులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అన్నదాతకు అన్ని రకాలుగా ప్రోత్సాహం..



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 7: అన్నదాతలకు అన్ని విధాల ప్రోత్సాహం అందించి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఉద్యానవన శాఖ అధికారిని హిమబిందు ఆధ్వర్యంలో లబ్ధిదారులైన 205 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 30 వేల విలువైన వ్యవసాయ పరికరాలను అందించారు. ఇందులో ట్రేలు, వర్మీ కంపోస్ట్ కు సంబంధించిన పరికరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని, ఎమ్మెల్యే రైతుబిడ్డ కావడం వల్ల రైతులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్నారని వెల్లడించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు అన్ని విధాల అండగా ఉన్న ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి అగ్రి కమిషన్ ఏర్పాటు ద్వారా నూతన సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఉద్యానాలు, పండ్ల తోటలను ప్రోత్సహించే దిశగా ఈ పరికరాలను అందించడం జరుగుతుందన్నారు. దీనికి చైర్మన్ గా రైతుబిడ్డ అయినా మాజీ ఎమ్మెల్సీ కోదండరాం ఉండగా, వ్యవసాయంపై పూర్తిగా అవగాహన కలిగిన భవాని రెడ్డి, కాంతిరెడ్డి లాంటి వాళ్లు సభ్యులుగా ఉన్నారని గుర్తు చేశారు. రైతులకు వ్యవసాయపరంగా లాభాల బాటలో నడిపించేందుకు ఏం చేయాలో వీరికి స్పష్టత ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గతంలో కూరగాయలు, పండ్లు ఎగుమతి చేసుకునే వాళ్ళం.. ఇప్పుడు దిగుమతి చేసుకునే పరిస్థితి ఏర్పడింది. దీనిని అధిగమించే దిశగా క్షేత్రస్థాయిలో వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం రైతు వేదికలు ఏర్పాటు చేసిన వాటిని వినియోగంలోకి తెలియదని, ప్రస్తుతం వాటిని వినియోగించి రైతులకు అక్కడి నుంచే సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. వ్యవసాయ శాఖ ఏడిఏ హిమబిందు పనితీరును ఆయన ప్రశంసించారు. ఒక్కో రైతుకు అందిస్తున్న ఈ 30 వేల విలువైన పరికరాలను ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే వారికి కూడా అందిస్తామని స్పష్టం చేశారు. రైతులు జిజి, బుచ్చయ్యతోపాటు అందరూ రైతులకు వీటిని అందించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కృష్ణారెడ్డి, అయ్యవారిపల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డి, మధురాపురం సర్పంచ్ శివారెడ్డి, వెలిజెర్ల సర్పంచ్ బాబు నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ఒక్కరోజు ముందుగానే ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు

# తెలియజేసిన ముఖ్యమంత్రి - చంద్రబాబు



పోలవరం ప్రతినిధి: (నేటి శుభోదయ): ముందుగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. అనంతరం కేక్ కట్ చేసి ఆప్యాయంగా చర్చించిన ముఖ్యమంత్రి చంద్రబాబు. పోలవరం మండలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అధికారిక పర్యటనలో భాగంగా పోలవరం ప్రాజెక్టుకు విచ్చేసిన ముఖ్యమంత్రి కు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా, ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి తో కలిసి పోలవరం ప్రాజెక్టు పనులను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమగ్రంగా పరిశీలించారు. అనంతరం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొని ప్రాజెక్టు పురోగతి, సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై ముఖ్యమంత్రితో విస్తృతంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తిచేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమీక్ష సమావేశం అనంతరం గురువారం జరగనున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుగా



హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో కేక్ కట్ చేసి ఆప్యాయంగా ముచ్చటించారు. ముఖ్యమంత్రి స్వయంగా ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం గ్రామంలో శ్రమదానం చేసిన

# ఎన్ఎస్ఎస్ వింటర్ స్పెషల్ క్యాంప్ వాలంటీర్లు




తిరుమలాయపాలెం జనవరి 7 ( నేటి శుభోదయ) :ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఖమ్మం, శీతాకాల శిబిర విద్యార్థులు ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా తిరుమలాయపాలెం గ్రామ శాఖ గ్రంధాలయం మరియు రామాలయంలో శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను తీసివేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రరియన్ కె. రేణుక, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయంలోని కొన్ని పుస్తకాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చదివి కొత్త విషయాలను తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం తర్వాత డాక్టర్ రామిశెట్టి ప్రవీణ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫిజిక్స్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం డ్రగ్స్ రహిత సమాజంపై ఉపన్యసించారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడి జీవితాన్ని, చదువును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి శ్యామలాదేవి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్ వన్ , శ్రీ రామ కుమారస్వామి, శ్రీమతి విజయ కుమారి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను

## కలిసిన పాలెపు విజయ వెంకటరమణ దంపతులు





హైదరాబాద్, నేటి శుభోదయ :: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగేంధర్ తో కలిసి హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ. ఈ సందర్భంగా పాలెపు విజయ వెంకటరమణ దంపతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆటోల సౌకర్యం

# కల్పించిన - అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్



మంథని/అంతర్గాం, జనవరి-07 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలోని టీటీఎస్ అంతర్గం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ ఉండడం వల్ల పిల్లలు దూర ప్రయాణం ఇబ్బంది కలగడం వలన ఆ పిల్లలకు ఇబ్బంది కలగకుండా డాక్టర్ అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దూరం ప్రయాణం గ్రామలు బ్రాహ్మణ పల్లి, చుట్టూ ప్రక్కల గ్రామాల విద్యార్థుల ప్రయాణ సౌకర్యం కోసం వారి సొంత గృహాలకు వెళ్లడానికి అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ వారు.వారి ట్రస్టు తరుపున ఆటోలను పెట్టి విద్యార్థులను వారి సొంత గృహాలకు వెళ్లే విధంగా సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా ఉండండి.. అభివృద్ధి జట్టు కట్టండి

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఫరూక్ నగర్ మండల సర్పంచుల సంఘానికి సూచన

### ఎమ్మెల్యేను కలుసుకున్న మండల సర్పంచ్ల సంఘం నాయకులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ: ప్రతినిధి జనవరి 07 :కలిసికట్టుగా ఉండండి మండలంలో అభివృద్ధి జట్టుగా కొనసాగండి అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతన సర్పంచులకు సూచించారు. ఫరూక్ నగర్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గా ఎన్నికైన ర్యాకల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వెలజర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్, ప్రధాన కార్యదర్శి శివారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో మండల సర్పంచులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించి పూల బొకేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. మండలంలోని ఆ గ్రామాల్లో సర్పంచులు సమైక్యతగా కలిసిమెలిసి అభివృద్ధి పనులు సాధించాలని ప్రభుత్వ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందుతాయని తెలిపారు. రాజకీయాల పతీతంగా అభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నుకున్న మండల సర్పంచ్ల సభ్యులకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులకు ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ అయ్యవారిపల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డి, చిలకమర్రి సర్పంచ్ రవీందర్ రెడ్డి, సిపిఐ సర్పంచ్ శీను నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానంపేట సురేష్ గౌడ్ పార్టీ సీనియర్ నేత బాదేపల్లి సిద్ధార్థ వెలీజర్ల కాంగ్రెస్ నాయకులు జంగారీ జంగయ్య జంగారీ రవి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల ను కలిసిన పాలెపు దంపతులు

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, తెలంగాణ





రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగేంధర్ ని హైదరాబాద్ లోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని సుందరవనంగా తీర్చి దిద్దేందుకు

# గ్రామస్థుల సహకారం అవసరం

### పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్



అవనిగడ్డ, జనవరి 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గ్రామాన్ని సుందరవణంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పులిగడ్డ గ్రామంలో వాహనదారులు ఇబ్బంది పడకుండా పులిగడ్డ జంక్షన్ నుంచి అవనిగడ్డలోని ఆసుపత్రి వరకు రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించడం జరిగిందని పులిగడ్డ సర్పంచ్ దాసరి విహాయకుమార్ అన్నారు. బుధవారం వాహనదారుల ఇబ్బందులను గమనించి రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను జెసిబి ద్వారా వాటిని తొలగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, పంచాయతీ ఈవో బి.అనిత,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రభు ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్ ,చెన్ను కిరణ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్దే ధ్యాయంగా పని చేస్తున్న సర్పంచ్, పంచాయతీ సిబ్బందికి గ్రామస్తులు, వాహనదారులు అభినందించారు.

# మాచర్ల కేజీబీవీలో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం




మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ జనవరి 7 నేటి శుభోదయ :మండల కేంద్రమైన మాచర్ల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న 1 పోస్టుకు ఆహ్వానం పలుకుతున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ జి. కవిత బుధవారం నేటి శుభోదయ కు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి కవిత మాట్లాడుతూ..కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ పోస్ట్ కి ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఇంటర్ పిజిడిసిఏ, బీకామ్ కంప్యూటర్స్ &బిఎస్సీ కంప్యూటర్స్ అర్హతలు ఉన్న మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నాయని అన్నారు. అర్హత ఉండి దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థులు జనవరి 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హత గల అభ్యర్థులు దరఖాస్తులను సమగ్ర శిక్ష నరసరావుపేట పల్నాడు జిల్లా కార్యాలయము నందు అందజేయాలని ప్రిన్సిపాల్ జి. కవిత తెలిపారు.

# యువత క్రీడా స్ఫూర్తిని నింపుకోవాలి..!

### -మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జనవరి 7 ;నేటి శుభోదయ: యువత క్రీడా స్ఫూర్తిని నింపుకుని అన్నీ రంగాల్లో రాణిస్తారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని ఎస్కేబీఆర్ కళాశాల గ్రౌండ్ నందు సంక్రాంతి సంబరాల్లో భాగంగా శ్రీ భవనాశి పద్మావతి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ వేడుకల్లో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే జూలకంటి, యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.





మానసిక ఉల్లాసానికి దోహదపడే క్రీడాలను ప్రోత్సహిస్తున్న కమిటీ సభ్యులను వారు అభినందించారు. అనంతరం మైదానంలో బ్యాట్ పట్టుకుని క్రికెట్ ఆడి, ఉల్లాసంగా సేద తీరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మారోనికి ఘనంగా నివాళులు

## నివాళులర్పించిన బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి, ఉప సర్పంచ్ బానోత్ కొండ, వార్డ్ మెంబర్లు



బోనకల్, జనవరి 7 :: మండల కేంద్రంలోని గిరిజన తండాలో గుగులోత్ మారోని గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉంటూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆమె మృతదేహానికి సర్పంచ్ బానోత్ జ్యోతి, సర్పంచ్ బానోతు కొండ తోపాటు వార్డు మెంబర్లు కలిసి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు . అనంతరం ఆమె మరణించిన వివరాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. నివాళులర్పించిన వారిలో 10వ వార్డ్ మెంబర్ తాళ్లూరి జ్యోతి, మండల మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోతు నాగేశ్వరరావు, బి ఆర్ఎస్ నాయకులు గుగులోతు శ్రీను, జరపలా శివకృష్ణ, షేక్ బాజీ, గుగులోతు స్వామి తదితరులు ఉన్నారు.

# రంగవల్లులు మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకత ను వెలికి తీస్తాయి.. గణేష్ ముదిరాజ్



మియాపూర్ నేటి శుభోదయ ప్రతినిధి : రంగవల్లులు మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకత ను వెలికి తీస్తాయనీ మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు.మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలనీ, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మక్త లోని లక్ష్మీ వెంకటనగర్ లో గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహిళలకు రంగువల్లుల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయనీ,. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.. ఈ పోటీలలో ప్రథమ బహుమతి శిరీష, ద్వితీయ సత్యదేవి, తృతీయ బహుమతి ప్రసన్న లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, కాలని వాసులు పాల్గొన్నారు.

# ప్రజలలో ఉండే పత్రికలే మనుగడిని సాగిస్తాయి

## రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి



విజయవాడ, జనవరి 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ప్రజలలో ఉండే వార్తా పత్రికలే మనుగడను సాగిస్తాయని అందుకే వార్తలు ప్రచురణలో ఎంతో ప్రత్యేక శైలిలో గుర్తింపు పొందిన ""వార్తా ప్రభ దినపత్రిక"" నూతన సంవత్సర క్యాలెండర్ ముద్రించిన తీరు ప్రత్యేకతను సంతరించుకొందని రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థ సారథి అన్నారు. మంగళగిరి లోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వార్తాప్రభ 2026 క్యాలండర్ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ వార్తలు వాస్తవానికి



అద్దం పట్టేలా తమదైన శైలిలో పాఠకులని ఆకట్టుకొంటున్న వార్తా ప్రభ, "2026 క్యాలెండర్" ముద్రణ కూడా చూడ ముచ్చటగా వుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పత్రికలు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు తగు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజా సమస్యలను, వాటి పరిష్కారానికి విశ్లేషణాత్మక సూచలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తగు కృషి జరుగుతుందన్నారు. ప్రజలలో ఉండే పత్రికలే మనుగడను సాగిస్తాయన్నారు. వార్తా ప్రభ చీఫ్ బ్యూరో యేమినేని వెంకట రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, "వార్తా ప్రభ" దినపత్రిక ఎడిటర్ వీర్ల శ్రీరామ్ యాదవ్ , రాష్ట్ర బీసీ సంఘం నాయకులు పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, సీనియర్ జర్నలిస్టులు మన్నే సోమేశ్వరరావు, తాళ్లూరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విదేశీ మద్యం సిండికేట్‌పై భారీగా ఎక్సైజ్ దాడులు 139 నకిలీ మద్యం బాటిళ్ల స్వాధీనం..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: శంషాబాద్ పరిధిలో నకిలీ విదేశీ మద్యం తయారీ-రవాణా చేస్తున్న ముఠాపై జిల్లా టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి భారీగా నకిలీ మద్యం గచ్చిబౌలి ఇందిరానగర్ లో స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 139నకిలీ ఎఫ్ఎల్ బాటిళ్లు, 136 ఖాళీ బాటిళ్లు, మద్యం తయారీలో ఉపయోగించే రసాయనాలు, లేబుళ్లు, మూతలు, ప్యాకింగ్ సామగ్రి, ఫోర్జరీకి సంబంధించిన పరికరాలతో పాటు ఒక కారు, మూడు స్కూటీ వాహనాలను స్వాధీనం చేసుకుని ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితులు గ్లెన్‌ఫిడిచ్, చివాస్ రీగల్, బ్లూ లేబుల్, విలియం లాసన్ తదితర ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నకిలీ మద్యం తయారు చేసి తక్కువ ధరకు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసులో నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తక్కువ ధరకు విదేశీ మద్యం అంటూ బురిడీ కొట్టించే మోసగాళ్ల వలలో పడకుండా మద్యం ప్రియులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ దాడులు దశరథ డి సి హెచ్ ఆదేశాల మేరకు కృష్ణప్రియ ఈఎస్ శంషాబాద్, శ్రీనివాస్ రెడ్డి ఏ ఈ ఎస్ అద్వర్యంలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ శంషాబాద్ టీమ్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, స్టాఫ్ పక్రుద్దీన్, మల్లేశ్, గణేష్, నెహ్రూ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అడ్డంగా దొరికిన నందిగామ ఎంపీడీవో సుమతి

## ఎంపీవో తేజ్ సింగ్, ఈదులపల్లి కార్యదర్శి చెన్నయ్య

## లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్ అయిన అధికారులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 07 :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో నందిగామ మండలంలోని ఎంపీడీవో తనదైన స్టైల్ లో డబ్బులు డిమాండ్ చేసి అడ్డంగా ఏసీబీకి చిక్కిన ఘటన సంచలనం రేకెత్తిస్తుంది. నందిగామ మండల ఎంపీడీవో సుమతి, ఎంపీఓ తేజ్ సింగ్, ఈదులపల్లి గ్రామ కార్యదర్శి చెన్నయ్య, ఓ భవన నిర్మాణానికి సంబంధించి రూ. లక్ష రూపాయలు తీసుకుంటుండగా రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అధికారులు..

# విజయవాడలో 'అమరావతి ఆవకాయ ఫెస్టివల్'కు సర్వం సిద్ధం

- పర్యాటక శాఖ ఎం. డి. ఆమ్రపాలి కాట
- తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటి చెప్పేలా జనవరి 8 నుంచి 10 వరకు ఘనంగా వేడుకలు
- మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో పున్నమిఘాట్, భవాని ద్వీపంలో ఫెస్టివల్ నిర్వహణ కు సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించిన పర్యాటకశాఖ ఎండి ఆమ్రపాలి కాట, పర్యాటకశాఖ అధికారులు, టీం వర్క్ ఆర్ట్స్ ఆర్గనైజర్లు
- చారిత్రాత్మకంగా నిలువనున్న సంబురం
- అమరావతి ఫెస్టివల్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రజలు
- కార్యక్రమాల షెడ్యూల్, వేదికల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్, సందర్శకుల భద్రత, ట్రాఫిక్ ప్రణాళిక, వేదికల వద్ద ఏర్పాట్లు తదితరాలపై చర్చ.. స్పష్టమైన దిశా నిర్దేశం
- కలిసికట్టుగా ఆవకాయ్ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషిచేద్దామని పిలుపు
- ఆవకాయ్ ఉత్సవాలకు తరలివచ్చే సందర్శకుల భద్రతకు పెద్దపీట వేస్తూ భద్రతా - ప్రణాళికల అమలుకు పలు సూచనలు



విజయవాడ, జనవరి 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటి చెప్పేలా, తెలుగువారి సంప్రదాయానికి, రుచికి నిలువుటద్దమైన ఆవకాయను విశ్వవ్యాప్తం చేస్తూ విజయవాడ వేదికగా జరగనున్న 'అమరావతి ఆవకాయ ఫెస్టివల్' కు సర్వత్రా రంగం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరియు టీమ్‌వర్క్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో 2026 జనవరి 8 నుండి 10 వరకు మూడు రోజుల పాటు విజయవాడలోని కృష్ణా నది ఒడ్డున ఉన్న పున్నమి ఘాట్ , భవాని ఐలాండ్ లలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న ఈ వేడుకల ఏర్పాట్లను మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో పర్యాటక శాఖ ఎం.డి. ఆమ్రపాలి కాట స్వయంగా పర్యవేక్షించారు. మంగళవారం పున్నమి ఘాట్ మరియు భవాని ఐలాండ్ ప్రాంతాల్లో పర్యటించిన ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా టీమ్ వర్క్ సంస్థ ప్రతినిధులు, ఈవెంట్ ఆర్గనైజర్లతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ను సాంస్కృతిక మార్పిడికి, కళాత్మకమైన భాగస్వామ్యానికి ఒక శక్తివంతమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దే క్రమంలో మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, రుచికరమైన వంటకాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎండి ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. సీటింగ్ అరేంజ్మెంట్, ట్రాఫిక్ ప్రణాళికపై ప్రత్యేకంగా చర్చించారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, పారిశుధ్యం మరియు ప్రవేశ మార్గాల వద్ద పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి అమరావతి ఆవకాయ ఫెస్టివల్ మంచి వేదికగా ఉపయోగపడుతుందని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ ఎండి ఆమ్రపాలి కాట మాట్లాడుతూ అమరావతి ఆవకాయ ఫెస్టివల్ కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాదు, ఇది మన సంస్కృతిని ప్రతిబింబించే చారిత్రాత్మక ఘట్టం. పర్యాటక శాఖ, పోలీస్ విభాగం మరియు ఈవెంట్ నిర్వాహకులు సమన్వయంతో పని చేసి ఈ వేడుకను విజయవంతం చేయాలి," అని పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు సాగే ఈ వేడుకలో భాగంగా తెలుగు సినిమా మూలాలు, సాహిత్య నేపథ్యం, నేటి మార్పులపై చర్చలు, ప్రదర్శనలు జరుగుతాయన్నారు. కవిత్వం, ముషాయిరా (తెలుగు మరియు ఉర్దూ), నృత్యం, సంగీతం మరియు థియేటర్ లపై , తోలుబొమ్మలాట, నృత్యం, సంగీతం మరియు నాటకరంగంపై శిక్షణ



తరగతులు నిర్వహించబడుతాయన్నారు. హెరిటేజ్ వాక్ (వారసత్వ యాత్రలు), ఘాట్ ఫెర్రీ ప్రయాణాలు మరియు రుచికరమైన స్థానిక వంటకాలతో కూడిన ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు తెలిపారు.ఈ ఉత్సవం పట్ల ఇప్పటికే ప్రజల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున, అందరికీ ఆహ్లాదకరమైన మరియు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రాధాన్యత అని అధికారులు తెలిపారు.

# వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించాలి

## రాజకీయ, ప్రజా సంఘాల నాయకుల హెచ్చరిక.



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ జనవరి 7 నేటి శుభోదయ :పల్నాడు ప్రాంత వాసులకు స్వప్నంగా 7 దశాబ్దాల నుండి మిగిలిన పరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే చేపట్టాలని సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి,వరికపుడిసెల జలసాధన సమితి ట్రెజరర్ కుర్రి పున్నారెడ్డిఅధ్యక్షులు బత్తుల వీరయ్య ,గిరిజన సమాఖ్యరాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి కోట నాయక్, ఎం సిపిఐ నాయకులు అబ్రహం లింకన్, విశ్రాంత డిప్యూటీ డిఇఓ గాదె రామకృష్ణ, ఎం సిపిఐ యు నాయకులు మాచవరపు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఐ మాచర్ల, దుర్గి సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, కాలా శివయ్య ,దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపొగు జార్జి,వరకపూడిసెల జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి పల్నాడు శ్రీను,ఎం.ఆర్.పి ఎస్ నాయకులు మాచర్ల దానియేలు, మాచర్ల రూబేను,కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము శ్రీనివాసరావు ముదిరాజ్, సింగాల నరేష్,జెట్టి సంజీవరెడ్డి,బిసి నవచైతన్య నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు. స్థానిక సిపిఐ కొమెర వీరాస్వామి భవన్ లో బుధవారం జరిగిన నూతన కమిటీ నిర్మాణం భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్నాటి ప్రాంత వాసులకు వరికపూడిసశెల కలగా మిగిలిందన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఏడు దశాబ్దాల నుండి ప్రాజెక్టు నిర్మాణపు పనులు మాత్రం ప్రారంభానికి నోచుకోవటం లేదన్నారు. పాత జీవో నెంబర్ 104 ప్రకారం సుమారు 24,900 ఎకరాలకు సాగు నీటికి అన్ని అనుమతులు వచ్చినా పనులు ఎందుకు ప్రారంభించడం లేదో చెప్పాలన్నారు. కొత్త జీవో 583 ను సాకుగా చూపి 84,500 ఎకరాలకు నిరందిస్తామంటూ, పనులు ప్రారంభంచమంటే అనుమతులు ఇంకా రావలసి ఉందంటూ మాట్లాడటంలో అర్థం లేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణపు పనులలో జాప్యం నిర్వహిస్తే ఉద్యమించక తప్పదని వారు హెచ్చరించారు. జనవరి 12 నుండి జూన్ 12 వరకు ప్రాజెక్టు కోసం ఉద్యమిస్తామని అన్నారు. ఐదు నెలల కాలంలో ఇంటింటికి వరికపూడిశెల కరపత్రాలతో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. తర్వాత నిరవధిక నిరాహార దీక్ష కైనా వెనుకాడేది లేదన్నారు. ఈ సందర్భంగా జలసాధన సమితి నూతన కమిటీపై చర్చించి, అనంతరం వరికపూడిశెల కరపత్రాలను ఆవిష్కరించారు.

# ఖమ్మం జిల్లాలో బిఆర్ ఎస్ కు ఎదురుగాలి

## భవిష్యత్తులో ఉనికిని కోల్పోనున్న బిఆర్ ఎస్

### మంత్రి తుమ్మల సమర్ధ నాయకత్వంలో పనిచేసేందుకు కాంగ్రెస్ గూటికి 8 మంది కార్పొరేటర్లు



హైదరాబాద్, నేటి శుభోదయ :: ఖమ్మం జిల్లాలో బిఆర్ ఎస్ పార్టీ కి ఎదురు గాలి వీస్తోంది అనడానికి ఎలాంటి సందేహం అవసరం లేదు మరి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘెర పరాజయం పాలైన నాటి నుంచి నేటి వరకు ఆ పార్టీ రోజు రోజుకు ఉనికి కోల్పోతుంది అని చెప్పక తప్పదు. గతంలో నామా మాత్రంగా ఉన్న బిఆర్ ఎస్ పార్టీ జిల్లాలో కొంత కాలం బలపడిన నేడు మాత్రం ఆ పార్టీ మరింత బలహీన పడుతుంది. సోమవారం పీసీసీ అధ్యక్షులు సమక్షంలో ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో మరో ముగ్గురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు కార్పొరేటర్లను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి. బీ.ఆర్.ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు కార్పొరేటర్లు మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో మంత్రి తుమ్మల వెంట వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.33 వ డివిజన్ కార్పొరేటర్ తోట ఉమారాణి, వీరభద్రం, 34 వ డివిజన్ కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి,



ఉపేందర్,17 వ డివిజన్ కార్పొరేటర్ ధనియాల రాధ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని, కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

## ఖమ్మం అబివృద్ధి పరుగులు పెట్టాలి : సీఎం రేవంత్ రెడ్డి



ఖమ్మం నగర అబివృద్ధి ఇక పరుగులు పెట్టాలని మంత్రి తుమ్మల అబివృద్ధి బాటలో కార్పొరేటర్లు భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

--- బీ.ఆర్.ఎస్ పార్టీకి బిగ్ షాక్

రెండు రోజుల వ్యవధిలో బీ ఆర్.ఎస్ పార్టీ నుంచి 8 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ గూటికి చేరారు. సోమవారం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరగా బుధవారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ముగ్గురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.పాత కొత్త కార్పొరేటర్లు అందరూ మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసారు.ఖమ్మం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్లు విజ్ఞప్తి చేయగా మంత్రి తుమ్మల నాయకత్వంలో ఖమ్మం నగరం మోడల్ గా అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజలందరి సమస్యలను పరిష్కరించే దిశగా

# ముందుకు సాగుతున్నాం

### -బిల్లపాడులో రూ.1.20 కోట్లతో... రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



గుడివాడ, డిసెంబర్ 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): కులమత వర్గాలకు అతీతంగా ప్రజలందరి సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వంలో ముందుకు సాగుతున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రెండు దశాబ్దాలుగా అభివృద్ధికి దూరంగా ఉన్న అనేక ప్రాంతాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.రూ.1.20 కోట్ల నాబార్డు నిధులతో గుడివాడ రూరల్ మండలం బిల్లపాడు గ్రామ ప్రధాన రహదారి నిర్మాణ పనులను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా దశాబ్దాల రోడ్డు సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు బిల్లపాడు గ్రామ పెద్దలు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు అవసరమైన ప్రతి చోట రోడ్లు వేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా నిరాధారణకు గురవుతున్న మారుమూల ప్రాంతాల సమస్యలను సైతం పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఈ క్రమంలో గత అనేక సంవత్సరాలుగా పురపాలక సంఘానికి, పంచాయతీకు కాకుండా పోయిన మందపాడు న్యూ కాలనీను ప్రజల సౌకర్యార్థం బిల్లపాడు పంచాయతీలో కలుపుతున్నట్లు ఎమ్మెల్యే రాము ప్రకటించారు. గత రెండు దశాబ్దాలుగా రోడ్ల ముఖం చూడని అనేక ప్రాంతాల్లో కూటమి పాలనలో రహదారులు వేస్తున్నామన్నారు. గత పాలకులు గ్రామాల్లో గుప్పెడు మట్టి పోసిన పాపాన



పోలేదని, కూటమి పాలనలో ప్రజలకు త్రాగు సాగునీరు అందించడమే కాకుండా, అనేక ప్రాంతాల్లో రహదారుల సమస్యను పరిష్కరించినట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.మారుమూల గ్రామాల్లో సైతం వ్యక్తిగతంగా పర్యటిస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు గోరిపర్తి సుబ్బారావు, రేమల్లి రజనీకాంత్,ఎంపీడీఓ విష్ణు ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ అనంతలక్ష్మి, ప్రాజెక్టు డి. ఇ. మోసెస్, పూజిత్ ఫణి వెంకట్,బిల్లపాడు గ్రామ నాయకులు కర్రే వెంకటగిరి, నిమ్మగడ్డ నాగ శాస్త్రి, వీర నాంచారయ్య, రామస్వామి శాస్త్రి, రాంపండు, గొర్రెపత్తి నాగేశ్వరరావు, మెండు రమేష్, తాళ్లూరి డాల్ఫిన్, మరీదు విజేంద్ర, వేములపల్లి భవాని, కల్లేపల్లి నాగరాజు, అశోక్, నాంచారమ్మ, పలువురు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన జాతీయ స్థాయి వేడుక



కర్నాల్: మహాత్మ జ్యోతిబా పూలే సతీమణి, మహిళా విద్యా పితామహి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కర్నాల్‌లో ఘనంగా జాతీయ స్థాయి అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, హ్యూమన్ రైట్స్ ఇంటర్నేషనల్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, స్పీడ్‌వే బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రత్యేక సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నేషనల్ చీఫ్ సుప్రీం నరేంద్ర అరోరా నేతృత్వం వహించారు. సినీ, టీవీ నటి ఉపాసనా సింగ్, సినీ నటుడు షహజాద్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.ఈ సందర్భంగా నేషనల్ ఎంపవర్డ్ ఉమెన్ అవార్డును డా. మృణాల్ ఇనామ్‌దార్, ఆస్పియా బీబీ, పౌలమీ ఛటర్జీ, డా. డింపీ, మంజు ఖురేషీ, డా. మీనాక్షి డి, మహియా, కమల్జీత్ కౌర్, సిమ్రంజీత్ కౌర్, రేణుక కుమారి, గుర్‌ప్రీత్ కౌర్, రాజేష్ రాణి, బల్జీత్ కౌర్, దవీందర్ కౌర్, కవిత మల్హోత్రా, మైంబ్ ఇబెచా, రచ్చనా తల్వార్, అంజు, జ్యోతి, నిషా, నేహా, సుఖేందర్ సింగ్, డా.ఉప్పు సంజీవరావు, తదితరులకు ప్రదానం చేశారు.అలాగే నేషనల్ ఐకాన్ అవార్డును మహేంద్ర సింగ్, రతిరామ్ భారతి, పవన్ శర్మ, గౌరవ్ గాబా, సుఖ్వంత్ సింగ్, డా. నందిపాటి రాజ శేఖర్ రెడ్డి, అతుల్, సురేంద్ర కుమార్ సెహగల్, సతీష్ మల్హోత్రా, ఈశ్వర్ చంద్ర ధీమాన్, సజ్జాద్ అహ్మద్ మీర్, డా. ముజమ్మిల్ ఖాన్, కేవల్ కృష్ణ శర్మ, నేత్రపాల్ సింగ్, అర్షద్ అలీ గోరియా, ముఖేష్ కుమార్, అంకుష్ గుప్తా, అంకిత్ తితోరియా, వినోద్ క్రమా, చరణ్‌జీత్ సింగ్, మనోజ్, హర్ప్రీత్ సింగ్ అరోరా, సంజీవ్, నవీన్ గోయల్, పవన్, సత్నామ్, అమన్‌దీప్, జోగిందర్ సింగ్, కుల్బునీత్ సింగ్‌లకు అందజేశారు.కార్యక్రమంలో స్పీడ్‌వే బిల్డర్స్ డైరెక్టర్ సుఖబీర్ సింగ్ జన్మదినాన్ని కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ట్రోఫీలు అందజేశారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జీవితం, దేశానికి ఆమె చేసిన సేవలపై విస్తృతంగా చర్చించగా, ఆమె కృషిని ఘనంగా స్మరించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను పుష్పగుచ్ఛాలతో స్వాగతించగా, చివరగా నరేంద్ర అరోరా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

## సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభ్రత చర్యలు

బోనకల్ ::గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ ఆదేశాల మేరకు పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, రహదారుల వెంట పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అలాగే డ్రెయిన్లలో నిలిచిపోయిన మురుగును శుభ్రం చేసి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం పనిచేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారు. ఈ పనులతో గ్రామ పరిసరాలు శుభ్రంగా మారుతున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ.. గ్రామాన్ని ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మీ వీధి కి వచ్చే పంచాయితీ ట్రాక్టర్ లోనే వేయాలని కోరారు. పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ప్రజాబాట

బోనకల్ విద్యుత్ శాఖ ఏఈఈ టి. మనోహర్

గ్రామంలో త్వరగా విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ



బోనకల్, జనవరి 06 :: గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బోనకల్ మండల విద్యుత్ శాఖ ఏఈఈ టి మనోహర్ అన్నారు. బోనకల్, మోటమర్రి గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. తద్వారా విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడా లో వోల్టేజ్ సమస్య లేకుండా చూస్తామన్నారు. అనంతరం విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా పాటించవలసిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బోనకల్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను, తద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఉప సర్పంచ్ బానోతు కొండ, ఆ శాఖ విద్యుత్ అధికారి మనోహర్ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామంలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాబాట కార్యక్రమం ద్వారా త్వరితగతిన పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, మోటమర్రి సర్పంచ్ మర్రి సురేష్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ భాగం శేషగిరిరావు, లైన్ ఇన్స్పెక్టర్లు అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, పుట్టా రవి, ఎఎల్ఎం రాజేష్, బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, పంచాయతీ ఎలక్ట్రీషన్ షేక్ దస్తగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల ఉద్భావ్ 2026 ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్న 'కంబాల'..

– ఫెస్టివల్ కార్యక్రమానికి కంబాల 2 లక్షల 25 వేలు రూపాయలు ఆర్థిక సహాయంబి



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో సంక్రాంతి సందర్భంగా బుధవారం ప్రారంభించిన ఉద్భావ్ 2026 టాలెంట్ హంట్ ఫెస్టివల్ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలుత ఆయనకు కళాశాల యువతి, యువకులు భారీ స్వాగతం పలికారు. ఫెస్టివల్ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్, సంక్రాంతి పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతి, సాంప్రదాయ కార్యక్రమాలను తిలకించారు. సంస్కృతి కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన పలువురికి విద్యార్థులకు 40 వేలు రూపాయలు నగదు బహుమతి అందజేశారు. ఈ ఉద్భావ్ 2026 ఫెస్టివల్





కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు రెండు లక్షల 25, వేలు రూపాయలు ఆర్థిక సహాయం యువతకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభగల విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. వచ్చే ఏడాది ఈ ప్రోగ్రామ్ మరింత ఘనంగా నిర్వహించుకోవచ్చని, దీనికి కావాల్సిన సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పోడు భూమి సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలి

సాగుదారుల సమస్యలను పరిష్కరించాలి



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): ఆదివాసి గిరిజన సంఘం ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధి ఆదివాసి గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సర్వే తెలంగాణ ప్రాంత ఫారెస్ట్ అధికారులు చేయడం ఆదివాసి సాగుదారులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించి సాగుదారులకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ చింతూరు ఐటీడీఏ వద్ద ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి వినతిపత్రం అందించడం జరిగినది. బుధవారం నాడు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో పట్టుచీర కన్నాపురం బురుగువాఇ లక్ష్మీపురం గ్రామాల గిరిజన ప్రజలు ఐటీడీఏ వద్ద ఆందోళన చెప్పడం జరిగినది సందర్భంగా గ్రామాలలో భూములు పట్టాలు సర్వే చేపట్టగా తెలంగాణ రాష్ట్ర భద్రాచలం ఫారెస్ట్ డివిజన్ అధికారులు ఈ ప్రాంత భూభాగం అంతా తెలంగాణ కొత్తపల్లి రేంజ్ పరిధిలోకి వస్తుందని కావున సర్వేలు నిలుపుదల చేయాలని అడ్డుకున్నారని తెలిపారు రాష్ట్ర విభజన సందర్భంలో అటవీ ప్రాంత విభజనను ఒక క్రమ పద్ధతిలో గ్రామ సరిహద్దులు రూపొందించకుండా స్పష్టత లేకుండా విభజించారని ఈ విషయం ను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించి పోడు భూము సాగుదారుల సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగినది సమస్యలతో కూడుకున్నటువంటి వినతి పత్రాన్ని ఐటీడీఏ ఏవో గారికి అందించడం జరిగినది అనంతరం గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోడుగు సాగుదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అటవీ హక్కుల చట్టాన్ని నీరుగార్చి ఆదివాసీలను వేధిస్తుందని అన్నారు ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ఏళ్లగా సాగు చేస్తూ హక్కు పత్రాలు ఇవ్వాలని దరఖాస్తులు చేసుకున్న ప్రభుత్వం సా గుదారులకు నష్టం చేసిందని తక్షణమే స్థానిక అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వం జ ఈ సమస్యపై పరిష్కారానికి కృషి చేయాలని ఆంధ్ర భూభాగంలో ఉన్న గ్రామాల భూములు తెలంగాణ రాష్ట్రానికి ఎలా విభజన సందర్భంలో కేటాయించారు సమీక్ష ద్వారా పరిష్కరించి స్థానిక ఆదివాసి రైతాంగానికి న్యాయం చేయాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో సవలం రాము, తుర్రం వెంకట్రావు, తెల్లం ధర్మయ్య సవలం రమేష్ మడక ముత్తయ్య ఇరప చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సంఘం అసోసియేషన్ జిల్లా నాయకులు సిపిఎం నాయకుడు డాక్టర్ అక్కినపల్లి కృష్ణ పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఎం శ్రేణులు



తిరుమలాయపాలెం జనవరి 7 ( నేటి శుభోదయ) : ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన డాక్టర్ అక్కినపల్లి కృష్ణ 35 సంవత్సరాల క్రితం తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చేరుకొని సుమారు 35 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పిండిప్రోలు పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించినటువంటి డాక్టర్ అక్కినేపల్లి కృష్ణ బుధవారం గుండె నొప్పి రావడంతో పుట్టాపుటిన ఖమ్మం తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు మృతి వార్త తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి రామయ్య, గ్రామ సర్పంచ్ కమల సువార్త, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి దొడ్డలింగస్వామి, రామనబోయిన రవి, చల్ల వెంకటేశ్వర్లు, పిట్టల పాపారావు, దొండేటి నిర్మల్ రావు ,పప్పుల ఉపేందర్, దొండేటి ఆనందరావు న్యాయవాది టెంకటి వెంకటేశ్వర్లు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరికిపల్లి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ చామకూరు రాజు, మాజీ ఎంపీటీసీ పులు గుజ్జు వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ మాసులైన్ మండల నాయకులు ఎడ్లపల్లి నవీన్ ప్రగతిశీల మహిళా సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన సీనియర్ జర్నలిస్టు లు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పసలాది సత్యనారాయణ, పప్పుల శ్రీనివాసరావు, మేకల రాజు, డాక్టర్ అక్కినపల్లి కృష్ణ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో లూయి బ్రెయిలీ217వ జయంతి వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 07 నేటి శుభోదయ :నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కు సమీపంలో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అందుల వనరుల కేంద్రం ఆవరణలో అంధుల జీవనజ్యోతి,అక్షర ప్రదాత,బ్రెయిలీ లిపి నిర్మాత డాక్టర్ లూయి బ్రెయిలీ217వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షమ అధికారిని రసూల్ బి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ,నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లూయి బ్రెయిలీ ఒక లిపి కాదని అందుల ఆశాజ్యోతిగా మహోన్నత మార్గానికి శ్రీకారం చుట్టారని వారు పేర్కొన్నారు.అందుల అభ్యున్నతికి అందత్వమనేది ఒక అడ్డు కాదని వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారిలో ఆత్మవిశ్వాసం కల్పించే దిశగా తన తండ్రి ప్రోత్సాహం ద్వారా లిపిని తయారు చేయడం జరిగిందని తెలిపారు.సర్వేంద్రియానం నయనం ప్రధానం అని పెద్దలు చెప్పడం జరిగిందని కళ్ళులేకున్నప్పటికీ ప్రపంచాన్ని ఏ విధంగా చూడడం అనేది ఆయన ఆలోచన ద్వారా బ్రెయిలీ లిపి లిఖించేందుకు ముందుకు రావడం జరిగిందని చెప్పారు.ఎప్పుడైతే ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ ఎవరు కూడా నిరాశ నిశ్రుహలకు గురి కాకుండా ఉండేందుకు ఆత్మవిశ్వాసం ధైర్యం ఆశ అనేది కలిగి ఉన్నప్పుడే వారు ఉన్నత స్థాయికి కచ్చితంగా ఎదగడం జరుగుతుందని తెలిపారు.అలాగే స్నేహ సొసైటీ మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి,కార్యదర్శి సిద్దయ్య,స్నేహ సొసైటీ ఉపాధ్యాయ సిబ్బంది,జిల్లా మహిళా శిశు సంక్షమ శాఖ ప్రతి ఒక్కరి సహకారంతో స్నేహ సొసైటీ దివ్యాంగ విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు.అలాగే గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకోవడం జరిగిందని తెలిపారు.సకలాంగులకు దీటుగా స్నేహ సొసైటీ విద్యార్థినీ విద్యార్థులు రికార్డులు సృష్టిస్తున్నారని చెప్పారు.అలాగే ఆగస్టు15 వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సైతం జాతీయ సమైక్యత పాటపై సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఒక గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు.అలాగే దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ కూడాను చాలామంది సైంటిస్టులుగా ఒక ఐఏఎస్,ఐపీఎస్,ప్రభుత్వ ఉద్యోగాల్లో సైతం రాణించడం జరిగిందన్నారు.ఉన్నత స్థాయికి ఎదగడానికి ఏది అడ్డు కాదని స్నేహ సొసైటీ దివ్యంగా విద్యార్థులు సైతం నిరూపిస్తున్నారని వారు అభినందించారు.ప్రతి తల్లిదండ్రులు పిల్లల్లో ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ ఉన్నతస్థాయికి ఎదిగే దిశగా ప్రోత్సాహం అందించాలని సూచించారు.ఇదిలా ఉండగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య దృష్టికి దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకురావడం జరిగింది.అందుకు అనుగుణంగా వెంటనే స్పందించిన పోలీస్ కమిషనర్ వారి సమస్యలకు అలాగే దివ్యాంగులకు ప్రజలకు ఉపయోగపడే మంచి ఆలోచన అనేది తీసుకురావడం సంతోషకరమన్నారు.అలాగే ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడినటువంటి వారు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం అధిగమించే దిశగా ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అయితే డయల్ 100 అనేది ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా దృష్టికి వచ్చేది కానీ అవగాహన లోపము మరి ఇంకా ఏ ఇతర సమస్యలు మరోసారి పూర్తిస్థాయిలో తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు.దివ్యాంగ ఉద్యోగులు గాని,విద్యార్థులు గాని ఎదుర్కొంటున్న సమస్యలు అనేది పసిగట్టి చెప్పడం ద్వారా వారి సమస్యలను తీర్చేందుకు పోలీస్ శాఖ సైతం కృషి చేస్తుందని తెలిపారు.ఏదైతే అంద విద్యార్థుల ఉన్నతి కోసం లూయి రచించిన లిపి ఆయన ఆశయాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని,కష్టపడాలని సూచించారు.అనంతరం నోటుబుక్కులను పెన్నులను పంపిణీ చేశారు.స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య అందుల వనరుల కేంద్రంలో ఉన్న వసతులు,దివ్యాంగ విద్యార్థుల ఉన్నతి కోసం కావలసిన సౌకర్యాలను జిల్లా సంక్షమ అధికారిని దృష్టికి తీసుకురావడం జరిగింది.అలాగే జిల్లా సంక్షమ అధికారి రసూల్ బి ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాల్లో రాణించడం దివ్యాంగుల ఉన్నతికి నిదర్శనం అన్నారు.అలాగే కంప్యూటర్ శిక్షణను ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి,మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి,అర్బన్ సిడిపిఓ సౌందర్య,అంద ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సాయన్న,వి సి ఈ ఏ అధ్యక్షుడు సాగర్,నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఆరోగ్య రాజు,100 నిరుద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇలియాజుద్దీన్ పాల్గొన్నారు.అంతేకాకుండా ఈ కార్యక్రమంలో సిపి సాయి చైతన్య స్నేహ సొసైటీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అంద విద్యార్థిని రజిని స్నేహ సొసైటీ పాఠశాలకు 50 వేల విలువైన క్లాస్ రూమ్ బెంచీలను విరాళంగా అందించారు.



## ఉపాధి హామీతో అభివృద్ధికి శ్రీకారం నూతన నర్సరీ ఏర్పాటు



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి :గ్రామంలో పచ్చదనం పెంపొందించి అందాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో పోమాల్ పల్లి గ్రామంలో నూతన నర్సరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఉపాధి హామీ పథకం ద్వారా నర్సరీ ఏర్పాటుకు సంబంధించిన భూమి చదును పనులను నూతన సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జేసిబీతో గ్రౌండ్ పనులు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనుంజయ్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత జంగయ్య పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ..ప్రజల అవసరాలకు తగ్గట్లుగా గ్రామంలో వసతులు, అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఇకపై గ్రామాభివృద్ధి పనులు పాలకవర్గం ఆధ్వర్యంలో సమగ్రంగా అమలు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు వరలక్ష్మి రోషయ్య యాదవ్, అనుమగళ్ల రాములమ్మ బాలయ్య, దాసరి యాదమ్మ నర్సింలు, చాకలి అనిత కృష్ణయ్య, నిదురం జంగయ్య యాదవ్, మీసాల జంగయ్య పాల్గొన్నారు.

## సంక్రాంతి కానుకగా మల్లాపూర్ గ్రామ మహిళలకు ఇందిరమ్మ చీరలు

మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి

మహిళలకు చీరలు పంపిణీ చేసిన మల్లాపూర్ గ్రామ సర్పంచ్ తో పాటు పాలకవర్గం



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని మల్లపురం గ్రామపంచాయతీ పుట్టింటి కానుకగా మహిళలకు ఇందిరమ్మ చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందని మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి అన్నారు.బుధవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి పాలకవర్గంతో కలిసి మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వరూప,వార్డు సభ్యులు అక్కి వరుణ్ గౌడ్ పవిత్ర జయేందర్ రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, పాపిరెడ్డి,చిర్ర రాజు,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెదపారుపూడి డీప్యూటీ ఎండివో వంగా వంశీ ఖాతాలో మరోసత్కారం



గుంటూరు, జనవరి 7 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ): వ్యాఖ్యాతగా తన మాటల చాతుర్యంతో సభను ఓలలాడించే సత్తా, మాటలలో తనదైన సైలిలో సభికులను ముగ్ధులను చేసే వ్యాఖ్యాతగా అందరి నోట్లో నానే వ్యక్తికి అరుదైన గౌరవం దక్కడం అభినందనీయం.గుంటూరు లో ఈనెల 3,4,5 తేదీలలో జరిగిన 3 వ ప్రపంచ తెలుగు మహాసభలలో డాక్టర్ నందమూరి తారక రామారావు ప్రధాన వేదిక పై వ్యాఖ్యాత గా అత్యంత సమర్ధవంతంగా వ్యవహరించిన వంగా శ్రీనివాస్ (వంశీ)కి సమాపనోత్సవ సభలో ఘన సత్కారం లభించింది. రాష్ట్ర శాసనసభాధిపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు, హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ బి. కృష్ణ మోహన్, అధికార తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ల చేతుల మీదుగా ఈ సత్కారం జరిగింది.తన స్పష్టమైన ఉచ్చారణ, చక్కనైన భాష, అనర్గళ గంభీర గళ విన్యాసం, చూడచక్కని ఆహార్యం లతో మూడురోజులు వేదిక పై వ్యాఖ్యాతగా వ్యవహరించిన వంశీ తీరు ఆహూతులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ తనకు ఈ అరుదైన అవకాశం ఇచ్చి ప్రోత్సహించిన ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు, అంతర్జాతీయ గజల్ గాయకులు మాస్ట్రో డా. గజల్ శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గుడివాడ లోని పలు కళా, సాహితీ సంస్థలు ఈ సందర్భంగా వంశీ కి అభినందనలు తెలిపాయి.

## రంగవల్లులు మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకత ను వెలికి తీస్తాయి.. గణేష్ ముదిరాజ్

మియాపూర్ నేటి శుభోదయ ప్రతినిధి : రంగవల్లులు మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకత ను వెలికి తీస్తాయనీ మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు.మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలనీ, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మక్త లోని లక్ష్మీ వెంకటనగర్ లో గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహిళలకు రంగువల్లుల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయనీ,. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.. ఈ పోటీలలో ప్రథమ బహుమతి శిరీష, ద్వితీయ సత్యదేవి, తృతీయ బహుమతి ప్రసన్న లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, కాలని వాసులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలోనే గ్రామాలు, పట్టణాల సమగ్రాభివృద్ధి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆత్మీయ సమావేశం ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు. భారత దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సాకారం చేసే విధంగా పాలన చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. కేసీఆర్ పాలనలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందాయి అని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఖమ్మంలో కేటీఆర్ బైక్ ర్యాలీ కి అపూర్వ స్పందన వచ్చిందన్నారు. ఖమ్మం జిల్లాలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ముగ్గురు మంత్రులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన మన నాయకులు, కార్యకర్తలు వీరుల్లా పోరాడి మన సర్పంచ్ అభ్యర్థులు ను గెలిపించారన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కొన్ని చోట్ల బీఆర్ఎస్ మద్దతు దారులు గెలిస్తే మరల రీకౌంటింగ్ లు పెట్టి అధికార పార్టీ ఇబ్బందులుకు గురి చేసారని నామ అన్నారు. మంత్రి పదువులు శాశ్వతం కాదని, పుట్టిన నాటి నుండి మంత్రులుగా లేరు అలా అని చచ్చే వరకు ఎవరు మంత్రులు కూడా ఉండరన్నారు. జిల్లా లో ఉన్న మంత్రులు ఎన్ని రాజకీయాలు చేసి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఇబ్బందులకు గురి చేసిన వారిపై పోరాడి పార్టీ జెండాను గులాబీ శ్రేణులు నిలబెట్టారని తెలిపారు. అధికార అండతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. గత పదిహేడవ లోకసభ లో తాను ఎంపీగా, లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా ఉన్నప్పుడు కేసీఆర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ సమావేశాలను స్థంబింపజేసి రాష్ట్రానికి సరిపడా యూరియా ను తీసుకువచ్చామని కేసీఆర్ పాలనలో ఏనాడు రైతన్నలు యూరియా కోసం ఇబ్బంది పడలేదన్నారు. కేసీఆర్ ముందు చూపుతో రైతులు ఎరువులు విషయం లో కానీ విద్యుత్ విషయం లో కానీ ధాన్యం కొనుగోలు విషయం లో కానీ ఎక్కడ ఇబ్బందులు పడలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి, సంక్షమం పరుగులు పెట్టాలంటే కేసీఆర్ పాలన రావాలని ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డ, రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు,హరిప్రియ, చంద్రావతి, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ మార్కెట్ చైర్మన్ గుండాల కృష్ణ, మాజీ గ్రంధాలయ చైర్మన్ లు ఖమర్, ఉమా మహేశ్వరరావు, దిండిగల రాజేందర్, నాయకులు బొమ్మెర రామ్మూర్తి, ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, ఉద్యమకారులు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తానని హామీ



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి:మండల పరిధిలోని లేమామిడి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా మాండ్ల నరసింహను నియమించారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాండ్ల నరసింహకు నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు.అనంతరం మాండ్ల నరసింహ మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సేకరించి పార్టీ ఉన్నత నాయకత్వం దృష్టికి తీస్కుళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దిద్దెల రఘుపతి, టింగిరికార్ కిషన్, కావాలి వెంకటేష్తో పాటు పలువురు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షునికి అభినందనలు తెలిపారు.

## బూరుగుపూడి 'కంటే సత్తిబాబు'ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా ..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు కంటే సత్తిబాబుని మాజీ శాసనసభ్యులు, వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా బుధవారం పరామర్శించారు. కంటే సత్తిబాబు మావయ్య తొర్రెడు మాజీ ఎంపీటీసీ దండమూడి భవాని భర్త 'దండమూడి భాస్కరరావు' ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా బూరుగుపూడి గ్రామంలోని కంటే సత్తిబాబు స్వగృహానికి విచ్చేశారు. సత్తిబాబును మరియు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి నాయకులు కొండపల్లి దుర్గారావు, జిల్లా రైతు అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ కంటే వినయ్ తేజ, కోరుకొండ మండల వైసీపీ నాయకులు, బూరుగుపూడి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## యూరియా కొరత భయం వద్దు రైతులకు భరోసా ఇచ్చిన వ్యవసాయ శాఖ



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి :కేశంపేట మండలంలో యూరియా లభ్యతపై రైతుల్లో నెలకొన్న అపోహలను నివృత్తి చేసేందుకు వ్యవసాయ శాఖ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. షాద్‌నగర్ వ్యవసాయ సంచాలకులు రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల లైసెన్సు కలిగిన డీలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా సకాలంలో యూరియా సరఫరా జరుగుతుందని, అధీకృత డీలర్ల వద్ద అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. పంట అవసరాన్ని బట్టి మాత్రమే యూరియాను వినియోగించాలని, అధిక మోతాదు వల్ల నేల సారవంతత తగ్గి దిగుబడులు ప్రభావితమవుతాయని హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువుల పంపిణీకి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నేటి శుభోదయ2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్





తిరుమలయపాలెం జనవరి 7 (నేటి శుభోదయ) :తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సై కూచిపూడి జగదీష్ నేటి శుభోదయ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న అధికారులు, ఎస్సై కూచిపూడి జగదీష్, తిరుమలాయపాలెం మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పసలాది సత్యనారాయణ, గాదరి వెంకన్న నేటి శుభోదయ మండల రిపోర్టర్, కానిస్టేబుల్ రామ్మూర్తి, మద్దెల పల్లి మార్కెట్ డైరెక్టర్ జడల నగేష్, మందడి ఇజ్రాయిల్, గొర్రెపాటి రమేష్, గొర్రెపాటి వీరస్వామి, తిరుమలాయపాలెం మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ సభ్యులు, శ్రీశైలం, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## టైర్ పేలి మినీలారీ బోల్తా



రాజేంద్రనగర్ నేటి శుభోదయ: టైర్ పేలి మినీ లారీ బోల్తా పఅబశ్రీశ్రీడిన సంఘఅబశ్రీశ్రీటఅబశ్రీశ్రీన రాజేంద్రఅబనగఅబశ్రీశ్రీర్ సఅబర్కిల్ శివ అబశ్రీశ్రీరాంపఅబల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివఅబరాల ప్రఅబశ్రీశ్రీకారం.. రాజేంద్ర అబనఅబగఅబర్ సఅబశ్రీశ్రీర్కిల్ అరాంఘర్ నుంచి అత్తాపూర్ వైపు వెళ్తున్న ఓ మినీ లారీ శివరాంపల్లి వద్ద టైరు పేలి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగనప్పటికీ డ్రైవర్ స్వల్ప గాయాలకు గురఅబశ్రీశ్రీయ్యాడు. బుధవారం ఉదయం అరాంఘర్ నుంచి ఇటుక లోడుతో వెళుతున్న మినీ లారీ శివరాంపల్లి పీవీఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 289 వద్దకు రాగానే టైరు పేలి బోల్తా పడింది. అదృష్టవశాత్తు ప్రమాదం జరిగిన సమయంలో ఇతర వాహనాలు ఏవి లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ఈ ప్రమాదం తెలుసుకున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు రోడ్డుపై పడిన ఇటుకలను జిహెచ్ఎంసికి సంబంధించిన జెసిబి సహాయంతో రోడ్డుపై నుంచి తొలగించారు. ఈ ప్రమాదంతో కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించింది.

## తలకొండపల్లి మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,



నేటి శుభోదయ: రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ జన్మదినం సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ బుధవారం తలకొండపల్లి ప్రీమియర్ లీ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,మాజీ జెడ్పిటిసిలు, సర్పంచులు, ఉప్పల ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ పేర్లు నమోదు చేసుకున్న టీంల ఆటగాళ్లు ఉదయం 9 గంటల వరకి గ్రౌండ్లో ఉండగలరు.ఆటగాళ్లకు బోజన సదుపాయం కలదు.గెలిచిన ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇవ్వడం జరుగుతుందని, అడగల సమయస్ఫూర్తితో ఎంపైర్ నిర్ణయం మేరకు ఆటగాళ్లు కట్టుబడి ఉండాలని ఆటోలో గెలుపు ఓటమిలో సహజమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిసమాప్తమవుతుంది.

## ఎస్సై ప్రణయ్ కుమార్ చేతుల మీదుగా యూనిక్ విద్యార్థుల ఘన సన్మానం



షాద్ నగర్, నేటి శుభోదయ ప్రతినిధి :నాలుగో నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్2026లో యూనిక్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపుతూ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. పటాన్ చెరువు మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో లక్ష్యం షూటోకాన్ కరాటే అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో, కుంగ్ ఫు మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్‌లీ) శిక్షణలో పాల్గొన్న ఆకాంక్ష, దేవాన్ష్ అద్భుత ప్రదర్శనతో గోల్డ్ సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్నగర్ ఎస్సై ప్రణయ్ కుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్‌తో కలిసి విజేతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుంగ్ ఫు మాస్టర్ అహ్మద్ ఖాన్‌ను కూడా ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో బాలరాజ్ మాస్టర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిసిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); పోలవరం ప్రాజెక్ట్ పర్యటన అనంతరం తిరుగు ప్రయాణంలో రాజమహేంద్రవరం (మధురపూడి) విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం సాయంత్రం విమానాశ్రయలో కొద్దిసేపు చంద్రబాబుతో ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆత్మీయంగా మాట్లాడారు. పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ కూడా చంద్రబాబు ను కలిసిన వారిలో ఉన్నారు. అలాగే ఇంకా పలువురు ముఖ్య నేతలు, జిల్లా అధికారులు ఉన్నారు.

# నేటి నుంచి 'ఆవకాయ్ - అమరావతి సినిమా, కళా, సంస్కృతి, సాహిత్యోత్సవం' ప్రారంభం

రాష్ట్ర పర్యాటక శాఖ, టీమ్ వర్క్స్ ఆర్ట్స్ సంయుక్త నిర్వహణలో 3 రోజుల పాటు ఆవకాయ్ అమరావతి ఉత్సవాలుతెలుగు సినిమా, సాంస్కృతిక, కళా, సాహిత్య వైభవాన్ని ప్రపంచానికి చాటడమే లక్ష్యంగా విజయవాడలోని పున్నమి ఘాట్, భవాని ద్వీపంలో సర్వాంగ సుందరంగా వేడుకలు కనువిందు చేయనున్న సినిమా ప్రదర్శనలు, సాహిత్య చర్చలు, కవితా పఠనాలు, సంగీతం, నృత్యం, నాటకాలు, వర్క్ షాప్ లు, సాంస్కృతిక భాషణలు, ఆధునిక కళా ప్రదర్శనలు సందర్శకులకు ప్రవేశం ఉచితం..ప్రేక్షకులు ఆన్ లైన్ వేదికగా షీఎ లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించన

మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో ఏర్పాట్ల ప్రక్రియ దిగ్విజయంగా పూర్తి చేసిన పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, అధికారులు







విజయవాడ, జనవరి 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) :విజయవాడ నగరం అద్భుతమైన కళా సంబరానికి ఆతిథ్యం ఇచ్చేందుకు ముస్తాబైంది. సాహిత్యం, కళాకారులు, సాంస్కృతిక సంప్రదాయాలకు నిలయంగా విరాజిల్లుతోన్న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఘనమైన వారసత్వాన్ని, భాషా ప్రాభవాన్ని, కళా వైభవాన్ని జరుపుకోవడానికి 'ఆవకాయ్ - అమరావతి సినిమా, సంస్కృతి, సాహిత్యోత్సవం' సిద్ధమైంది.సీఎం నారా చంద్రబాబు నాయుడు చొరవతో, మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో రాష్ట్ర పర్యాటక శాఖ, 'టీమ్‌వర్క్ ఆర్ట్స్' సంయుక్తంగా తెలుగు సినిమా, సాంస్కృతిక, సాహిత్య వైభవాన్ని ప్రపంచానికి చాటడమే లక్ష్యంగా విజయవాడ వేదికగా కృష్ణా నది తీరాన ఉన్న పున్నమి ఘాట్ మరియు భవానీ ఐలాండ్ లో జనవరి 8 నుండి ఆవకాయ్ అమరావతి ఉత్సవాలు 3 రోజుల పాటు(జనవరి 10 వరకు) ప్రజలను కనువిందు చేయనున్నాయి. సినిమా ప్రదర్శనలు, సాహిత్య చర్చలు, కవితా పఠనాలు, సంగీతం, నృత్యం, నాటకాలు, వర్క్ షాప్ లు, సాంస్కృతిక భాషణలు, ఆధునిక కళా ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగనుంది. సందర్శకులకు ప్రవేశం ఉచితం..మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, అధికారులు ఏర్పాట్లను దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్, ఎండి ఆమ్రపాలి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, టీం వర్క్స్ ఆర్ట్స్ ప్రతినిధి సయ్యద్ శ్యామ్స్ జావిద్ తదితరులు పున్నమి ఘాట్, భవాని ఐలాండ్ లలో పర్యటించి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా హౌస్ బోట్లు, రొమాంటిక్ ఫ్లోట్ అండ్ డైన్ ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రయల్ రన్ గా ప్రారంభించిన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నదీ తీరాల్లో ఈ తరహా హౌస్ బోట్స్ ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్మన్నారు. సాంకేతికతతో కూడిన ఆర్థిక వృద్ధిని సాధిస్తూనే, రాష్ట్ర సంస్కృతిని కాపాడుకోవాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టికి ఈ ఉత్సవం ఒక నిదర్శనమని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్ లో సినిమా, సాహిత్య రంగాలకు చెందిన దిగ్గజాలు, ప్రపంచవ్యాప్త కళాకారులు పాల్గొననున్నారు. ప్రధానంగా హెరిటేజ్ వాక్ తో పాటు ఘాట్ ఫెర్రీ ప్రయాణం, ఫుడ్ ఫెస్టివల్ తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రముఖ గాయకులు జావేద్ అలీతో సంగీత కచేరి ఉండనుంది. వైవిధ్యభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు, సినిమా చర్చలు మరియు సాహిత్య గోష్టులు సందర్శకులను అలరించనున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రం సాధించిన పురోగతిని, సాంస్కృతిక మూలాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ వేదికను రూపొందించడం విశేషం. మూడు రోజుల పాటు జరిగే ఆవకాయ్ అమరావతి ఉత్సవానికి సందర్శకులు భారీ సంఖ్యలో హాజరుకానున్న నేపథ్యంలో పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ పకడ్బందీ ఏర్పాట్లు జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్ల ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. నిర్వాహకులు సందర్శకులకు ప్రవేశం ఉచితంగా కల్పించారు. ఈ సందర్భంగా ఉత్సవాన్ని విజయవంతం చేయాలని పర్యాటక శాఖ పిలుపునిచ్చింది. జనవరి 8 సాయంత్రం 4.45 గం.లకు భారీ తోలుబొమ్మలాట, డ్రమ్స్ ప్రదర్శనతో ప్రారంభోత్సవం ఊరేగింపు కార్యక్రమం జరుగుతుంది. అనంతరం జమ్మెర్స్ వారిచే సంగీత ప్రదర్శన, పున్నమి ఘాట్ దగ్గర హారతి కార్యక్రమం ఉంటుంది. ఒమాజియో పెర్ఫార్మింగ్ కంపెనీ వారి హర్ ఫ్రేమ్స్, హర్ ఫైర్ కార్యక్రమం ఉండనుంది. అనంతరం 7.50 గం.లకు ముఖ్య అతిథులతో ఉత్సవం ప్రారంభం అవుతుంది. కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, యూరోపియన్ యూనియన్ రాయబారి హెచ్.ఇ.హెర్వే డెల్ఫిన్, టీమ్ వర్క్ ఆర్ట్స్ పాలనాధికారి సంజయ్ కె. రాయ్ పాల్గొననున్నారు. ఆ తర్వాత రాత్రి 8.30 నుండి 10 గం.ల వరకు ప్రేమ కథ సంగీత నాటకంతో తొలిరోజు కార్యక్రమం ముగుస్తుందన్నారు.రెండవ రోజు(జనవరి 9) ఉదయం 11 గం.ల నుండి భవానీ ఐల్యాండ్ లో, సాయంత్రం 5 గం.ల నుండి పున్నమిఘాట్ లలో వేడుకలు జరుగనున్నాయి. భవానీ ద్వీపంలో సినిమాల్లో ప్రతినాయకుల పాత్రపై జరిగే చర్చలో ఎస్.హుస్సేన్ జైదీ, యండమూరి వీరేంద్రనాథ్, సుధీర్ మిశ్రాలు పాల్గొంటారు. అదే విధంగా తుహోన్ ఆదిత్యరాయ్ తో మార్షల్ ఆర్ట్స్ పై శిక్షణా శిబిరం నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గం.లకు భారతీయ పురాణాలు, కథ చెప్పే విధానంలో పరిణామక్రమం అంశంపై బ్రీం, కస్తూరి మురళీకృష్ణ,సంజీవ్ పస్రిచా, మొతాలీ అనురాధలు సంభాషిస్తారు. ప్రముఖ నగాడా వాయిద్యకారులు నాథులాల్ సోలంకితో గడా శిక్షణా శిబిరం నిర్వహించబడుతుంది. మధ్యాహ్నం స్టోరీ అవర్ యూకే వారిచే సంగీత, మాటలతో సార్వత్రిక కథలపై కథా కాలక్షేపం నిర్వహించనున్నారు. ప్రముఖ తోలుబొమ్మలాట కళాకారుడు షమీమ్ తో తోలుబొమ్మల తయారీలో శిక్షణ ఉంటుంది. ఓటీటీ యుగంలో సినిమా అంశంపై లీనా యాదవ్, శిబశిష్ సర్కార్, సౌగుట ముఖర్జీ, సుప్రియ యార్లగడ్డ, సునీల్ చైనాని, శ్రీరూపా మిత్ర చర్చిస్తారు. ప్రఖ్యాత ఫ్రెంచ్ నృత్య కళాకారులు గిల్లెస్ చుయెన్ తో డాన్స్ శిక్షణా శిబిరం నిర్వహిస్తారు. నవల నుండి సినిమా వరకు వల్లి పద్మాంజలితో యండమూరి వీరేంద్రనాథ్, ఎ.కోదండరామిరెడ్డి సంభాషిస్తారు. అనంతరం సాయంత్రం గం.ల నుండి పున్నమిఘాట్ లో చందన బాల కళ్యాణ్ గారెచే కర్ణాటక, అధ్యాత్మిక సంగీత విభావరి జరుగనుంది. ఆ తర్వాత వనశ్రీ రచించిన 'రస' ఐక్యం కూచిపూడి నృత్యం నాటకీయ కథ ప్రదర్శించబడుతుంది. శ్యామ్ రక్షంద జలీల్ తో ప్రియ సారయ్యా, శేఖర్ రావ్జాని, కాసర్ల సంభాషణ, ప్రియ సరైయ లతో సినిమాల్లో సంగీతం, కవిత్వం అంశంపై చర్చ జరగనుంది. అనుభూతినిచ్చే ముషైరా పై అజర్ ఇక్బాల్, ఇక్బాల్ అష్హర్, ఖుష్బీర్ సింగ్ షాద్, డా. నుస్రత్ మెహదీ, పాయల మురళీకృష్ణ, పాపులర్ మెరతి, సైఫ్ నిజామి, సర్దార్ ఖలీమ్ లు చర్చించనున్నారు. అనంతరం ఆజ్ రంగ్ హై కె.శ్రీనివాసరావు, ఆచార్య జయప్రద, ఆచార్య తడకమళ్ల విజయ్ కుమార్ లచే సంగీత విభావరి ఉండనుంది.మూడవ రోజు(జనవరి 10) కథా కాలక్షేపం తో పాటు నీటిపై రాతలు అంశంపై తెలుగులో కథ చెప్పే కళశ్రీ కరుణతో బ్రీం, సన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డితో చర్చా కార్యక్రమం ఉంటుంది.సినిమా మరియు పాత్రికేయ వృత్తి అంశంపై చల్లా భాగ్యలక్ష్మీతో వర ముళ్లపూడి, వడ్డి ఓం ప్రకాష్ నారాయణల మధ్య సంభాషణ ఉంటుంది. తెలుగు సాహిత్యం, సినిమా వైభవంపై మోతాలీ అనురాధతో కస్తూరి మురళీకృష్ణ, మామిడి హరికృష్ణ, శ్రీపతి వర్మ వేదాంతం ల మధ్య సంభాషణ ఉంటుంది. అనంతరం పదాలకు సరిహద్దులు లేవు అనే అంశంపై చర్చ ఉంటుంది. సాయంత్రం పున్నమి ఘాట్ లో చౌరస్తా వారిచే సంగీత ప్రదర్శన,టి.డి జనార్ధన్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, బుర్రా సాయిమాధవ్, తేజస్వి పొడపాటి చేతుల మీదుగా నట సార్వభౌమ ఎన్టీఆర్ నట విశ్వరూపానికి నివాళులు అర్పించే కార్యక్రమం జరుగనుంది. ఆ తర్వాత ప్రేమ కథా సంగీత నాటకం ప్రదర్శన అనంతరం 9 గం.లకు ఉత్సవం ముగుస్తుంది.పున్నమి ఘాట్ లో రాత్రి 11 గం.లకు కార్యక్రమం పరిసమాప్తమవుతుంది.

## అమ్మపాలెం రెవిన్యూ లో భారీ అవకతవకలు 25 ఎకరాల లో రెండు రెవిన్యూ గ్రామాలలో ఉన్న మాతృక భూమి కబ్జా

ఇరిగేషన్ శాఖ ను సైతం తప్పు దోవ పట్టించ్చిన వైనం

పెద్ద మొత్తం లో చేతులు మారిన నల్ల ధనం

క్షేత్ర స్థాయిలో ఒప్పందాలే కారణమా



भारतीय गैर न्यायिक
एक सौ रुपये Rs. 100 ONE HUNDRED RUPEES
रु. 100
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA
BK 973280
M/S AADHAAR BUILDERS AND INFRASTRUCTURE LLP Represented by SHAIK JANIMIYA
M/S VISWA HOUSING ESTATES (Regd.No. 59 of 2023) Represented By BADDULA CHANDRASHEKHAR
Development Agreement Cum Irrevocable General Power Of Attorney
Managing Partner

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అమ్మపాలెం రెవిన్యూ గ్రామ పరిధిలో 25 ఎకరాల వెంచర్ లో అన్ని అక్రమాలే జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. కోర్ట్ లో కేసు, స్టే ఉన్నప్పటికీ డీటీసీపీ ఫైల్ ను హైదరాబాద్ కార్యాలయానికి పంపించారు. ఆ భూమి లో కొంత మేర కెనాల్ ఉన్నప్పటికీ ఎన్ ఓ సి జారీ చేశారు. నిబంధనలు అన్నిటిని తుంగలో తొక్కి మరి ఎన్ ఓ సి లు ఇచ్చారు. ఇదంతా పై అధికారులకు తెలుసో లేదో కానీ అందరికి అంతా తెలుసు అని కింది స్థాయి అధికారులు చెప్పడం కొస మెరుపు. ఇదిలా ఉండగా ఓ ఇద్దరు బిల్డర్ లు కలిసి నల్ల ధనం కోట్లల్లో చేతులు మార్చు కున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనికి ఆధారం ఒక డాక్యుమెంట్ కూడా సోషల్ మీడియా లో చక్కర్లు కొడుతుంది. ఇన్ని కోట్ల రూపాయల విలువైన భూములను మింగిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మీనా మీసాలు లెక్కిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## ఘనంగా లూయీస్ బ్రెయిలీ జయంతి వేడుకలు




ఇబ్రహీంపట్నం, జనవరి 7 ( నేటి శుభోదయ) : అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని తట్టి అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా లూయీ బ్రెయిలీ యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి జగదీష్, తట్టి అన్నారం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దృష్టి లోపితుల జీవితాల్లో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిన బ్రెయిన్ లిపి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బ్రెయిలీ లిపి ద్వారా లక్షలాది దృష్టి లోపితులు విద్యను అభ్యసించి స్వావలంబన సాధించారని తెలిపారు. విద్యార్థులు లూయిస్ బ్రెయిలీనీ స్ఫూర్తిగా తీసుకొని చదువులో రాణించాలని సూచించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చునీ అన్నారు. విద్యార్థులు లూయిస్ బ్రెయిలీని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రత్యేక విద్యా భోధకులు ఏ.నారాయణ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రమేష్, పీఆర్టీయూ మండల కార్యదర్శి మహేందర్ రెడ్డి, మురారి, ఉపాధ్యాయ బృందం, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నెర్రపల్లి గ్రామంలో పాలకవర్గం మొదటి గ్రామసభ.



ఇబ్రహీంపట్నం, జనవరి 7 ( నేటి శుభోదయ) : విడతల వారీగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ ఓర్సు హేమలత శ్రీహరి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామంలో పాలకవర్గం నూతనంగా ఎన్నికైన అనంతరం మొట్టమొదటి గ్రామసభ నూతన సర్పంచ్ ఓర్సు హేమలత శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఇట్టి గ్రామసభలో పారిశుద్ధ్యం, త్రాగునీరు, వీధిదీపాలు, ఉపాధి హామీ పనులు, ప్రజా సంక్షేమ పనులు పథకాలు, పెన్షన్స్, గృహజ్యోతి ఇందిరమ్మ ఇళ్లు వివిధ రకాల అంశాలపై చర్చించి తీర్మానం చేశారు. ప్రధానంగా గ్రామంలో సెల్ ఫోన్ సిగ్నల్ సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఓర్సు హేమలత శ్రీహరి మాట్లాడుతూ... సెల్ ఫోన్ సిగ్నల్ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ప్రధానంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు వీధిలైట్లు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతానని చెప్పారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు పద్మ, అఖిల, రేణుక, బాలయ్య, అరుణ్ కుమార్, శ్రీధర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, అంగన్వాడీ టీచర్ అమరావతి, ఆశా వర్కర్ సంతోష, హెచ్ఎం మాధవరెడ్డి, కారోబార్ సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాఅంగన్‌వాడీ పోషణ అభియాన్ కార్యక్రమం పిల్లలు, గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి ముత్తారం సర్పంచ్ సుదాటి రవీందర్ రావు




ముత్తారం:నేటి శుభోదయ-07 :ముత్తారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం,అన్నప్రాసన చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారులు,గర్భిణులు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ సూపర్వైజర్ స్వప్న ఆధ్వర్యంలో నూతన అంగన్‌వాడీ లెవెల్ మానిటరింగ్ అండ్ సపోర్ట్ కమిటీని(ఏఎల్ఎంఎస్) నియమించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అమ్ము లావణ్య,ఉప సర్పంచ్ అమ్ము రజిత-శ్రీనివాస్,వార్డు సభ్యులు పింగళి మౌనిక-సురేందర్ రెడ్డి, మొగిలి ప్రశాంత్,పంచాయతీ కార్యదర్శి నరేష్,అంగన్‌వాడీ టీచర్లు సత్యవతి, సుజాత,సుమతి,సి.ఏ అనిత,ఆశా వర్కర్ స్రవంతి, వీఓఏ స్వప్న,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజానగరం నియోజకవర్గం గ్రామాల్లో ముందే వచ్చిన సంక్రాంతి శోభ..!!

నియోజకవర్గంలో జోరుగా 'పల్లె పండుగ వారోత్సవాలు' 2.0 ద్వారా రూ. 100 కోట్ల అభివృద్ధి.

రూ. 1.2 కోట్లతో నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభించిన ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..

- ప్రజా సంక్షేమమే లక్ష్యం.. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం.. ఎమ్మెల్యే 'బత్తుల'




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (పల్లె పండుగ ప్రోగ్రాం) కింద రూ 1. 2 కోట్ల రూపాయల వ్యయంతో రాజానగరం మండలం శ్రీరామపురం గ్రామంలో నిర్మించిన రోడ్లను బుధవారం రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, సెంట్రల్ అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ నీరుకొండ వీరన్న చౌదరి, సీనియర్ నాయకులు కడలి వెంకటేశ్వరరావు, డా. అడపా శ్రీనివాస్, ప్రభుత్వ అధికారులు, జనసేన, తెలుగుదేశం, బీజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ కే టి ఆవాస ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



విజయవాడ, నేటి శుభోదయ ::: విజయవాడ ఎస్ కె టి వాసప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కురువెళ్ళ వంశీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి మంటలు రంగోలీ పోటీలు సాంస్కృతిక ఆటలు సాంప్రదాయ భోజనంతో కూడిన అద్భుతమైన పొంగల్ సంబరాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు ఓపెన్ ప్రాంగణం ఒక చిన్న ఊరి బాటల పండుగ వాతావరణంలో కళకళలాడుతూ సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన మల్లాపురం తండ సర్పంచ్ మీనాక్షి దశరథ నాయక్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 07 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తండా గ్రామీణ మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన మల్లాపురం తండా సర్పంచ్ మీనాక్షి దశరథ నాయక్ మహిళలకు చీరలు పంపిణీ చేసిన మల్లాపురం సర్పంచ్ ఇందిరమ్మ చీరలు ప్రభుత్వం పంపిణీ చేస్తుందని మల్లాపురం తండ సర్పంచ్ పాలకవర్గం డిప్యూటీ సర్పంచ్ శంకర్ నాయక్ మాజీ సర్పంచ్ రవి నాయక్ చేగూర్ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ పంతు నాయక్ రాకే తండా మోహన్ తండావాసులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## డొంకేశ్వర్‌లో ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్






జనవరి 07 నేటి శుభోదయ డొంకేశ్వర్ :గ్రామంలో నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని ఎమ్మార్వో నరేష్,సర్పంచ్ అనిత శ్రీనివాస్ లు ప్రారంభించారు.నూతన మండల పరిధిలోని ప్రజలు ఇప్పటివరకు ఆధార్ సేవల కోసం ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వచ్చేది,ఇప్పుడు డొంకేశ్వర్ లోనే ఆధార్ నమోదు,సవరణలు,బయోమెట్రిక్ అప్డేట్లు వంటి సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.ప్రజలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఆర్వో నరేష్ కోరారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ అనిత శ్రీనివాస్,ఉప సర్పంచ్ దడిగే సాయన్న,వీడిసి క్యాషియర్లు కల్లెం మహిపాల్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించే లక్ష్యం తో ప్రతి కార్యకర్త పనిచేయాలి డాక్టర్ మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 07 డిసెంబర్ :వికారాబాద్ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో ఒకే గళంగా పనిచేయాలన్న ఆకాంక్షను డాక్టర్ మెతుకు ఆనంద్ గారు వ్యక్తం చేశారు. కొంపల్లి గ్రామంలో జరిగిన 12వ వార్డు పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఒక్కో కార్యకర్త బాధ్యతగా, ఆత్మీయంగా పార్టీ కోసం కృషి చేయాలన్నారు.పార్టీకి అంకితభావం, ప్రజల్లో విశ్వాసం పెంచేలా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో గోపాల్ ముదిరాజ్, ప్రభాకర్ రెడ్డి, సుభాన్ రెడ్డి వంటి పట్టణ నాయకులతో పాటు గ్రామస్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా బీఆర్ఎస్ పార్టీ శక్తిని మరోసారి నిరూపించాలన్న అవసరం ఉందని డాక్టర్ ఆనంద్ గారు హృదయపూర్వకంగా సూచించారు.

## పెన్షనర్లను కన్నీరు పెట్టించడం ప్రభుత్వానికి మంచిది కాదు

## పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి మధు




ఖమ్మం, నేటి శుభోదయ :గత 20 నెలలకు పైగా పెన్షనర్లకు బకాయిలు మంజూరు కాక మానసిక క్షోభకు గురవుతున్నారని, వీరిని కన్నీరు పెట్టించడం ప్రభుత్వానికి అంత మంచిది కాదని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ పెన్షనర్ల అసోసియేషన్ ( పి ఆర్ పి ఏ ) రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి మధు పేర్కొన్నారు. ఖమ్మంలో పిఆర్టియు భవన్లో బుధవారం జరిగిన జిల్లా ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పెన్షన్ బకాయిలను, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలని మధు కోరారు. గత ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 95 శాతం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తమ వంతు పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి ఉద్యోగులకు డిఏలు, పెండింగ్ బిల్లులు చట్టబద్ధంగా ఇవ్వాల్సినవే అయినప్పటికీ జీతాలు ఇవ్వటానికి ఇబ్బందులు పడుతున్నట్టు చెప్పటాన్ని ఆయన ఆక్షేపించారు. ఎన్నికల ముందు ఒక మాట.. ఎన్నికల తరువాత మరో మాట చెప్పటం పాలకులకు అలవాటుగా మారిందన్నారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల వెంకట నర్సయ్య మాట్లాడుతూ తాము కాంట్రిబ్యూషన్ ఇస్తామన్నా కమిటీల పేరులో హెల్త్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. పెన్షన్ బకాయిలు మంజూరు కాక రాష్ట్రవ్యాప్తంగా 40 మంది పెన్షనర్లు చనిపోయిన ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం పై ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు కట్టా శేఖర్ రావు, మాజీ అధ్యక్షులు గంగవరపు శంకరయ్య, కె వి ఎస్ చలపతిరావు మాట్లాడుతూ తక్షణం గ్రీన్ ఛానెల్ ను ఏర్పాటు చేసి పెన్షన్ బకాయిలను తక్షణం ఏక మొత్తంలో విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంఘ బాధ్యులు యలమద్ది వెంకటేశ్వర్లు, నంబూరి కనకదుర్గ, మీ కొండల్ రావు, ఎం సీతారామయ్య, సాదు లక్ష్మణరావు, గజేంద్రుల నాగేశ్వరరావు, కవుటూరి వెంకటేశ్వరరావు, సైదయ్య, ఎం కాంతారావు, హమీర్, వి జగన్, జయమ్మ, రత్నమాల, సుమతి తదితరులు పాల్గొన్నారు.



## అసాధారణ ప్రతిభ కనబరిచిన వికారాబాద్ పోలీస్ అధికారులకు ఉత్తమ సేవా పతకాలు







నేటి శుభోదయ వికారాబాద్ 07 జనవరి: శంతిభద్రతల పరిరక్షణలో మరియు విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన వికారాబాద్ జిల్లాకు చెందిన ఐదుగురు పోలీస్ అధికారులను ప్రభుత్వం 'ఉత్తమ సేవా పతకాల' తో గౌరవించింది. నూతన సంవత్సర పురస్కారాలలో భాగంగా ప్రకటించిన ఈ పతకాలను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపిఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు. పతకాలు సాధించిన వారు: 1.ఎ. శ్రావణ కుమార్ (డీఎస్పీ, ఏఎస్సై), 2.కె. మోహన్ రాజ్ (ఏఆర్ఎస్సై), 3.జి. ప్రకాశ్ (ఏఆర్ఎస్సై), 4.పి. సంజీవయ్య (ఏఆర్ఎస్సై), 5.ఎస్. విఠలయ్య (హెడ్ కానిస్టేబుల్). ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. "పోలీసు అధికారులు తమ విధి నిర్వహణలో చూపే అంకితభావానికి ఈ పతకాలు గుర్తింపు. ఇది మిగిలిన సిబ్బందికి కూడా స్ఫూర్తినిస్తుంది. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలి" అని జిల్లా ఎస్పీ గారు తెలియజేడమ్ జరిగింది.

## గురుకులాల అప్లికేషన్‌లకు అండగా లావణ్య శివకృష్ణ ఉచిత ఆన్లైన్ సేవలతో పేద విద్యార్థులకు భవిష్యత్తు బాట

గురుకులాల అప్లికేషన్ సేవలు పూర్తిగా ఉచితంగ్రామీణ, పేద విద్యార్థులకు పెద్ద ఊరట

రోజూ పలువురు విద్యార్థులకు సేవలుసేవాభావానికి చిరునామాగా బోనకల్ గ్రామపంచాయతీ 9.వ వార్డ్ నెంబర్ లావణ్య శివకృష్ణ దంపతులుఅభినందించిన బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, కొండ

బోనకల్ :: బోనకల్ గ్రామంలోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో ప్రవేశం పొందాలనే లక్ష్యంతో, బోనకల్ గ్రామపంచాయతీ 9వ వార్డు మెంబర్ లావణ్య శివకృష్ణ దంపతులు గురుకులాల అప్లికేషన్ ఆన్లైన్ సేవలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు.గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ఆన్లైన్ విధానం తప్పనిసరిగా మారడంతో, కంప్యూటర్ అవగాహన లేకపోవడం, ఇంటర్నెట్ సదుపాయాల కొరత కారణంగా అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన లావణ్య శివకృష్ణ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన స్వంత ఖర్చులతో సేవలు అందిస్తున్నారు.అప్లికేషన్ ఫిల్లింగ్, సర్టిఫికెట్ల అప్‌లోడ్, ప్రింట్ అవుట్ వంటి అన్ని ప్రక్రియలను ఎలాంటి ఫీజు తీసుకోకుండా నిర్వహిస్తూ, విద్యార్థులు ఎలాంటి పొరపాట్లు లేకుండా దరఖాస్తు చేసుకునేలా మార్గనిర్దేశం చేస్తున్నారు.ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ సేవల ద్వారా అధికంగా లాభపడుతున్నారు. రోజూ పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు లావణ్య శివకృష్ణ వద్దకు వచ్చి అప్లికేషన్‌లు చేయించుకుంటూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ మాట్లాడుతూ...లావణ్య శివకృష్ణ దంపతులు చేస్తున్న ఈ సేవల వల్ల పిల్లలకు మంచి విద్యా భవిష్యత్తు దక్కే అవకాశం కలిగిందని , ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే ప్రతి ఒక్కరికి గ్రామపంచాయతీ పరకవర్గం అండగా నిలుస్తుందని, ఈ సేవ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చక్కగా చదివి మంచి ర్యాంకులు సాధించి ఉద్యోగ అవకాశాలు రాబట్టుకోవాలని కోరుతూ లావణ్య శివకృష్ణ దంపతులను అభినందించారు. లావణ్య శివకృష్ణ దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటున్నా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు లావణ్య శివకృష్ణ దంపతులను అభినందిస్తూ, ఇలాంటి సేవాభావం కలిగిన వారు సమాజానికి ఆదర్శమని కొనియాడుతున్నారు.





## నందిపేట్ మండల సర్పంచుల ఫోరం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 7 నేటి శుభోదయ నందిపేట్ నందిపేట మండల సర్పంచుల ఫోరం కార్యవర్గ ఎన్నిక బుధవారం ఘనంగా జరిగింది.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా నందిపేట సర్పంచ్ ఎర్రం సిలిండర్ లింగం, ఉపాధ్యక్షులుగా మిసాల లక్ష్మీనారాయణ (అయిలాపూర్), బ్యాగరి జీవన్ (మాయపూర్) ఎన్నికయ్యారు .కార్యదర్శిగా మంగళారపు సుప్రియ (ఖుదాన్‌పూర్), జాయింట్ సెక్రటరీగా గోపు ముత్యం (బజార్ కొత్తూర్) ఎంపికయ్యారు.కోశాధికారిగా వట్టిగుంట సుష్మా రామకృష్ణ(ఆంధ్రానగర్),అధికార ప్రతినిధిగా రోజ్జి దేవేందర్(వెల్మల్),సలహాదారులుగా బొల్లాపల్లి సంతోష్ గౌడ్(లక్కంపల్లి)ఎన్నికయ్యారు.సర్పంచులందరూ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గానికి మద్దతు తెలిపారు.

## త్రాగు నీటి సరఫరాకు తాత్కాలిక అంతరాయం మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సురేష్




నేటి శుభోదయ వికారాబాద్ 07 జనవరి :వికారాబాద్‌లో త్రాగునీటి సరఫరాకు తాత్కాలిక అంతరాయం ఏర్పడనుంది. జనవరి 7 నుండి 11వ తేదీ వరకు మిషన్ భగీరథ వ్యవస్థలో నిర్వహించనున్న మరమ్మత్తుల కారణంగా నీటి పంపిణీ నిలిచిపోతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ ప్రకటించారు.ఎల్లూరు నుండి గౌరిదేవిపల్లి వరకు ముడి నీరు తరలించే పైపులైనులో వాల్వ్ మరమ్మతులు చేపట్టనుండగా, ఈ పనుల కారణంగా వికారాబాద్, తాండూర్, పరిగి నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీలకు, గ్రామాలకు తాత్కాలికంగా నీటి సరఫరా ఉండదు. ఈ నేపథ్యంలో ప్రజలు ముందస్తుగా నీటి నిల్వలు చేసుకోవాలి, తగిన సహకారం అందించాలని ఆయన కోరారు. పైగా ఈ చర్యలు నీటి వ్యవస్థ మరింత బలోపేతం చేయడానికే కావున, కొంతకాలం తాము ఎదుర్కొనే అసౌకర్యాన్ని భరించి సహనం వహించాలని ఆయన సూచించారు.

## గోదావరిఖని సమ్మక్క సారళమ్మ గద్దెలను సందర్శించన

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



మంథని / గోదావరిఖని, జనవరి-07, నేటిశుభోదయ: మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర తరహాలో కోల్ బెల్ట్ ప్రాంతంలో ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని గోదావరి ఘాట్ వద్ద ఏర్పాటుచేసిన సమ్మక్క సారలమ్మ గద్దెలను ఆయన సందర్శించారు. పునర్ నిర్మించిన మూల వాసుల ప్రాంగణాలకు ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కోయ పూజారులు అమ్మవార్లను గిరిజన సాంప్రదాయ రీతిలో పునఃప్రతిష్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఆలయాలు, సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. పారిశ్రామిక ప్రాంత ప్రజలకు సమ్మక్క సారలమ్మ జాతరను చేరువ చేసేందుకు సింగరేణి యాజమాన్యంతో పాటు కార్పొరేషన్, ఎన్టిపిసి, ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యాలు సహకరించినట్లు ఆయన చెప్పారు. పారిశ్రామిక ప్రాంత ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకునేందుకు వీలుగా ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సింగరేణి కార్మికుల తోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. రానున్న కాలంలో సమ్మక్క, సారలమ్మ గద్దెలను మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అందించనున్నట్లు రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. జాతర సమయంలో భక్తులు సంయమనం పాటించి మొక్కులు చెల్లించాలని ఆయన కోరారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు, కార్పొరేషన్ అధికారులు, జాతర కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు.



## వికారాబాద్ పట్టణం లో ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించండి.

భారతీయ జనతాపార్టీ వికారాబాద్ జిల్లా

మాజీ అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 07 జనవరి :భారతీయ జనతా పార్టీ వికారాబాద్ మాజీ అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి గారు వికారాబాద్ పట్టణంలో పరిష్కారం కాని సమస్యలపై తన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన అభిప్రాయం ప్రకారం, పట్టణం ప్రజలు ఎన్నో మౌలిక వసతుల కొరతతో బాధపడుతుండగా, పాలకులు వాటిని పట్టించుకోకపోవడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు.

### ఆయన ప్రస్తావించిన కొన్ని ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి:

- రోడ్లు, డ్రైనేజీ సమస్యలు: వికారాబాద్ పట్టణంలోని అనేక ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. గుంతలు, నీటి నిల్వల వల్ల వాహనదారులకు, పాదచారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. అలాగే డ్రైనేజీ వ్యవస్థ చాలా ప్రాంతాల్లో మూసివేయబడి ఉండడం వల్ల మురుగు నీరు వీధుల్లోకి వచ్చినిలిచిపోతోంది.- తాగునీటి కొరత: పట్టణంలో పలు కాలనీలకు తాగునీటి సరఫరా సరిగా జరగడం లేదని, - ఆరోగ్య, పారిశుధ్య పరిస్థితులు: మురికి కూపాల వల్ల దోమలు, రోగాలు పెరుగుతున్నా, సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పారిశుధ్యంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.- పట్టణ అభివృద్ధి నిర్లక్ష్యం: వికారాబాద్ పట్టణం అభివృద్ధిలో వెనుకబడిపోతుందని, చిన్న పట్టణాలకంటే కూడా పరిస్థితులు దయనీయంగా మారాయని అన్నారు. బ్లాక్ గ్రౌండ్ అభివృద్ధి చేయాలి- ప్రభుత్వ హాస్పిటల్ లో లిఫ్ట్ లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు పాలకుల కు శ్రద్ధ లేకపోవడం వల్లనే పనుల్లో ఆలస్యం జరుగుతోందని విమర్శించారు.ప్రభుత్వం స్థానిక సంస్థలను వెంటనే సంప్రదించి ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలపై రాజకీయాలు కాకుండా సేవా దృక్పథంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## రాబోయే మున్సిపల్ ఎన్నికలపై అధికార కాంగ్రెస్ పార్టీ సమాయత్తం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 07 నేటి శుభోదయ ఆర్మూర్ మునిసిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో నిర్వహిస్తారన్న వార్తల నేపథ్యంలో బుధవారం ఆర్మూర్ పట్టణం "జ" కన్వెన్షన్ హల్ లో సమావేశం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి బాబా గౌడ్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఏబి చిన్నా,మార చంద్రమోహన్,ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాల్టీల్లో వార్డుల అభ్యర్థుల ఎంపిక,విజయం సాధించేందుకు తీసుకోవాల్సిన కార్యాచరణ,ఎన్నికల నిర్వహణపైనా చర్చించారు.వార్డు అభ్యర్థుల ఎంపికను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.అందుకోసం ప్రతి వార్డులో ముగ్గురి చొప్పున అభ్యర్థుల ప్రతిపాదనలను స్వీకరించి ఒక సర్వే నిర్వహించి సరైన అభ్యర్థులను ఎంపిక చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నారు.అభ్యర్థుల పేర్లను డీసీసీలు,టీపీసీసీలకు పంపిస్తే తుది జాబితాను ప్రకటిస్తుంది అని చెప్పారు.అదేవిధంగా అధిష్టానం ఎవరికి టిక్కెట్ ఇచ్చిన అందరూ ఆ అభ్యర్థిని గెలిపించే దిశగా పని చేయాలని,పార్టీ నిర్ణయానికి కట్టుబడని వ్యక్తులను పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు అని చెప్పడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి ని చూసి వార్డులో ప్రచారం నిర్వహించాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్లు సంజయ్ సింగ్ బబ్లు,పండిత్ పవన్,అయ్యప్ప శ్రీనివాస్,మాజీ వైస్ చైర్మన్లు లింగ గౌడ్,మున్నా భాయ్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్,ఇస్సాపల్లి సర్పంచ్ విఠం జీవన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ శ్రీనివాస్,మహమూద్ అలీ,జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ సత్యం పాల్గొన్నారు.

## ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

## (షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ సూచన,

నూతన సంవత్సర సందర్భంగా ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన,కొత్తూరు మండల సర్వంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్,



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 7 :ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజాసేవకులు సద్వినియోగం చేసుకుని, ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ అన్నారు నూతన సంవత్సరం సందర్భంగా కొత్తూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సర్పంచుల సంఘం చూపుతున్న చొరవకు హర్షం వ్యక్తం చేశారు పోలీసు శాఖ ప్రజాప్రతినిధుల సమన్వయంతో మండలంలో చట్టసువ్యవస్థలు మరింత పటిష్టంగా ఉండేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు సర్పంచులతో కలిసి పనిచేస్తామని తెలిపారు,

### పోలీసు ప్రజాప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి

కొత్తూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పోలీసు శాఖతో సమన్వయం మరింత బలోపేతం చేసి మండల అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణలో ఏసీపీ లక్ష్మీనారాయణ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెంజర్ల ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి,కాంగ్రెస్ యువ నాయకులు లింగారం సురేష్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువు జమ్ములపాలెం వైసీపీ నాయకుడు జొన్నలగడ్డ మరియదాసు నూతన సంవత్సరం సందర్భంగా

బాపట్ల మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి కి శుభాకాంక్షలు తెలియజేశారు.



బాపట్ల నేటి శుభోదయ జనవరి 7 :బాపట్ల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ బాపట్ల జిల్లా సాధికారత కోన రఘుపతి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెరువు జమ్ములపాలెం వైసీపీ నాయకుడు జొన్నలగడ్డ మరియదాసు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం సందర్భంగా కోన రఘుపతి నీ శాలువాతో సత్కరించి గజమాలతో సత్కరించి బొకే అందజేశాడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గోపిశెట్టి రాంబాబు కి సన్మానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 07 నేటి శుభోదయ :తెలంగాణ విశ్వవిద్యాలయంలో కామర్స్ విభాగం ప్రొఫెసర్ గోపిశెట్టి రాంబాబు బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించరు.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు ఆదేశాల మేరకు రిజిస్టర్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి నియామకపు ఉత్తర్వులు అందించిన సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్(అటుట్) ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించినారు.ఈ సందర్భంగా ఆచార్య గోపి శెట్టి రాంబాబు మాట్లాడుతూ..ప్రిన్సిపాల్ ఉత్తర్వులు అందించిన వైస్ ఛాన్సలర్,రిజిస్ట్రార్ లకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ నాతోటి సీనియర్ ఆచార్యులు అధ్యాపకులు కాంట్రాక్ట్ అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది ఔట్సోర్సింగ్ సిబ్బంది అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుకుంటూ మీ అందరి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అప్పుడే ఈ ప్రిన్సిపాల్ బాధ్యత ను ఒడిదొడుకులు లేకుండా నిర్వహిస్తానని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రిన్సిపాల్ గా గోపిశెట్టి రాంబాబు బాధ్యత స్వీకరించడం చాలా ఆనందాన్ని కలిగించిందని సీనియర్ ఆచార్యులైన వీరితో కలిసి ఈ బాధ్యతను సమీష్టిగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంట చంద్రశేఖర్,పరీక్షల నియంత్రణ అధికారి కే.సంపత్ కుమార్,యు జి సి డైరెక్టర్ ఆంజనేయులు,ఆర్ట్స్ డీన్ కే.లావణ్య,ఆచార్య అపర్ణ,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్.ఆరతి,భ్రమరాంబిక,వాణి,నందిని,శాంతాబాయి,కైసర్ మహమ్మద్,అపర్ణ,అతి సుల్తాన్ గోరి,మహమ్మద్ అబ్దుల్ ఖవి,మహమ్మద్ జమీల్ అహ్మద్,సాయిలు,మూస ఖురేషి వివిధ విభాగాల అధిపతులు,కాంట్రాక్ట్ అధ్యాపకులు,ఔట్సోర్సింగ్ సిబ్బంది,అసోసియేషన్ సంఘాలు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 7 :బాపట్ల పట్టణంలో ద్విచక్ర వాహనదారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో రవాణా శాఖ ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం బ్రిడ్జి వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు జరిగి ప్రాణనష్టం సంభవిస్తున్న నేపథ్యంలో, నాణ్యమైన హెల్మెట్ వాడకం ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గిస్తుందని వివరించారు. హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాకుండా, వ్యక్తిగత భద్రతకు అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల పట్టణ సీఐ ఆర్. రాంబాబు, మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరుగుతున్న ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, తమ కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకొని హెల్మెట్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలకు ప్రత్యక్షంగా హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని పట్టణ సీఐ ఆర్. రాంబాబు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు తెలిపారు.

## వృద్ధులకు ఉచితంగా దుస్తులు, దుప్పట్లు, టవల్స్ పంపిణీ,

ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత,తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు,



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 07 :షాద్నగర్ సమీపంలోని స్థానిక ఎఫ్ సి ఎన్ హోమ్ లో నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని షాద్‌నగర్ మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన 350 మంది వృద్ధులకు ఉచితంగా దుస్తులు, చలి దుప్పట్లను, టవల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్గొండ పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్. ధమన్ కుమార్ హాజరై డాక్టర్ గీత థామస్ రెడ్డి చిత్తా మంచి మనసుతో చేస్తున్న సేవలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు ఫాదర్ స్వామి దాస్ మాట్లాడుతూ పేద ప్రజల పట్ల డాక్టర్ గీతా తోమాస్ రెడ్డి చిత్తా ఉన్న ప్రేమ అమోఘం అన్నారు తోమాస్ రెడ్డి గారు మాట్లాడుతూ గత 7 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో మా సంస్థ ద్వారా సేవ చేయడం మాకెంతో ఆనందాన్ని తృప్తిని అందించిందన్నారు కులమతాలకతీతంగా ఈ సేవలు ఈ ప్రాంతంలో చేయగలుగుతున్నాము అన్నారు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తాము మాకు ఊపిరి ఉన్నంతవరకు సేవకే పరిమితమై ఉంటామన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన వృద్ధులు,ఫాదర్స్ అందరూ సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆత్మాభిమానం పేరుతో కవిత కన్నీళ్ల డ్రామా

కేసీఆర్ దోచుకున్న దాంట్లో వాటా ఇవ్వలేదన్నదే అసలు బాధ : రూరల్ ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 07 నేటి శుభోదయ ధర్పల్లి :ఆత్మాభిమానం పేరుతో అసెంబ్లీలో ఎమ్మెల్సీ కవిత కన్నీళ్లు పెట్టుకోవడం పూర్తిగా డ్రామా అని,కేసీఆర్ దోచుకున్న సొమ్ములో తనకు వాటా ఇవ్వలేదన్నదే అసలు కారణమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.రేకులపల్లి భూపతి రెడ్డి తీవ్రంగా విమర్శించారు.దర్పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ



కార్యాలయ ఆవరణలో అధికారులు ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మిషాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా దర్పల్లి,సిరికొండ,ఇందల్వాయి మండలాలకు చెందిన 200 కుటుంబాలకు రూ.2 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ద్రోహులకు ఆసరా ఇచ్చింది కవితే కదా అని ప్రశ్నించారు.ఎందరో ప్రజలు కన్నీళ్లు పెట్టుకున్నప్పుడు ఆమెకు ఆత్మగౌరవం గుర్తుకు రాలేదా అని నిలదీశారు.తెలంగాణపై రూ.9 లక్షల కోట్ల అప్పుల భారం మోపి,ఫామ్ హౌస్‌ల్లో హాయిగా ఉంటూ,దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన రాహుల్ గాంధీ కుటుంబంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు.ఇప్పటికీ స్వంత ఇల్లు లేని కుటుంబాన్ని పట్టుకుని అహంకారంగా మాట్లాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.కేసీఆర్ మరోసారి ఇలాంటి ప్రవర్తన కొనసాగిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని తెలిపారు.మహిళలకు 'స్వశక్తి' పేరుతో వడ్డీ లేని రుణాలు అందించి స్వావలంబన వైపు నడిపిస్తున్నామని,ఇందిరమ్మ ఇండ్లు,సన్నబియ్యం,ఉచిత కరెంటు,ఉచిత బస్సు ప్రయాణం,దేశవిదేశాల నుంచి భారీ పెట్టుబడులతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.ఈ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నేతలకు ఓర్వలేక కళ్లు మండుతున్నాయని,బీజేపీ దేశాన్ని అమ్ముకుంటూ కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం విడ్డూరమని అన్నారు.తెలంగాణను రైజింగ్ తెలంగాణగా,గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు.రానున్న రోజుల్లో స్థలాలు లేని పేదలకు 75 గజాల స్థలంలో ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇస్తుందని హామీ ఇచ్చారు.కార్యక్రమం అనంతరం రామడుగు ప్రాజెక్ట్ ఆయకట్టు కింద వరి పొలాలకు సాగునీటిని విడుదల చేశారు.అలాగే దమ్మన్నపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రెండు కుటుంబాలను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్,ఇమ్మడి గోపి,దర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్,మాజీ సొసైటీ చైర్మన్ చెలిమెల మల్లికార్జున్,జనార్ధన్ రెడ్డి,తహసీల్దార్ టి.శాంత,ఎంపీడీఓ లక్ష్మారెడ్డి,వివిధ శాఖల అధికారులు,నూతనంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు సభ్యులు,మండల నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి





పులిచెర్ల, జనవరి 7,(నేటి శుభోదయ) :పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఇందుకు వంద రోజులు ప్రణాళిక పై ఉపాధ్యాయులు సమర్థ బోధన ఉండాలని ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య అన్నారు చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం. ఎల్లంకివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఎంఈఓ లు తనిఖీ చేశారు. పాఠశాల విద్యా బోధనపై పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని రికార్డులు పరిశీలించి భోజనం రుచి చూశారు. వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎంఈఓ వెంట హెచ్‌ఎం హరి శంకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## నూతన నర్సరీ పనులకు శ్రీకారం







కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామంలో నూతన నర్సరీ ఏర్పాటు కోసం బుధవారం గ్రామ సర్పంచ్ మామిడిపల్లి భాస్కర్ పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ నర్సరీ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గంట్లవెల్లి స్వప్న ప్రవీణ్, వార్డు సభ్యులు మందడి యాదయ్య, గ్రామస్తులు గట్టుపల్లి యాదయ్య, మందడి జంగయ్య, రాములు, వనిత, సుగుణమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించాలి

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని

మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై ఎన్నికల సంఘం కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




ఖమ్మం, నేటి శుభోదయ : మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించగా, ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ జిల్లాల వారీగా ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షించి మాట్లాడుతూ, ఈ నెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతో పాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని తెలిపారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని వెల్లడించారు. అభ్యంతరాలు, ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. 2025 సంవత్సరం సంబంధించి 3వ సప్లిమెంటరీ ఓటరు జాబితా నవంబర్ 15వ తేదీన



విడుదలైందని, దాని ప్రకారం పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1వ తేదీన విడుదల చేశామని తెలిపారు. అవసరమున్న అన్నిచోట్లా వెబ్ కాస్టింగ్ కు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ జాబితా లపై 192 అభ్యంతరాలు రాగా, ఇప్పటికి 129 అభ్యంతరాలను పరిష్కరించినట్లు, మిగులు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించ నున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఉన్న సిబ్బంది డాటాను మునిసిపల్ ఎన్నికల లోను తీసుకోనున్నట్లు అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మున్సిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్, నర్సింహా, రామచందర్ రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వానికి నా మద్దతు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత



మంథని/పెద్దపల్లి, జనవరి-07 నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు భవనంలో బుధవారం మధ్యవర్తిత్వానికి న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వం మిడియేటర్ అనే అంశంపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి అదనపు జిల్లా న్యాయమూర్తి , సీనియర్ జూనియర్ న్యాయాధికారులు న్యాయవాదులు కక్షిదారులు తదితరులు సమక్షంలో మధ్యవర్తిత్వం అనే అంశంపై సమీక్ష నిర్వహించారు. ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత మాట్లాడుతూ...న్యాయ వ్యవస్థలో కేసుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. దీనివల్ల కోర్టులపై భారం అధికమవుతూ, న్యాయం పొందేందుకు ప్రజలు ఎక్కువ కాలం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కార మార్గంగా మధ్యవర్తిత్వం ప్రాధాన్యం సంతరించుకుంది. మధ్యవర్తిత్వం అనేది వివాదంలో ఉన్న పక్షాల మధ్య ఒక తటస్థ వ్యక్తి సహాయంతో స్నేహపూర్వకంగా పరిష్కారం కనుగొనే విధానం. ఇందులో కోర్టు తీర్పు విధించదు; పక్షాల అంగీకారంతో పరిష్కారం జరుగుతుంది. అందువల్ల ఇరుపక్షాల మధ్య సంబంధాలు చెడిపోకుండా సమస్యకు ముగింపు లభిస్తుంది.భారత న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వానికి ప్రత్యేక స్థానం ఉంది. సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, వాణిజ్య వివాదాలు వంటి అనేక అంశాల్లో మధ్యవర్తిత్వం విజయవంతంగా అమలవుతోంది. కోర్టులు కూడా అనేక సందర్భాల్లో కేసులను మధ్యవర్తిత్వానికి పంపిస్తూ, త్వరిత న్యాయం అందించేందుకు ప్రోత్సహిస్తున్నాయి.మధ్యవర్తిత్య ప్రధాన ప్రయోజనం సమయం మరియు ఖర్చు ఆదా కావడం. దీర్ఘకాలిక విచారణలు, న్యాయవాదుల ఖర్చులు తగ్గుతాయి. అలాగే గోప్యతను కాపాడే విధానం కావడం వల్ల వ్యక్తిగత విషయాలు బహిర్గతం కావు. ముఖ్యంగా కుటుంబ వివాదాల్లో ఇది ఎంతో ఉపయోగకరం.అయితే మధ్యవర్తిత్యం విజయవంతం కావాలంటే పక్షాల్లో సహకారం, పరస్పర గౌరవం అవసరం. ప్రజల్లో ఈ విధానంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. న్యాయవాదులు, న్యాయమూర్తులు, ప్రభుత్వం కలిసి మధ్యవర్తిత్యాన్ని మరింత బలపరచాలి., మధ్యవర్తిత్యం న్యాయ వ్యవస్థకు ఒక బలమైన ప్రత్యామ్నాయ వివాద పరిష్కార మార్గం. ఇది కోర్టుల భారం తగ్గించడమే కాకుండా, ప్రజలకు త్వరిత, స్నేహపూర్వక న్యాయం అందించే సాధనంగా నిలుస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత, కే స్వప్న రాణి అదరపు జిల్లా న్యాయమూర్తి వి భవాని సీనియర్ సివిల్ జడ్జి యెన్ మంజుల జూనియర్ సివిల్ జడ్జి న్యాయవాదులు కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి పంజా విసిరిన ఏసీబీ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన నలుగురు అధికారులు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో లంచావతారులు రెచ్చిపోతున్నారు. అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) అధికారులు వరుసగా దాడులు చేపట్టి అవినీతి అధికారుల భరతం పడుతున్నా, అక్రమార్జనకు అడ్డుకట్టపడటం లేదు. తాజాగా, రెండు వేర్వేరు ఘటనల్లో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ముగ్గురు పంచాయతీరాజ్ అధికారులు ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ బాగ్ అంబర్‌పేట్ ప్రాంతంలోని దేవాదాయ శాఖ భూమికి సంబంధించి సర్వే రిపోర్టు ఇచ్చేందుకు ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ లంచం డిమాండ్ చేశారు. బాధితుడి నుంచి మొత్తం రూ.1.50 లక్షలు డిమాండ్ చేయగా, అందులో మొదటి విడతగా రూ. 50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి ఆయనను అదుపులోకి తీసుకున్నారు. కిరణ్ కుమార్ నుంచి నగదును స్వాధీనం చేసుకుని, రికార్డులను పరిశీలిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో ఇక రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో ఓ భవన నిర్మాణ అనుమతుల కోసం రూ.లక్ష లంచం డిమాండ్ చేసిన అధికారులను ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో నందిగామ ఎంపీడీవో సుమతి, ఎంపీవో తేజ్‌సింగ్, ఈదులపల్లి పంచాయతీ కార్యదర్శి చెన్నయ్య ఉన్నారు. భవన నిర్మాణానికి సహకరించేందుకు రూ.లక్ష తీసుకుంటుండగా అధికారులు వారిని పట్టుకున్నారు. ఈ మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నారు. అదేవిధంగా ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కి ఫిర్యాదు చేయాలని అధికారులు వెల్లడించారు.

## ఉస్మానియా యూనివర్సిటీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి మరో డాక్టరేట్ గౌరవం



నేటి శుభోదయహైదరాబాద్ :ఉస్మానియా యూనివర్సిటీ, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో కొత్త సతీష్ డాక్టరేట్ సాధించారు. సీనియర్ ప్రొఫెసర్ పప్పుల లక్ష్మీనారాయణ, సీనియర్ ప్రొఫెసర్ కె. శ్యామల పర్యవేక్షణలో "ఆప్టిమైజేషన్ ఆఫ్ పారామీటర్స్ అండ్ రియల్ టైమ్ టెంపరేచర్ కంట్రోల్ ఆఫ్ 3డి ప్రింటెడ్ చాశ్రీూఱ10వీస్త్ర అలయ్ స్పెసిమెన్స్ యూజింగ్ అర్డునో సెన్సార్ ఇంటిగ్రేషన్" అనే అంశంపై పరిశోధన పూర్తిచేసి సతీష్ సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆయనకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త సతీష్ షాద్నగర్ పట్టణంలో, రంగారెడ్డి జిల్లా లో వ్యాపార వేత్త కొత్త రమేష్, కొత్త సంధ్య రాణి దంపతుల మొదటి కుమారుడు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

# వికారాబాద్ 31వ వార్డులో బరిలో ఉంటా గుండమ్మల కిషోర్



నేటి శుభోదయ వికారాబాద్ 07జనవరి :వికారాబాద్ పట్టణానికి చెందిన గుండమ్మల కిషోర్ 31వ వార్డు శివరాం నగర్ కాలనీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటూ ముందుకు సాగుతున్నారు. గత కొంతకాలంగా పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ స్థానికుల మనసు గెలుచుకున్నారు.కాలనీలో అవసరమైన మౌలిక వసతులపై దృష్టి సారిస్తూ, ప్రజలకు అండగా నిలిచిన కిషోర్ సేవాభావం పలువురి ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా వీరశైవ యువతలో కీలక పాత్ర పోషిస్తూ, వారిని ఐక్యం చేసి సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములుగా నిలిపిన వ్యక్తిగా తనకంటూ ఒక మంచి పేరు సంపాదించుకున్నారు.ఈ సందర్భంగా గుండమ్మల కిషోర్ మాట్లాడుతూ, "అధిష్టానం నన్ను నమ్మి అవకాశం ఇస్తే 31వ వార్డులో బరిలో నిలబడి ప్రజల కోసం మరింతగా పనిచేస్తాను" అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు పట్టణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి

# జలదుర్గం గ్రామములో ఉపాధి పనులు కల్పించాలి. ఆవాజ్ కమిటి



నేటి శుభోదయం / డోన్ నియోజకవర్గ ప్రతినిధి :ప్యాపిలి మండలంజలదుర్గం గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని డోన్ ఆవాజ్ కమిటి అధ్యక్షులు జలదుర్గం రసూల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.వ్యవసాయ బోర్లు ఎండిపోయి గ్రామములో పనులు లేక చాలా మంది రైతు కూలీలు ఇబ్బంది పడుతున్నారని, కుటుంబ అవసరాలకు ప్రైవేటు లోన్ ల ద్వారా తీసుకున్న డబ్బులు, పొదుపు లో తీసుకున్న డబ్బులు కంతులు కట్టుకోలేక చాలా మంది హైదరాబాద్, రాజం పేటకు వలస పోతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు.ఇ ప్పటికైన జలదుర్గం గ్రామములో ఉపాధి పనులు కల్పించకపోతే ధర్నా చేస్తామని రసూల్ తెలిపారు. లినేటి నుంచి 'ఆవకాయ్ –అమరావతి సినిమా, కళా, సంస్కృతి, సాహిత్యోత్సవం'ప్రారంభం

# తే ర్నెకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పి. కోటకొండ గ్రామములో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు తనిఖీ

కర్నూలు జనవరి 7: మధుమేహాన్ని (షుగర్ వ్యాధిని) నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకరమైన వ్యాధిగా మారగలదని తెలిపారు.. మంచి ఆరోగ్య జీవన శైలితో మధుమేహ వ్యాధికి అడ్డుకట్ట వేయవచ్చునని తెలిపారు. మానవరక్తంలో అధిక మోతాదులో చక్కెర నేరుగా కలవడం వలన రోగనిరోధక వ్యవస్థ దెబ్బతిని రక్తనాళాలు దెబ్బతిని రక్తం సరియైన రీతిలో సరఫరా కాక పాదాలకు ఇన్ఫెక్షన్ కలగడం, కంటి చూపు కోల్పోవడంతో పాటు కిడ్నీ గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, మధుమేహం లక్షణాలు బలహీనత, అలసట, అధిక దాహం, ఆకలి, అతిమూత్రవిసర్జన, చూపు మసకబారటం, బరువుతగ్గటం మొదలైన లక్షణాలు ఉంటే మధుమేహంగా అనుమానించాలని, ఇది రక్త పరీక్ష ద్వారానే నిర్ధారణ చేసుకొని దీర్ఘకాలిక చికిత్స తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. వ్యాధిగ్రస్తులు తక్కువ మోతాదులో ఆహారం తీసుకోవడం, ఆయా కాలాలలో దొరికే ఆకుకూరలు, కాయగూరలు తీసుకోవడం, కనీసం 30నిమిషాలు నడక, ఎనిమిది గంటలు నిద్రఅలవాటు చేసుకోవాలని, మానసికఒత్తిడికి, మద్యపానానికి, ధూమపానానికి దూరంగా ఉండాలని సూచించారు. మధుమేహంకు సంబంధించిన పరీక్షలు పట్టణ/ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తామని, అలానే ప్రతి విలేజ్ హెల్త్ క్లినిక్ లలో మధుమేహ పరీక్షలు నిర్వహించబడతాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్.అరుణ జ్యోతి,సామాజిక ఆరోగ్య అధికారి విద్య, ఆశా కార్యకర్తలు మరియు ప్రాజెక్టనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# నంద్యాల విజయ పాల డైరీ వద్ద హై టెన్షన్...

. నంద్యాల జనవరి 7: త్రీ సభ్య కమిటీ సభ్యుల అరెస్టుకు పోలీసుల మోహరింపు.టిడిపి నేతల ప్రోత్సాహంతోనే త్రీ సభ్య కమిటీ సభ్యులపై చర్యలకు ప్రయత్నమన్న ఆరోపణలు. అరెస్టు అవసరం ఏమొచ్చిందంటూ ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలు పోలీసులైతే "అరెస్టు కాదుబైండోవర్ కోసమే అంటూ వివరణ వ్యవహారం కోర్టు మెట్లెక్కే సూచనలు కనిపిస్తున్న వైనం. విజయ పాల డైరీ వద్ద చట్టమే ప్రశ్నార్థకం .త్రీ సభ్య కమిటీ అరెస్ట్ కు టిడిపి నేతల ఒత్తిళ్లే కారణమంటున్న సభ్యులు. ..బైండోవర్ పేరిట పోలీసుల బెదిరింపులు న్యాయమా అని ప్రశ్నిస్తున్న మేధావి వర్గం.

# ఆధునిక సామాజిక సంఘ సంస్కర్తలు మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులు విగ్రహాల ఆవిష్కరణ

బేతంచర్ల:సావిత్రిబాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ జయంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు.మహిళా ఐక్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షురాలు కలికె భాను అధ్యక్షతన మరియు బిసి విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ అధ్యక్షతన నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం నందు గల మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు మహాత్మా జ్యోతిబాపూలే,సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి,బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు మహాత్మ జ్యోతిబా పూలే,సావిత్రిబాయి పూలే ల విగ్రహ దాత నక్కలమిట్ట శ్రీనివాసులు,ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి,ఏ.ఈ.ఓ లు సోమశేఖర్,అబ్రహాం,ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియమ్మ,జెఆర్ ప్రిన్సిపాల్ నాగరాజు,రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు సురేంద్ర,మైనార్టీ నాయకులు అన్వర్ హుస్సేన్ పాల్గొని మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సావిత్రిబాయి పూలే జ్యోతిబా పూలేల ఆచరణలను నడుస్తూ వారి ఆలోచన విధానాలతో ముందుకు వెళ్లాలని ఆమె తెలిపారు.చదువుల తల్లి సావిత్రిబాయిపూలే జయంతి జనవరి 3 వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు.మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించడం ఆనందంగా ఉందనివారు అన్నారు.విద్యార్థులు పూలే అంబేద్కర్ ల ఆలోచనా విధానంతో మహనీయుల అడుగు జాడల్లో నడిచి వారి భవిష్యత్తుని ఉన్నతంగా మార్చుకోవాలని తెలిపారు.ఆ మహనీయుల త్యాగాలను స్మరించుకుని ఆ స్ఫూర్తితో ప్రతి బహుజన బిడ్డ మరియు విద్యార్థులు ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి,బేతంచర్ల మండల అధ్యక్షురాలు కొమ్ము పెద్దక్క, వెంకటలక్ష్మి,సులోచన తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ద్వారా 150 ముస్తాబు కిట్ల పంపిణీ

నంద్యాల, జనవరి 07: సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టితో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 150 ముస్తాబు కిట్లను పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్, బీసీ హాస్టళ్లలోని విద్యార్థులకు అందజేయాల్సిన ముస్తాబు కిట్లను సంబంధిత అధికారులకు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. చిన్న వయసులోనే పరిశుభ్రత అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఎదుగుతారని పేర్కొన్నారు. ప్రతి హాస్టల్, తరగతి గదిలో "ముస్తాబు కార్నర్" ఏర్పాటు చేసి అద్దం, దువ్వెన, నెయిల్ కట్టర్, హ్యాండ్‌వాష్, శానిటైజర్ వంటి అవసరమైన వస్తువులు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు. పరిశుభ్రత పాటించే విద్యార్థులను "పరిశుభ్రత నాయకులు"గా నియమించి, చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత అలవాట్లను పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన పొందడమే కాకుండా, ఇంటికి వెళ్లిన తర్వాత కూడా పరిశుభ్రత పాటించే విషయాలను తమ తల్లిదండ్రులకు వివరించే స్థాయికి చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# త్వరలో నగరపాలక కార్యాలయం తరలింపు

కర్నూలు జనవరి 7: ఎస్‌ఆర్ పేటలోని నగరపాలక సంస్థ కార్యాలయాన్ని సంక్రాంతి పండుగ తర్వాత వెంకటరమణ కాలనీలోని ప్రైడ్ ప్లాజాకి తరలించనున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన ప్రైడ్ ప్లాజాను పరిశీలించారు. ప్రస్తుత మున్సిపల్ కార్యాలయం వద్ద నూతన కార్యాలయ పనుల్లో భాగంగా పాత కార్యాలయాన్ని ప్రైడ్ ప్లాజాకు తరలించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రూ.85 లక్షలతో ప్లంబింగ్, నెట్వర్క్ బోర్డు, బాత్రూములు వంటి నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయన్నారు. అంతకన్నాముందు గదివారం అనువుత్ర ఆధునీకరణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, ఎస్‌ఈ రమణమూర్తి, డిసిపి వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి నాగరాజు, ఎంఈ

# ప్రభుత్వ బి సి కళాశాల బాలికల వసతి గృహం నందు డ్రగ్స్ రహిత భారతదేశం పై న్యాయ విజ్ఞాన సదస్సు "

కర్నూలు జనవరి 7: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ వారి ఆదేశాల మేరకు జాతీయ యువ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, బుధవారం నాడు కర్నూలు బి. క్యాంపు నందు గల బీసీ కళాశాల బాలికల హాస్టల్ నందు డ్రగ్స్ రహిత భారతదేశం పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన యువతకు కలిగే ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, సామాజిక దుష్ప్రభావాల గురించి అవగాహన కలిగించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రజలు డ్రగ్స్ నేరాలు, సంబంధిత అంశాలపై నేరుగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1933 కి కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. దీనివల్ల డ్రగ్స్ ట్రాఫికింగ్ ను ఎదుర్కోవడానికి మాదక ద్రవ్యాల వాడకాన్ని నివారించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. "డ్రగ్స్ వద్దు =జీవితమే ముద్దు " అనే ప్రతిజ్ఞను బాలికల చేత చేయించారు. కర్నూలు వివేకానంద అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అమరేష్ మాట్లాడుతూ వివేకానందుడు పిల్లలందరికీ ఆదర్శప్రాయం అని తెలిపారు. గవర్నమెంట్ టీచర్ గీతా పుష్ప లత మాట్లడుతూ వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని యువత జీవితంలో అభివృద్ధి పథంలో నడవాలని సూచించారు. కర్నూలు జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారదా మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వారు పెళ్లి చేసుకుంటే బాలిక ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా గర్భవతి అయితే గర్భంలోనే శిశువు మరణించే అవకాశం ఉందన్నారు. ఒకవేళ జన్మించిన అంగవైకల్యం లేదా బుద్ధి మాంద్యంతో జన్మించే అవకాశం ఉందన్నారు. బాల్యవివాహాలు వ్యతిరేకించడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. బాల్య వివాహాలు చేసుకుంటే ఎన్నో నష్టాలు ఉన్నాయని వివరించారు. బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞను బాలికల తో చేయించారు. పిల్లలకు చట్టపరమైన సమస్యలుంటే లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు.ఈ సదస్సులో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, లీగల్ ఎయిడ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, హాస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్ కనకలత, బచ్పన్ బచావో ఆందోళన్ ఎన్జీవో మౌనిక మరియు బాలికలు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా హజ్ యాత్రికుల శిక్షణ తరగతులు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

నంద్యాల జిల్లా ప్రతినిధి /జనవరి 7 : హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు అవసరమైన అవగాహన కల్పించేందుకు బుధవారం నంద్యాలలోని నేషనల్ పి.జి. కళాశాలలో 'హజ్ యాత్రికుల శిక్షణ తరగతులు – 2026'ను ఘనంగా నిర్వహించారు. నంద్యాల మరియు కర్నూలు జిల్లాలకు చెందిన హజ్ యాత్రికుల కోసం ఈ ఉమ్మడి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అల్హాజ్ ఎన్ఎండి ఫరూక్,ఏపీ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అల్హాజ్ ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ హజ్ యాత్రికులకు ప్రభుత్వం తరపున అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, యాత్రికులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని పవిత్ర యాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. మౌలానా అల్హాజ్ డాక్టర్ ఖాజీ అబ్దుల్ మజీద్ సాహెబ్ నిజామీ (కర్నూలు) యాత్రికులకు హజ్ యాత్రలో పాటించవలసిన నియమాలు, ప్రార్థనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహమ్మద్, నేషనల్ కాలేజీ సెక్రటరీ రఫీ అహ్మద్, టిడిపి రాష్ట్ర యువ నాయకుల ఎన్ఎండి ఫయాజ్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ మరియు పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు పాల్గొన్నారు.

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో నంద్యాలలో ఈ నెల 9 న మెగా జాబ్ మేళా

### నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

నంద్యాల /జనవరి 7 : నంద్యాల జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, భారీ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. బుధవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వికాస శిక్షణ ప్లేస్మెంట్ సంస్థల సహకారంతో ఈ నెల 9వ తేదీన శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో ఉన్న శ్రీ రామకృష్ణ పీజీ కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహస్తున్నామన్నారు. ఈ జాబ్ మేళాలో దేశవ్యాప్తంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన టెక్ మహీంద్రా, టాటా ఎలక్ట్రానిక్స్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ప్రీమియర్ ఎనర్జీస్ వంటి దిగ్గజ సంస్థలు పాల్గొంటున్నాయనీ, మొత్తం 800 ఖాళీలను ఈ జాబ్ మేళా వేదిక ద్వారా భర్తీ చేయనున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# విద్యార్థులకు భద్రతపై అవగాహన కల్పించిన సబ్ డివిజనల్ 'శక్తి టీం'

నంద్యాల క్రైమ్ / జనవరి 6 : చిన్నారుల రక్షణే ధ్యేయంగా ఏఎస్పీ ఉత్తర్వుల మేరకు సబ్ డివిజనల్ శక్తి టీం సభ్యులు వైయస్ నగర్‌లోని పురపాలక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ ముఖ్యాంశాలు: గుడ్ టచ్ & బ్యాడ్ టచ్: విద్యార్థులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అంటే ఏమిటో, అపరిచిత వ్యక్తుల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలో శక్తి టీం సభ్యులు వివరించారు. ప్రలోభాలకు లోబడవద్దు: గుర్తుతెలియని వ్యక్తులు ఇచ్చే తినుబండారాలను అస్సలు తీసుకోవద్దని, వారు ఎక్కడికైనా పిలిస్తే వెళ్లకూడదని హెచ్చరించారు. అత్యవసర సహాయం: ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తిస్తే వెంటనే తమ ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని, అత్యవసర సమయాల్లో 112 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులైన హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, రఫీ, వెంకటేశ్వర్లు మరియు మహిళా పోలీస్ మౌనిక పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని భద్రతా నియమాలను తెలుసుకున్నారు.

# క్లాట్ లో ప్రతిభ చూపిన గోరుకల్లు అమ్మాయి యాపమాను విజయలక్ష్మి

### ప్రముఖ జాతీయ లా యూనివర్సిటీలో సీటు కేటాయింపు

పాణ్యం /జనవరి 7 : పాణ్యం మండలం గోరుకల్లు గ్రామానికి చెందిన యాపమాను పెద్దస్వామి, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె విజయలక్ష్మి కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్ ) జూూ 2026 లో మంచి ర్యాంక్ సాధించి విశాఖపట్నం లోని దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ (ఐూచీూఖ)లో సీట్ పొందింది. తండ్రి పెద్దస్వామి నంద్యాల లో అడ్వకేట్ గా, తల్లి లక్ష్మీదేవి నంద్యాల లో వీఆర్వో గా పనిచేస్తున్నారు. విజయలక్ష్మి హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని ఎన్ టీ ఆర్ జూనియర్ కాలేజీ లో వీజూజ చదువుతోంది. ఇంటర్ మొదటి సంవత్సరంలో 500 కు 493 మార్కులు సాధించి కాలేజీ టాపర్ గా నిలిచింది. క్లాట్ పరీక్ష రాసి ఆల్ ఇండియా ర్యాంక్ 4808, ఆల్ ఇండియా ఓబీసీ ర్యాంక్ 699, ఆంధ్రప్రదేశ్ లో జనరల్ ర్యాంక్ 61, ఉమెన్ కేటగిరీ ర్యాంక్ 38 సాధించి నేషనల్ లా కాలేజీ లో సీట్ పొందింది.. ఇంటర్ లో మంచి మార్కులు సాధించడం తో పాటు క్లాట్ 2026 లో మంచి ర్యాంక్ రావడం తో విజయలక్ష్మి ని నారా భువనేశ్వరి అభినందించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ లో అభినందిస్తూ పోస్ట్ చేశారు. క్లాట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి విశాఖపట్నం నేషనల్ లా యూనివర్సిటీలో సీటు పొందడంతో గోరుకల్లు గ్రామస్తులు, నంద్యాల న్యాయవాదులు పలువురు అభినందించారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు... కోర్టుకు చేరిన ఎఫ్ఎస్ఎల్ కీలక నివేదిక

### నిందితుల మొబైల్ ఫోన్ల నుంచి డిజిటల్ ఆధారాల సేకరణ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను కుదిపేస్తున్న లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుల మొబైల్ ఫోన్ల నుంచి సేకరించిన డిజిటల్ ఆధారాలపై ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నివేదిక కోర్టుకు చేరింది. ఈ నివేదికను సిట్ అధికారులు తీసుకునే అవకాశం ఉంది. స్కామ్ బయటపడిన వెంటనే చాలా మంది నిందితులు తమ మొబైల్ ఫోన్లను ధ్వంసం చేశారని, రీసెట్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. అయినా ఆధునిక ఫోరెన్సిక్ సాంకేతికతతో డిలీట్ అయిన డేటా, కాల్ రికార్డులు, చాట్స్, ఫైల్స్‌ను రికవరీ చేసినట్టు సమాచారం. ఈ రికవరీ డేటాలో ఏం ఉందో తెలిస్తే కేసు మరింత లోతుగా సాగే అవకాశం ఉంది. ఈ రిపోర్ట్ సిట్ చేతికి అందితే... ఆర్థిక లావాదేవీలు, రాజకీయ నాయకులతో సంబంధాలు, లంచాలకు సంబంధించిన ఆధారాలు వెలుగులోకి రావచ్చు. దీంతో ఇప్పటికే నిందితులుగా ఉన్నవారితో పాటు మరికొందరి పెద్ద పేర్లు కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నివేదికలో ఏం బయటపడుతుందోనని రాజకీయ నాయకులు, అధికారులు ఆందోళన చెందుతున్నారు.

# తెలంగాణతో నీటి వివాదాలపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు ఈరోజు పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ తెలంగాణతో నీటి వివాదాలపై సున్నితంగా, స్పష్టంగా స్పందించారు. గోదావరి నదిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, సముద్రంలోకి పోతున్న నీటిని ఎవరైనా వాడుకోవచ్చని చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పడం సరికాదని, నీటి విషయంలో రాజకీయాలు చేయొద్దని తెలంగాణను కోరారు. "తెలుగు జాతి ఒక్కటే... ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. రెండు రాష్ట్రాల మధ్య విరోధాలు పెంచుకుని ఇతరులు ఆనందించే పరిస్థితి రావొద్దు" అని హితవు పలికారు. కొందరు మాట్లాడుతున్న మాటలు వింటుంటే... ఆ రాజకీయాలేమిటో తనకే అర్థం కావడం లేదని చంద్రబాబు

# ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

### నెలవారీ ప్రణాళికతో లక్ష్య సాధనకు కృషి చేయాలి

నంద్యాల, జనవరి 07: ఉగాది పండుగ నాటికి జిల్లాలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో హౌసింగ్ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ డీఈలు, ఏఈలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీహరి గోపాల్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా జిల్లాకు కేటాయించిన 14,868 ఇళ్ల నిర్మాణాలను నియోజకవర్గాల వారీగా స్పష్టమైన లక్ష్యాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం రూఫ్ స్థాయిలో ఉన్న 1,583 ఇళ్లు, లింటెల్ స్థాయిలో ఉన్న 2,805 ఇళు ్లు, బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న 6,880 ఇళ్ల నిర్మాణాలను తక్షణమే పూర్తి చేసేలా హౌసింగ్ ఇంజనీర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే పిఎం జన్మన్ పథకం కింద వివిధ దశల్లో ఉన్న 556 ఇళ్ల నిర్మాణాలు కూడా నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో నెలవారీ ప్రణాళికలు రూపొందించి, పూర్తి చేయాల్సిన ఇళ్ల వివరాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఈలు, డీఈలకు స్పష్టంగా అందజేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులను ప్రత్యక్షంగా కలసి, ఇళ్ల నిర్మాణాల ప్రాధాన్యతను వివరించి అవగాహన కల్పిస్తూ పనులు పూర్తి చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా ఉయ్యాలవాడ, కోవెలకుంట్ల, గడివేముల మండలాల్లో ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా పూర్తి కాలేదని పేర్కొంటూ జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. తక్కువ పురోగతి సాధించిన మండలాలను ప్రత్యేకంగా తనిఖీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. కొత్తగా ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు హౌసింగ్ 2.0 ( పి ఎమ్ ఏ వై యూ 2.0) పథకం ద్వారా పట్టణ పేదలు మరియు మధ్యతరగతి కుటుంబాలకు రూ.2.50 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్న విషయాన్ని లబ్ధిదారులకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్లక్ష్యం చేయకుండా, సానుకూల దృక్పథంతో పనిచేస్తూ, ముఖ్యంగా రూఫ్ స్థాయిలో నిలిచిపోయిన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హౌసింగ్ అధికారులకు ఆదేశించారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా? . విలువైన వస్తువులు లాకర్లలో భద్రపరుచుకోండి.

### దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

కర్నూలు జనవరి 07: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సెలవులలో సొంతూళ్లకు వెళ్లే ప్రజలకు డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు బయటికెళ్లే వారు వెళ్లే ముందు తప్పనిసరిగా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. పండుగ వేళ చాలామంది కుటుంబ సమేతంగా ఊర్లకు వెళ్తుంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే అవకాశముందన్నారు. దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పండుగకు ఊరెళ్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దన్నారు. ఇంట్లో ఎవరూ లేరని తెలియకుండా ఉండేందుకు రాత్రివేళ లైట్లు వెలిగేలా ఏర్పాటు చేసుకోవాలి.అపార్ట్మెంట్ల కాలనీ వాసులు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే చాలా మంచిది. భద్రత మరింత మెరుగుపడుతుంది

ప్రయాణాల్లో జాగ్రత్త:

బస్సుల్లో ప్రయాణించేటప్పుడు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ప్రయాణాల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే ఆహారం, పానీయాలను తిరస్కరించాలి. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదన్నారు. బ్యాంకు లాకర్లలో లేదా ఇతర సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవడం ఉత్తమమన్నారు. ఈ చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీలను నివారించవచ్చని, తద్వారా పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చన్నారు. నేరాల నివారణకు, అసాంఘిక శక్తుల కదలికలపై పోలీసులకు సమాచారం అందించడం ద్వారా సహకరించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎక్కడైనా అనుమానితులు కన్పిస్తే , అత్యవసర సమయంలో వెంటనే డయల్ 112 కు గాని డయల్ 100 కు ఫోన్ చేసి స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ సూచనలు దొంగతనాల వంటి నేరాలను అరికట్టి, పండుగను ప్రశాంతంగా జరుపుకోవడానికి సహాయపడతాయని డిఐజి కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

# రెవెన్యూ క్లినిక్ లు, స్పెషల్ క్యాంపుల ద్వారా వచ్చిన అర్జీలు, ఇతర రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

కర్నూలు, జనవరి 07: రెవెన్యూ క్లినిక్ లు, స్పెషల్ క్యాంపుల ద్వారా వచ్చిన అర్జీలు, ఇతర రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం పత్తికొండ డివిజన్ పరిధిలో రెవెన్యూ క్లినిక్ ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారం, ఇనాశీ పట్టాలు, చుక్కల భూములు, రీ సర్వే ప్రక్రియ తదితర అంశాలపై తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి వారం ఒక డివిజన్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, రెవెన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్ లు, స్పెషల్ క్యాంప్ ల ద్వారా వచ్చిన అర్జీలు, రీ సర్వే, వెబ్‌ల్యాండ్ కరెక్షన్స్, ఇనాం భూములు, చుక్కల భూములు, నిషేధిత జాబితా, తదితర రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఒక నెల లోపు సమస్యలన్నింటిని పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని, తప్పులు జరిగితే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదన్నారు. ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మంచి ఫీడ్బ్యాక్ వచ్చేలా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రెవెన్యూ అధికారులు కృషిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ రీసర్వే పూర్తైన గ్రామాల్లో తుది డిఎల్ఆర్ (ఫైనల్ డి యెల్ ఆర్) ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, ఎటువంటి లోపాలకు తావు లేకుండా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నపాటి తప్పిదాల వల్ల కూడా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ప్రతి దశను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అలాగే ఇనాం, చుక్కల భూములకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం ఇనాం, నిషేధిత జాబితా, రీ సర్వే తదితర రెవెన్యూ అంశాలకు సంబంధించిన సమస్యలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. పతికొండలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు..

# ప్రైవేట్ ఫోటోగ్రాఫర్ ల క్రికెట్ టోర్నమెంట్

కర్నూలు జనవరి 7: కర్నూల్ ప్రైవేట్ ఫోటోగ్రాఫర్స్ క్రికెట్ క్రీడల కర్నూల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కర్నూల్ అవుట్డోర్ స్టేడియంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఉమ్మడి జిల్లా కర్నూలు నంద్యాల జట్లులను పరిచయం చేసుకుంటున్న కర్నూల్ సీనియర్ ఫోటో జర్నలిస్ట్ నాయకల్లు సుధాకర్ ఇరుజట్లను పరిచయం చేసుకొని ఇరుజట్లతో మాట్లాడుతూ గెలుపు ఓటములు ఆనందంగా స్వీకరించాలని ఆయన అన్నారు ఫోటోగ్రాఫర్స్ పెళ్లిల్లో ఆయా ఫంక్షన్లలో ప్రోగ్రామ్లలో ఎంతో బిజీగా ఉంటారు రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడే స్వభావము ఓర్పు సహనము ఒక ఫోటోగ్రాఫర్ కి మాత్రమే ఉంటుంది అని ఆయన కొన్ని ఆడారు ఇటువంటి క్రీడలు ఇంకా ఎన్నో జరపాలని అసోసియేషన్ భార్గవాచారిని కోరారు మానసిక ఉల్లాసం ఉత్సాహం ఇవన్నీ కలుపుకొని సంతోషంగా క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు ఎటువంటి గాయాలు తగిలించుకోకుండా అందరు సంతోషంగా ఉండాలని కోరారు ప్రతి సంవత్సరం ఈ క్రీడలు జరుపుకోవాలని కూడా తెలిపారు నంద్యాల కెప్టెన్ శివ. వైస్ కెప్టెన్ అనిల్ కుమార్ సురేష్ అమర్ చిన్న మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు కర్నూలు జట్టులో గోకారి శివ అన్వర్లు పాల్గొన్నారు జట్టు 10 ఓవర్లకు 75 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయారు నంద్యాల జట్టు 8 వికెట్లు కోల్పోయి 76 పరుగులు చేసి గెలుపొందారు ఈ కార్యక్రమలో కర్నూల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ భార్గవాచారి సుధాకర్ హరి కార్యవర్గ సభ్యులు తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ ఎస్ ఎండి రఫీ కర్నూల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భార్గవాచారి సుధాకర్ హరి కార్యవర్గ సభ్యులు తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీలోని రోడ్లకు ఇరువైపులా శుభ్రం చేయించిన గ్రామ సర్పంచ్ మేకల భాగ్యమ్మ

పాములపాడు:-మండల కేంద్రమైన పాములపాడులో గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ తరపున ఆమె కుమారుడు మేకల.రాజశేఖర్ రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ, ఆమె కుమారుడు మేకల.రాజశేఖర్ లు మాట్లాడుతూ వచ్చే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కే.జీ. రోడ్డుకు ఇరువైపులా, మరియు గ్రామంలోని ఇతర రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను, చెత్తాచెదారాన్ని జెసిబి సహాయంతో తొలగించి, ట్రాక్టర్ల ద్వారా ఈ వేస్ట్ మెటీరియల్ ను డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు, మరియు గ్రామంలో శుభ్రం చేయించిన గ్రామ సర్పంచ్ మేకల భాగ్యమ్మకు, ఆమె కుమారుడు మేకల.రాజశేఖర్ కు, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ కు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల డాక్టర్-ఎం.మహమ్మద్ బేగ్, ఫార్మసిస్టు- మూసా సలాం, హెల్త్ ఎడ్యుకేటర్- జి.మల్లికార్జున, యుడిసి- నారాయణదాసు, ఎంఎన్ఓ లు సి.హరికృష్ణ, యన్.పుల్లయ్య, తదితర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# కడప ఇజ్తేమకు నంద్యాల మీదుగా ప్రత్యేక రైలు.

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల ప్రతినిధి: కడపలో జరగబోయే దీని ఇజ్తిమ కొరకు నంద్యాల మీదుగా స్పెషల్ ట్రైన్ దక్షిణ మధ్య రైల్వే శాఖ ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం తెలిపారు. కడపలో దీని ఇజ్తిమ జనవరి 23 నుండి 25 వరకు